# బెర్ముడా ట్రయాంగిల్ సైంటిస్ట్‌లకు సవాల్





రచయిత : **ధన్వంతరి** M.Sc

(Degree College Lecturer)

www.ravanabrahmadravidabrahmanasangham.org





# బెర్ముడా ట్రయాంగిల్

## సైంటిస్ట్‌లకు సవాల్


<u>రచయిత</u>

**ధన్వంతరి** M.Sc

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా






<u>ప్రచురించిన వారు</u>

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము–38    ప్రథమ ముద్రణ : జూన్ –2016

ప్రతులు : 1000    **వెల : 50 /-**

## 02 యోగీశ్వరుల వారి సంచలనాత్మక త్రిమత ఆధ్యాత్మిక రచనలు

### ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా! భగవంతుడా!!
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?
49) ధర్మశాస్త్రము ఏది?
50) వార్తకుడు-వర్తకుడు.
51) దేవుని చిహ్నము.
52) ఏది నిజమైన జ్ఞానము?
53) నిగూఢ తత్త్వార్థ బోధిని.
54) ప్రబోధానందం నాటికలు.
55) మత మార్పిడి దైవద్రోహము.
56) మతాతీత దేవుని మార్గము.
57) హేతువాదము-ప్రతివాదము.
58) నీకు నా లేఖ.
59) జీహాద్ అంటే యుద్ధమా?
60) త్రైతశక పంచాంగము.

## ఇందూ జ్ఞానవేదిక మరియు ఇతర సంఘముల ప్రచురణలు

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
64) మరణము తర్వాత జీవితము.
65) ఏ మతములో ఎంత మతద్వేషము?
66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
68) ప్రతిమ × విగ్రహ-దైవము × దైయ్యము.
69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!
70) ఒక మాట మూడు గ్రంథములు.
**71) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**72) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**73) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**74) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**
75) లు అంటే ఏమిటి? (తెలుగు)
76) ఆదిత్య.
77) చెట్టుముందా! విత్తుముందా?
78) ఒక్కడే ఇద్దరు.
79) ఏసు చనిపోయాడా? చంపబడ్డాడా?
80) దేవుని రాకకు ఇది సమయము కాదా!
81) సాయిబాబా దేవుడా! కాదా?

### ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు. 2. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
3. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు. 4. జకాత్ (ఆర్థిక సేవ).
5. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు. 6. షరియతా-జ్ఞానమా.
7. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు. 8. ఖుదా-అల్లాహ్. 9. రెక్కల గుఱ్ఱము.
10. చంద్రుడు-నక్షత్రము.

### సువార్త క్రైస్తవ సంఘం

1. సువార్త బైబిలు. 2. దేవుని మార్గము-మన ప్రయాణము.
3. మత్తయి సువార్త మర్మాలు. 4. మతాలన్నిటికి ప్రాథమిక జ్ఞానము.
5. మత ధిక్కారము కాదు-సత్యగ్రాహితము. 6. పాప క్షమాపణ ఎలా కలదు?
7. ముందు చూపు.

### ద్రావిడ శ్రేష్ఠి సంఘం

1. సంఖ్య లో అంఖ్య

### రావణ బ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం

1. త్రైత సిద్ధాంత పరిశీలన
2. త్రైత సిద్ధాంతం సూపర్ సైన్స్
3. కాలజ్ఞానములో ఆనంద గురువు.
4. అంతర్ ధన శతకము (జ్ఞాన ధన శతకము)
5. బెర్ముడా ట్రయాంగిల్-సైంటిస్ట్‌లకు సవాల్

## 04 యోగీశ్వరుల వారి సంచలనాత్మక త్రిమత ఆధ్యాత్మిక ప్రసంగములు

*DVD'S*

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము.
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూ మహాసముద్రము.
11. సృష్టి-సృష్టికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము.
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు.
40. బయటి సమాజం-
    లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవుని జ్ఞానము-
    మాయ మహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము.
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.

*DVD'S*

56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.
61. కర్మ లేని కృష్ణుడు-
 కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము.
63. సహజ మరణం-
 తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము.
65. దేశం మోసం-దేహం మోహం.
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము.
68. మేఘం ఒకభూతం-
 రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు-
 అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము?
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప.
76. నటించే ఆత్మ.
77. సంచిత కర్మ.
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము.
81. టక్కుటమారా, ఇంద్రజాల
 మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.
82. భయం.
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ.
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది!
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు.
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ.
107. మతద్వేషము.
108. నీ వెనుక వాడు.
109. గ్రంథము - బోధ.
110. ఆట - దోబూచులాట.
111. ప్రజలు - మానవులు.
112. ఆస్తి - దోస్తి.
113. దంతము-అంతము.
114. మాయ మర్మము- ఆత్మ ధర్మము
115. ఆధ్యాత్మిక ప్రశ్నలు - జవాబులు.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

## ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**

అనంతపురము టౌన్, A.P.

Cell : 97059 59390, 99855 80099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)

మార్కెట్‌స్ట్రీట్, ధర్మవరం,

అనంతపురం (జిల్లా),

Cell : 94405 56968,

92900 12413, 94406 01136.

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)

గుత్తి, అనంతపురం జిల్లా

Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)

ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).

Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్)

క్రొత్త చెరువు (గ్రా,మం)

అనంతపురం జిల్లా. Cell:9493622669

9959316410, 9949995090.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)

ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా

Cell : 9440980036, 07406039453.

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)

వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్

Cell : 9440244598, 9849303902

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)

చైతన్యపురి,దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్రం, Cell:94910 40963,

90329 63963, 98485 90172.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)

నందికొట్కూరు, కర్నూలు జిల్లా

Cell : 9440047256, 9701956599

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)

రామాపురం (గ్రా), వి.కోట (మం).

చిత్తూరు జిల్లా. Cell : 9440305700

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)

కుప్పం, చిత్తూరు జిల్లా.

Cell : 96527 55110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)

బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.

Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)

మదనపల్లి, చిత్తూరు జిల్లా.

Cell : 9440825533, 8519938999.

**వై. రేణుక దేవి** (ఇ.సభ్యులు)

పద్మావతినగర్, తిరుపతి టౌన్,

చిత్తూరు జిల్లా.

Cell : 9491773455, 9032903955.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**డా॥యం. వెంకటేశ్వర రావు** (ప్రెసిడెంట్) MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**టి. వీరనారాయణ రెడ్డి** (ప్ర.సభ్యుడు)
బట్టేపాడు గ్రా॥ ఆత్మకూరు మం॥,
నెల్లూరు జిల్లా.
Cell : 9494618322, 8374923363

**అనమల మహేశ్వర్** (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు** (ప్రెసిడెంట్)
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,
గుంటూరు జిల్లా.
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి** (ప్ర.సభ్యుడు)
నరసరావుపేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**నర్రా శ్రీనివాస్ రెడ్డి**
కంభం (మం), ప్రకాశం జిల్లా.
Cell : 9849883261, 8142853311,
8187084516.

**చెన్న ఆంజనేయులు** (కరెస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

**టి. ఉదయకుమార్** (ప్రెసిడెంట్)
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

**ఎన్.బి. నాయక్** (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు), భీమిలి
(మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

**వి. శంకర రావు** (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**డా॥బి. ధర్మలింగాచారి** (ప్ర.సభ్యుడు)
శ్రీ కనక మహాలక్ష్మి క్లినిక్,
(S కోట), విజయనగరము (జిల్లా).
Cell: 08966-275208, 9704911737

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**యస్. అనిల్‌కుమార్**
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252,
9640526520, 7396038888

**బండారు సత్యనారాయణ**
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505768181

**యం. జైరాంనాయక్**
పద్మావతి కాలనీ,
మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815,
9440655409, 9701261165.

**యం. మురళి**
జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా.
Cell : 97057 16469

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)** (ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**బి. దేవేందర్**
సీతానగర్, భువనగిరి టౌన్,
నల్గొండ జిల్లా. Cell : 7680065963
9704885964, 9848741703.

**ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి**
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

**ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి**
శ్రీకృష్ణా ఫార్మా, కాలేజీ రోడ్,
హోస్పేట, బళ్ళారి జిల్లా,
కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

**A.V. LAKSHMI NARAYANA**
San Antonio, TEXAS, U.S.A
+1(210) 714 9696, +1(210) 527 3436

**K.SIVA KRISHNA**
Atlanta, GEORGIA, U.S.A
+1(404) 551 3297, +1(470) 658 7635

# ముందుమాట

జ్ఞానులారా! ఈ ప్రపంచములో ఎన్నో వింతలు కలవు. మరెన్నో విశేషాలు కలవు. వీటిలో ప్రపంచపరమైన మేధావులనిపించుకొన్న శాస్త్రవేత్తలను సైతము తికమక పెట్టే ఎన్నో సంఘటనలు కలవు. అటువంటి సంఘటనలకు గల కారణాలను అన్వేషించే శాస్త్రవేత్తలకు నిరాశే మిగిలింది. అలాగని శాస్త్రవేత్తలు అసమర్థులని ఉద్దేశ్యం కాదు. అయితే శాస్త్రవేత్తలందరూ సామాన్యశాస్త్ర పరిధి దాటితే వారికి వారి ప్రశ్నలకు జవాబులు దొరుకును. ఈ ప్రపంచములో శాస్త్రవేత్తలే కాదు, ఇంకెవరికైనా కొరుకుడుపడని ప్రశ్నలకు జవాబులు దొరకాలంటే "అహం" అనే తోకను కత్తిరించుకోవాల్సి ఉంటుంది. ఎవరి పరిధిలో వారు ఈ ప్రపంచములో ఈ 'అహం' అనే తోకను పెంచుకున్న వారమే!

రాకెట్, మిసైల్ యుగంగా పేరుపొందిన ఈ కాలంలో సైతం వింతగొలిపే సంఘటనలు చాలా ఉన్నా **'బెర్ముడా ట్రయాంగిల్'** సమస్య ఇంకా విస్మయం గొలుపుచున్నది. ఈ బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతము ఉత్తర అమెరికా ప్రాంతంలో అట్లాంటిక్ సముద్రంలో త్రికోణాకృతిగా ఉన్నది. ఈ ప్రాంతములో ఎవరైనా వారి ప్రయాణ సాధనాలు అనగా విమానం లేదా ఓడల ద్వారా వెళ్ళినట్లయిన, ఆ ప్రాంత పరిధిలోకి రాగానే వారు, వారి విమానం లేదా ఓడలతో సహా కనిపించకుండా పోవడం జరుగుచున్నది. ఆ విధముగా జరుగుటకు గల కారణాలను ఆధ్యాత్మిక, వైజ్ఞానిక కోణాలలో ఈ గ్రంథము ద్వారా వివరించే ప్రయత్నం జరిగింది. అయితే ఈ గ్రంథము వ్రాయుటకు ఆధారము మాత్రము శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు రచించిన **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథము.

'బెర్ముడా ట్రయాంగిల్' సమస్యను గూర్చి వివరములు చాలా సేకరించి చదివితిని కానీ **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు** వారు రచించిన **"త్రైతాకార రహస్యము"** అను గ్రంథమును చదివిన తరువాత ఇంతవరకు కనిపించకుండాపోయిన వేలకొలది మనుషులు, వందలకొలది విమానాలు, ఓడలు అన్నీ ఇంకొక గ్రహం పైకి ఎట్లా తీసుకువెళ్ళబడ్డారు? ఎవరు తీసుకువెళ్ళారు? ఎందుకు తీసుకువెళ్ళారు? అనే విషయములు చదివి కొంత ఆశ్చర్యపోయి, ఆయన వ్రాసిన విషయాలను సంకలనం చేసి నాకు తెలిసివచ్చిన జ్ఞానాన్ని మీతో పంచుకోవాలనే ఉత్సాహంతో ఈ గ్రంథమును నా శరీరములో ఆత్మ తోడుగా వ్రాసితిని. బెర్ముడా ట్రయాంగిల్ పై శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు చెప్పిన విషయం వైజ్ఞానికంగా, ఆధ్యాత్మికంగా సరిపోయింది. ఆ దిశగా శాస్త్రవేత్తలు పరిశోధన చేస్తేగానీ వారు బెర్ముడా ట్రయాంగిల్ పై పరిశోధన పూర్తి అవదు అని నా అభిప్రాయం. పరిశోధకులు ఈ గ్రంథము చదివిన తదుపరి పూర్తి వివరము కొరకు **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథాన్ని చదవవలసిందే! అప్పుడు తప్పకుండా మీకు 'ఇంతమంది శాస్త్రవేత్తలు చెప్పలేనిది ఈ స్వామీజీ ఏమి చెప్పునులే' అనే భావము తప్పకుండా మీ నుండి తొలగిపోయి, 'వాస్తవాన్ని తెలుసుకున్నాము' అనే తృప్తి ఇవ్వగలదు. త్రైత సిద్ధాంత గ్రంథములలో ఉన్న సాంద్రత మీరు తెలుసుకుంటే బెర్ముడా ట్రయాగింల్‌ను కలిగి యున్న అట్లాంటిక్ సముద్ర సాంద్రత ఏమిటో అర్థమగునని తెలియజేస్తున్నాను.

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ఆరవెల్లి ధన్వంత్రీ ఆచార్యులు**

# బెర్ముడా ట్రయాంగిల్ - సైంటిస్ట్‌లకు సవాల్

## బెర్ముడా ట్రయాంగిల్ ఒక విశ్వశక్తి స్థావరం

### (పరిశోధకులు దీనిని గ్రహించగలరా?)

బెర్ముడా అనే ఈ ప్రాంతము ఉత్తర అమెరికాలో అట్లాంటిక్ సముద్రములో ఉన్నది. ఇది ఒక దీవి. అట్లాంటిక్ సముద్రములో కొన్ని లక్షల చదరపు కిలోమీటర్ల దూరంలో (విస్తీర్ణములో) ఒక ప్రాంతము గలదు. అక్కడకు చేరిన వారు వారి నౌకలు, విమానాలతో సహా కనిపించకుండా పోవటం కొన్ని వందల సంవత్సరాలనుండి జరుగుచున్నా, దాని వెనుక గల కారణం ఏమిటో తెలియదు. అప్పటినుండి ఇప్పటి వరకు కూడా సరైన సమాధానం లేకపోవటం మేధావులకు సైతం విస్మయం గొల్పుచున్నది. కొందరు శాస్త్రవేత్తలు చాలా పరిష్కారాలు వారి పరిధిలో చెప్పినా, పూర్తిగా ఆ విధముగా జరుగుటకు కారణం ఏది అని తేల్చలేకపోవటం సామాన్య శాస్త్రానికి ఒక పరిధి ఉంది అని అర్థమగుచున్నది. "సైన్స్ ఎక్కడ సమాధానము చెప్పలేదో అక్కడ ఆధ్యాత్మికత మొదలవుతుంది" అనేది విజ్ఞుల అభిప్రాయం. వారి అభిప్రాయాన్ని ఇప్పుడు అంగీకరించాల్సిందే! పై సమస్యకు పరిష్కారాన్ని, కారణాన్ని మనకందరికీ అర్థమయ్యే రీతిలో చెప్పేవారు ఎవ్వరూ లేరు అనుటకు అవకాశము లేకుండా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథములో వివరించారు. సైన్స్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న నేను ఆ గ్రంథమును చదివి ఆ విషయాలను పాఠకులుగా మీతో పంచుకోవాలనే ఈ ప్రయత్నమే చర్చారూపకంగా వ్రాసిన ఈ గ్రంథము. ఈ చర్చారూపకంలో ఉన్న పాత్రధారులందరూ కల్పింపబడినారు. ఎవరినీ కించపరచాలని నా ఉద్దేశ్యము కాదని మనవి.

ఈ చర్చారూపకమును ఒక ప్రముఖ టీవీ ఛానల్‌లో జరిగిన కార్యక్రమముగా వివరింపదలచితిని. ముందుగా "స్పెక్ట్రమ్" టీవీ ఛానల్ కార్యక్రమ నిర్వహణ కర్త శ్రీ ఆదిత్య గారు స్టూడియోకు వచ్చిన ప్రముఖులను ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లుగా వ్రాసిన గ్రంథాన్ని ఇక చదవండి.

**శ్రీ ఆదిత్య గారు (కార్యక్రమ నిర్వాహకులు) :–** ఈ రోజు సత్యదర్శనం కార్యక్రమంలో 963 వ కార్యక్రమంగా **"బెర్ముడా ట్రయాంగిల్"** అనే అంశంపైన ప్రేక్షకులకు అవగాహన కల్గించి, తద్వారా ఆ రహస్యానికి వివరణ దొరికేందుకు, మేథావులతో ఈ చర్చాకార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు డా॥శ్రీ పరమవీర్‌గారు, డా॥ శ్రీ డిబిరిగారు, డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు, డా॥ శ్రీమతి తరంగణిగారు, డా॥ రణధీర్‌గారు, డా॥ శ్రీ నవనీత్ గారు మా స్టూడియోకి విచ్చేశారు. వారందరినీ సాదరపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. ముందుగా డా॥ శ్రీ డిబిరిగారితో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాము. డా॥డిబిరిగారు మీరు చెప్పండి ఈ బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతం ఎందుకు పెనుసవాల్‌గా మారింది? దీనిని బెర్ముడా రెక్టాంగిల్, బెర్ముడా స్క్వేర్ అని అనకుండా బెర్ముడా ట్రయాంగిల్ అని ఎందుకన్నట్లు?

**డా॥ శ్రీ డిబిరి గారు :–** "బెర్ముడా ట్రయాంగిల్" అని పేరు పెట్టింది (Vincent Gaddis) విన్సంట్ గడ్డిస్ అనే శాస్త్రవేత్త. దీనికి 1964వ సంవత్సరములో పేరు పెట్టారు. ఆ ప్రాంతము నార్త్ అమెరికాలో మియామి, ప్యూర్టిరికా, బెర్ముడా అనే మూడు దీవుల మధ్య ఈ సమస్యాత్మక ప్రాంతం ఉండటం వలన బహుశా దీనిని "బెర్ముడా ట్రయాంగిల్" అని సముద్రంలో విస్తరించిన ఆ ప్రాంతాన్ని చెప్పి ఉండవచ్చునని నా అభిప్రాయం. ఫ్లోరిడా అనే ప్రాంతం కూడా దానికి దగ్గరలోనే కలదు.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** మీరు చెప్పినది వాస్తవమే గానీ మూడు దీవుల మధ్య ఎన్నో లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంగా సముద్రములో విస్తరించి ఉంది. సుమారు 13,00,000 నుండి 39,00,000 కిలోమీటర్లు అని శాస్త్రవేత్తల అంచనా. అక్కడ వెళ్ళి కొలుచుటకు వీలుగాదు. ఎందుకంటే వెళ్ళక మునుపే వారు కనిపించకుండా పోవటం జరుగును. అంత దుర్భేద్యమైన సముద్ర ప్రాంతము త్రికోణాకృతిగానే ఉన్నది. దానిని గురించి విన్సంట్ గడ్డీస్ గారిచే ఆ ప్రాంతంలో ఉండే శక్తియే ఆయన నోటి ద్వారా ప్రపంచానికి తెలియజేసిందేమోనని నాకు అనిపిస్తూ ఉంటుంది. ఖచ్చితంగా త్రికోణాకృతి చిహ్నం దేవుని పాలక స్థితిని తెలియజేస్తున్నది.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** మొదలయిందండీ ఆధ్యాత్మిక ఢంకా, విడ్డూరపు ప్రేలాపనలు. ఇంకా నయం "విన్సంట్ గడ్డీస్ గారు ఆ శక్తి ప్రమేయం వలననే ప్రతిరోజు మూత్రవిసర్జన చేస్తున్నారు" అని అనలేదు. విన్సంట్ గడ్డీస్ గారు చెప్పలేదు, లోపలున్న ఆత్మ చెప్పించింది అని చెప్పే ప్రయత్నం మీరు చేస్తున్నట్లుంది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** సోక్రటీస్ మహాశయుడు ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. అదేమంటే "నాకు తెలియనిదంతా నా అజ్ఞానం" అని అంతటి గొప్ప తత్త్వవేత్త వినయంగా ఒప్పుదల కలిగి ఉండేవారు. నేను విషయాన్ని పూర్తి చేయక ముందే మీరు తలదూర్చారు. మీరు పైన అన్నట్లు మూత్రవిసర్జనే కాదు ప్రతీ పనీ ఆత్మశక్తి ప్రమేయం లేకుండా ఏ మానవుడూ చేయలేడు. లేదు అన్నీ నా వలననే జరుగుచున్నవని మిడిసి పడేవాడిని త్రోవలోకి తెచ్చేందుకు, పరమాత్మ తొలి పూజారయిన ప్రకృతివద్ద ఒక చాకు ఉంటుంది. అహంతో తల ఎగరేసిన వాడికి శిరోముండనం చేస్తుంటుంది. విర్రవీగటం దానికి నచ్చదు.

**డా॥ శ్రీమతి తరంగణి గారు :-** "జీవితంలో చిట్టచివరి రోజు వరకు

మనమంతా విద్యార్థులమే" మనకి తెలియని విషయం ఏదైనా ఆయన సేకరించేరేమో. ఆయన ఏమి చెప్తారో విని తరువాత విచారిద్దాం. చెప్పండి జ్ఞాన ప్రదీప్‌గారు, బెర్ముడా ట్రయాంగిల్‌లో ఏదైనా శక్తి ప్రసారం ఉన్నట్లు తెలుసుకున్నారా?

**శ్రీ ఆదిత్యగారు :–** సార్థక నామధేయులు రణధీర్ గారు. మీ పేరులాగానే చర్చనంతటినీ రణవాతావరణాన్ని సృష్టించి, మంచి రసపట్టులోకి తెచ్చారు. అంతేనా రణధీర్ గారు.

**డా॥ శ్రీ రణధీర్ గారు :–** పేరులో ఏముందండీ, జోకులేసుకొని నవ్వడానికి ఇదేమీ కామిడీ ప్రోగ్రామ్ కాదు కదా! సార్థక నామధేయుడు ఎవ్వరూ ఈ ప్రపంచములో లేరు. అదేదో ఆయన పేరు జ్ఞాన ప్రదీప్ అని ఉందని మీరు ఆయనను వాస్తవంగా జ్ఞానప్రదీప్ అని ఊహించుకోవద్దు. అయినా జ్ఞాన ప్రదీప్ గారు నిగర్వి, నిరహంకారి.

**డా॥ శ్రీ డిబిరి గారు :–** మీరిద్దరూ కలిసి కార్యక్రమాన్ని ప్రక్కదోవ పట్టిస్తున్నారు. ఇంతకీ విన్సంట్ గడ్డీస్ గారు పెట్టిన ఆ పేరు యొక్క ప్రాముఖ్యత మీరు చెప్పాలనుకుంటున్నారు, కనుక జ్ఞాన ప్రదీప్ గారూ మీరు చెప్పదలచుకున్నదేదో తొందరగా చెప్పండి.

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్ గారు :–** ఈ రోజు ఈ ప్రపంచములో ఏ మనిషి పని చేసినా, ఆ పనికి అవసరమైన శక్తినిచ్చేది అణురహితమైన 'ఆత్మ'యే యగును. ఆత్మ చైతన్యం లేకుండా ఒట్టి అణువులతో తయారయిన మనము ఏ పనీ చేయలేము. ఆత్మ చైతన్యం మన దేహంలో ఏ భాగములో ప్రసరింపదో ఆ భాగమంతా మన దేహంలో పని చేయదు దానినే పక్షవాతం (Paralysis) అంటాము.

**డా॥ శ్రీరణధీర్ గారు :–** నేను అభ్యసించిన పుస్తకాలలో ఎక్కడా 'ఆత్మ' అనేది మన శరీరాలలో ఉన్నట్లు తెలియలేదు. మేము ఎన్నో (ఆపరేషన్స్)

శస్త్ర చికిత్సలు చేశాము. ఆ శస్త్రచికిత్స కత్తులకు ఏ దేహంలో ఉన్న ఆత్మ మాకు తారసపడలేదు. బహుశా అది మా కత్తులకు భయపడి ఆపరేషన్స్ చేస్తున్నంత కాలము ఎక్కడో దాగుందేమో! అదెక్కడ ఉంటుందో మీరు ఆచూకీ చెప్తే ఈసారి ఎవరికైనా ఆపరేషన్స్ చేసినప్పుడు దానిని తీసి పదిల పరుస్తాను. ఒకవేళ దొరికితే దానిని ఫ్రిడ్జ్‌లో పెట్టవచ్చా జ్ఞానప్రదీప్‌గారూ...

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అందుకే ఒక రచయిత ఏమన్నాడంటే "తలకడిగితే మొలకడగటం, మొలకడిగితే తలకడగటం చేతకాని అల్పులు, అహం అనే తోకను పెంచుకుని కొందరు మాట్లాడుచుంటారు" అని. మన దేహంలో ప్రతీ అవయవానికి ఒక పరిధిగలిగి అసమగ్రముగా ఉన్నవి అనే విషయం మీకు తెలియునది కాదు. మన కళ్ళు ఒక పరిధి దాటి చూడలేవు, చెవి ఒక పరిధి దాటితే వినలేదు. కొన్ని రుచులు నాలుకకే తెలియదు. అలాగే మీ శస్త్ర చికిత్సకు దొరకనిది ఆత్మయేకాక, బుద్ధి, చిత్తము, మనస్సు, అహం అన్ని కలవు. ఆత్మ అనేది ఏమీ లేదు అని విశ్వసించే మీరు, మీ కత్తులకు కనిపించలేదని బుద్ధి, మనసు మీ భాషలో అయితే కాన్షియస్‌నెస్ అనేవి కూడా లేవని మీరు ఒప్పుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ అవి మాత్రము ఉన్నాయంటే అవి ఎక్కడున్నాయో, ఎన్ని గ్రాములు బరువు ఉంటాయో వాటి ఆకారాలు ఏమిటో మీరూ వివరించాల్సి ఉంటుంది. కనుక ఒక పరిధి కల్గిన జ్ఞానేంద్రియాలు తెలియజేసిన విషయాలు, పరిశోధనా ఫలితాలు కూడా పరిధి కల్గి అసమగ్రమైనవి, అసంపూర్ణమైనవి అని నేనంటాను. కనుక ఒక పరిధి కల్గిన మీ బుద్ధితో మీరు 'ఆత్మ' అనే దానిని కనుగొనలేరు. బుద్ధి పని చేయాలన్నా ఆత్మశక్తే అవసరము. కానీ రెండూ దేహభాగాలైన మీ ఆపరేషన్ కత్తులకు దొరకవు. ఆ బుద్ధి బాగా మందగిస్తే మనిషి పిచ్చివాడు అవుతాడు. పిచ్చివానిలో అన్ని పని చేస్తున్నా అతనికి బ్రెయిన్ పార్ట్స్ అన్నీ సక్రమంగా ఎనాటమికల్‌గా ఆయనలో ఏది లోపించి

పిచ్చివాడెలాయ్యాడో ఆ స్పేర్ పార్ట్‌ని పెట్టగలరా? ఎందుకంటే మెదడులో ఉండాల్సిన భాగాలన్నీ ఆయనలో బాగానే ఉంటాయి. కానీ మన దగ్గరున్న పరికరాలు అణుసహితమైన వాటినే స్కాన్ చేయగలవని మీకు తెలిసే ఉంటుంది. మరి కాన్షియస్‌నెస్ (ఇంగితము) కలిగించునది బుద్ధి అని మీరు అంటున్న బుద్ధిని ఎందుకు స్కాన్ చేసి, ఫోటో తీయలేకపోతున్నారో చెప్పగలరా?

**డా॥ శ్రీనవనీత్ గారు :-** మనిషిని నడిపించేది మనిషి దేహంలో ఉన్న మెదడే కాదు, మెదడుకు అనుసంధించబడిన నాడుల వలన, ప్రచోదనాల వలన, వాటి నుండి ఉత్పత్తి అవుచున్న విద్యుత్తు శక్తివలన, బుద్ధి, చిత్తము, మనస్సు అనేవి మాకు తెలియకపోయినా, "నేను" అనే భావము (ఇంగితము) బ్రెయిన్‌లో ఏ పార్టు కారకమో అనేది పరిశోధనలో ఒక భాగము. తరువాత అది కనుగొనబడుతుంది. అణురహితమైన 'ఆత్మ' దేహంలో అన్ని పనులకు కారకం అనేమాట రాతియుగములో చెప్పుచున్న మాటలలాగా ఉన్నాయి. మీరూ సైన్స్‌లో డాక్టరేట్ అయివుండి ఆత్మ, పరమాత్మ అంటారేమిటి? ఈ ఆత్మశక్తే బెర్ముడా ట్రయాంగిల్‌లో ఆవహించి ఉండవచ్చు అని మీరు చెప్తారేమో అని నాకు అనిపిస్తున్నది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఇంగితము అనగా నేను, నాది అనే భావనకు కారణమైన భాగమేదో మెదడులో కలదని అనే దాని గురించి పరిశోధిస్తునాము అన్నారు. ఇది ఎలా ఉందంటే "నేను అనే వాడిని నేను అవడానికి ప్రయత్నిస్తున్నాను" అని అన్నట్లుగా ఉంది. నేను అనేవాడు ఎప్పుడో వాడుగా అయిపోయిన తర్వాత మరల తానవడానికి ప్రయత్నం ఇంకేమి చేస్తాడు. నాడీ ప్రచోదనాల వలన నాడులు పని చేసి, తద్వారా శరీరం పని చేయటం వాస్తవమే కానీ, మీరు ఒక్క విషయం గమనించి సమాధానం చెప్పండి. మనిషి శవముగా మారిన క్షణం నుండి,

గమనించినట్లైన శవముగా మారిన శరీరములో నాడులుగలవు. నాడీ ప్రచోదనాలకు అవసరమైన ఎసిటైల్‌కొలైన్ అనే రసాయనాలు, కాల్షియమ్ మెగ్నీషియమ్ లాంటి అణువులు, దానికి అనుసంధానించబడిన మెదడు మొత్తము సిస్టమ్ అంతా సరిగ్గా ఉన్నా, శరీరము ఎందుకు కదలటం లేదు. కదిలేటట్లుగా నాడులు, నాడీప్రచోదనాలు, మెదడు, మెదడులో భాగాలు ఎందుకు దోహదపడటం లేదో మీరు చెప్పగలరా? లేదు శవంలో ఫలానా, ఫలానా అణువుల శాతము, నిష్పత్తి తగ్గాయంటే వాటిని ఆ భాగాలలోకి ఆ అణువుల (రసాయనాల) నిష్పత్తిని శవంలోకి ఎక్కించి (ఇంజెక్ట్) చేసి ఆ శవాన్ని తిరిగి బ్రతికించగలమా? కాదు, లేదు ఆ విధముగా చేయలేమంటే, 'ఎందుకు?' అని నా ప్రశ్న, 'ప్రాణం పోయింది కనుక' అని మీ జవాబు ఉంటుంది. అయితే ఆ విధంగా పోయిన ప్రాణం బరువు ఎన్ని గ్రాములు? అది ఎక్కడకు వెళ్ళింది? దానిని ఫోటో తీసి మీరు చూపించగలరా? అని రెండవ ప్రశ్నను అడుగగలము. ఆ ప్రశ్నకు మాత్రము జవాబు మీ వద్ద లేదు. అందుకే నేనేమంటానంటే మీ పరికరాలు గుర్తించి, భౌతికంగా చూస్తేనే నమ్ముతాము అనే పరిధి నుండి మీరు బయటపడాలి. "మా ఊరు, మా ఊరిలో కోడి, కుంపటి మా నాయుడుగారి తోట ఇంతే" అనే పరిధినుండి మీరు బయటకు వచ్చి పరిశోధించండి.

**డా॥ శ్రీ పరమవీర్ గారు :-** జ్ఞానప్రదీప్‌గారూ! విన్సంట్ గడ్డీస్ మహాశయుడు బెర్ముడా ట్రయాంగిల్ అనే మాటను ఆత్మ సహాయముతో చెప్పాడంటారు. అంతేనా అయితే, నా శరీరములో ఉన్న ఆత్మవేరు, మీ శరీరములో ఉన్న ఆత్మవేరా? అంటే ప్రతీ శరీరములో ఒక్కొక్క ఆత్మ గలదా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అవును జీవమున్న ప్రతీప్రాణిలోనూ ఒక్కొక్క ఆత్మ ఒక్కొక్క శరీరములో తల భాగములోవుండి, అక్కడ నుండి తన శక్తి ప్రసారాన్ని శరీరమంతా వ్యాపింపచేసి, ఆ ప్రాణులలోని పనులన్నీ చేయించగల్గుచున్నది.

**డా॥ శ్రీ నవనీత్ గారు :–** మరి అన్ని శరీరాలలో ఆత్మే ఉండి అన్ని పనులు శరీరాల ద్వారా చేయిస్తే, అందరి ఆలోచనలు, అందరి పనులు ఒకేలాగ ఉండాలి మరి విభిన్నతకు కారణం ఏమిటి? ఆత్మలలో కూడా గ్రేడ్‌లు ఉన్నాయా? "బెర్ముడా ట్రయాంగిల్" అని మన ఊరి ఎల్లయ్యో, ప్రక్క ఊరు పుల్లయ్యో ఎందుకు పేరు పెట్టలేకపోయారు?

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్ గారు :–** మీ ప్రశ్నలోనే జవాబు ఉంది. వెతుక్కుంటే ఎవరి శరీరముతో ఏ పని చేయించాలి అనేది వారు వారు సంపాదించుకున్న కర్మ (పాపము, పుణ్యమును) అనుసరించి ఉంటుంది. వ్యక్తి ద్వారా మంచి పని అయినా, చెడు పని అయినా జరుగుటకు శక్తి కావాలి. మరి ఆ శక్తి శరీరములో ఉండే ఒక కణాలు మాత్రము చేయలేవు, కనుక అణుసహితమైన కణాలకు అణురహితమైన ఆత్మయే శక్తినిచ్చి అన్ని పనులను చేయించును. దేహమే పని చేస్తున్నట్లుగా బయటకు కనిపిస్తున్నా, దేహము వెనుక ఉన్న ఆత్మశక్తి అభౌతికంగా ఉంటూ, ఎవరికీ తెలియకుండా మనల్ని భ్రమించేటట్లు చేస్తున్నది. క్వాంటమ్ మెకానిక్స్ (ఫిజిక్స్) ప్రకారం శక్తియే పదార్థంగా మారి, ఆ పదార్థమే (మేటర్) పని చేస్తున్నట్లుగా అనిపించినా, శక్తిలేకుంటే (మేటర్) పదార్థం పని చేయలేదని మ్యాక్స్‌ప్లాంక్ శాస్త్రవేత్త చెప్పినట్లు మీకు తెలియదా. ఈ కోణంలో పరిశోధనలు ఒక ప్రక్క జరిగి యదార్థాన్ని వారు ఒప్పుకుంటుంటే, మనము పాత చింతకాయ పచ్చడే బాగుంది అంటే ఎట్లా అవుతుందండీ?

**డా॥ శ్రీ డిబిరి గారు :–** కణాలకు శక్తినిచ్చేది అణురహితమైన ఎనర్జీ (శక్తి) అంటే సరిపోయింది కానీ దానిని ఆత్మ అనడం సమంజసంగా ఉందా? కణాలతో తయారయిన మైటోకాండ్రియా అనే కణజాల సమూహంలో కూడా ఆ శక్తియే ఉన్నది అన్న విషయం నాకు అర్థమయింది. కానీ ఆ శక్తికి పేరు ఎందుకు పెట్టాలి? ఆత్మ అనో ఇంకొకటి అనో ఎందుకు అనాలి అనేది నా ప్రశ్న?

**శ్రీ రణధీర్ గారు :-** వారు అంతేలెండి, "కొందరు మంచు ముక్కలాంటి అబద్ధాన్ని ఆశ్రయిస్తుంటారు." ఊరంతా ఉత్తరము అంటే వీరంతా దక్షిణం అంటారు. విద్యాశాఖామంత్రితో చెప్పి శక్తి మైటోకాండ్రియాల వలన కాదు ఆత్మ వలననే అని పాఠ్యపుస్తకాలలో మార్చివేద్దాము.

**శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అందుకే ఒక మహానుభావుడంటాడు " రెండు వైపులా పదునుగల కత్తి పట్టగలిగిన వానికి మొండి కత్తితో సాము తెలిసే ఉంటుంది" అని. కొందరు అసమర్థతలో బహు సమర్థులని నేను అనుకుంటున్నాను. ఆత్మ అంటే 'అణిగి ఉన్నది' అని అర్థము. శక్తి శరీరములో కనిపించకుండా అణిగి ఉందన్న విషయము మీకు తెలియదా! అసలు 'శక్తి' అనే దానిని నిర్వచించలేము అని ఎందుకు శాస్త్రవేత్తలు అన్నట్లు? "శక్తిని సృష్టించలేము, శక్తిని నాశనం చేయలేము. శక్తి ఒక రూపం నుండి ఎన్నో రూపాలుగా మారవచ్చు" అని లా ఆఫ్ కన్జర్వేషన్ ఆఫ్ ఎనర్జీ (Law of conservation of Energy) సూత్రము అదే చెప్తున్నది కదా! మరి ఆ శక్తి అంతా ఎక్కడున్నదో ఫోటో తీయగలరా! అసలు విద్యుచ్ఛక్తిని చూడాలి అని అనుకునే వాడు మూర్ఖుడు అగును కదా. అలాగే శక్తిలో ఒక రూపాన్నే చూడలేనివాడు, పూర్తిగా విశ్వాన్ని ఆవరించిన శక్తిని చూడశక్యమా? చూడలేము కనుక శక్తి అనేది ఏమీ లేదని చెప్పగలరా? మరి శక్తంతా విశ్వమంతా అణిగి ఉన్నట్లే కదా! మరి దానినే ఆత్మ అని ఎందుకు అనుకోకూడదు. ఆ ఆత్మశక్తే శరీరములో బ్రతికున్న జీవులలో కొంత ఉండి అన్ని పనులను కణముల ద్వారా నడిపిస్తున్నది. శవములో కణాలన్నీ ఉన్నను ఆ శక్తి లేక కదలలేకపోవుచున్నది. ఈ విషయం చిన్నపిల్లాడు కూడా అర్థము చేసుకోగలడు. చీకటి అంటే వెలుగు ఉన్నట్లు, వేడి అంటే చల్లదనం ఉన్నట్లు, జనరల్ సైన్స్ (సామాన్య శాస్త్రం) ఉంది అంటే దానికి అనుగుణంగా సూపర్‌సైన్స్ (అసామాన్య శాస్త్రం) ఉన్నట్లే కదా! మరి

చీకటి తెలుసు, వెలుగు తెలుసు, వేడి తెలుసు చల్లదనం తెలుసు జనరల్ సైన్స్ (General Science) తెలుసుగానీ, సూపర్ సైన్స్ అంటే ఏదో తెలుసా? అని నేను ప్రశ్నిస్తున్నాను. డా॥ రణధీర్‌గారు మంచుముక్కలాంటి అబద్ధాన్ని ఆశ్రయించాము అంటున్నారు. అబద్ధము అంటే బద్ధము కానిది అని అర్థము. ఈ రోజు ఈ ప్రపంచములో అన్నీ ఒకదానితో ఒకటి బద్ధమై ఉన్నాయి. అంటే ప్రతీ పనిముట్టు, ప్రతీ జీవి ఇంకొక మనిషితోనే, జంతువుతోనే ముడిపడే (బద్ధమై) ఉండుట సహజము. ఈ విశ్వములో దానికి వ్యతిరేఖంగా ఎవ్వరితోనూ, దేనితోనూ బద్ధమైలేనివాడు దేవుడొక్కడే. దానిని మీరు ఒక శక్తి అంటున్నారు అంతే తేడా. బద్ధుడు కానివాడు ఈ విశ్వంలో ఒక్కడే కాబట్టి దేవుడు అబద్ధుడు. మనమంతా బద్ధులమే కనుక బద్ధత నుండి బయటపడాలంటే అబద్ధున్ని ఆశ్రయించాల్సిందే. మీకంటే ముందు కొందరు ఆశ్రయిస్తే, మీరు తరువాతైనా ఆశ్రయించాల్సిందే.

**డా॥ శ్రీరణధీర్ గారు :-** ఈ విధముగా నిర్వచించటం కొత్తగా ఉంది. కానీ కొంత వాస్తవము ఉంది. కానీ శాస్త్రవేత్తలు దీనిని అంగీకరించరేమో?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** జర్మనీ దేశపు ఫిజిస్ట్ (Physist) మాక్స్‌ప్లాంక్ (Max plank) మహాశయుడు ఏమన్నారు "Both Religion and Science require a belief in God, for believers, God is in the beginning and for the physist God is at the end of all considerations" మతమునకు, విజ్ఞాన శాస్త్రానికి దేవుడి మీద నమ్మకము (విశ్వాసం) అవసరమే. అయితే దేవుని విశ్వాసకులకు దేవుడు ముందే అవసరము. భౌతికవాదులకు చివరిలో అవసరము" అని అన్నారు. మీరు దీనికి ఏమంటారు. ఎంతో పరిశోధించే కదా ఆయన ఈ మాట చెప్పాడు. ఇంకా ఏమన్నాడో తెలుసా "Matter is nothing but slowed down form of Energy"

"ద్రవ్యరాశి కలిగిన (పదార్థము) దేవుని శక్తి యొక్క అంశ మాత్రమే" అని అన్నాడు. దీనినే అసామాన్య శాస్త్రంలో "పరమాత్మ అనే శక్తి నుండే ప్రకృతి (Nature) వచ్చింది" అని చెప్పిన మాట సరిపోయింది కదా! దీనినే సూపర్ సైన్స్ అంటాము.

**శ్రీ ఆదిత్య గారు (టీవీ ఛానల్ అధికారి) :-** సూపర్‌సైన్స్ అనే పదము సూపర్ స్టార్ అనే పదంలాగ ఉంది. ఇంతకీ సూపర్ సైన్స్ గ్రంథము ఈ భూమిపైనే ఉందా, లేక వేరే గ్రహంపైన ఉంది దించాలంటారా?

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** వారు కొత్త పరికరాన్ని కనిపెట్టిన శాస్త్రవేత్తలా అదేదో ఉంది అంటున్నారు. కొంతవరకు "సూపర్ సైన్స్" అనే పదం మేమూ విన్నాము. కాని దానిని మాత్రము గ్రంథముగా ఉంది అని ఆయన అంటున్నారు. ఆయననే చెప్పమనండి, ఎక్కడో ధూళితో నిండిపోయిన ఆ గ్రంథాన్ని దులిపి చూపిస్తారేమో...

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అందుకే ఒక తత్త్వవేత్త ఈ విధముగా అన్నాడు. "శృంగార సంబంధమైన పుస్తకాలకు ధూళి, దుమ్ము పట్టదు" అని. ఎందుకంటే వాటిని నిత్యము వీక్షిస్తూ, ధూళి పట్టకుండా ముఖ్‌మల్ గుడ్డలో భద్రపరుస్తున్నారు, కనుక ఇదే వారివారి పిల్లలకు ఇవ్వబోయే విజ్ఞానము. సూపర్‌సైన్స్ గ్రంథాన్ని మాత్రము నిజంగానే, అన్నంత పని చేసి ధూళితో నింపేశారు కొందరు. ఒక అసామాన్య వ్యక్తి (గురువు) వచ్చి ఇదే సూపర్ సైన్స్ అని చెప్పేవరకు నాకూ తెలియలేదు.

**డా॥ శ్రీమతి తరంగణి గారు :-** ఇంతకీ ఆ గ్రంథమేదో చెప్పండి ప్రదీప్ గారు.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అదేదో కాదు మేడమ్! భగవద్గీతయే.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** ఇంత ఉపోద్ఘాతం చెప్పి, ఏదో పేరు చెప్తారంటే

చల్లగా ‘భగవద్గీత’ అని ఒక మత గ్రంథాన్ని చెప్పటం శోచనీయం. ఈ గ్రంథములో క్వాంటమ్ ఫిజిక్స్ సూత్రమయిన శక్తినుండే పదార్థము వచ్చింది అనే మాట ఉందనడం విడ్డూరంగా ఉంది. ఇంతకీ మీరు డాక్టరేట్ జ్ఞాన ప్రదీప్ గారా, ఆధ్మాత్మిక జ్ఞానప్రదీప్ గారా?

**డా॥ జ్ఞానప్రదీప్ గారు :–** మనమందరం అనుకున్నట్లు అది మతగ్రంథం కాదు, అది ఒక పథం గ్రంథము. దేవుడు ఏ విధముగా ఉన్నాడో తెలిపే మార్గదర్శక గైడ్‌వంటిది. శాస్త్రవేత్తలలో కొందరు పైన అనుకున్న విధంగా మత గ్రంథంగా కాకుండా పథగ్రంథము అనుకున్నారు కనుకనే ఓపన్ హైమర్, షూమేకర్, నీల్స్‌బోర్‌లాంటి మహా శాస్త్రవేత్తలు సైతము దానిని వైజ్ఞానిక, ఆధ్యాత్మిక కోణంలో ఉందని తెలుసుకున్నారు. వారికంటే గొప్పవారమా మనము? మీరు మీ కళ్ళకు తగిలించుకున్న రంగుటద్దాలను తీయండి, లేకపోతే ఆ రంగులోనే సమాజం ఉందని పొరబడే అవకాశము ఉంది. అందుకే ఒక తత్త్వవేత్త “సత్యం వజ్రంకంటే కఠోరం, కుసుమంకంటే కోమలం” అని అన్నారు. మీరు సత్య పథంలోకి రావాలంటే భగవద్గీతను చదవండి.

**డా॥ శ్రీ డిబిరి గారు :–** మైటోకాండ్రియాలు శక్తిని ATP (ఎడినోసిన్ ట్రై ఫాస్ఫేట్) రూపంలో వచ్చేటట్లు చేసేది, పిట్యూటరీ గ్రంథిలో ఉండి శరీర మంతా వ్యాపింపచేసే ఆత్మదే అని అంటారు మీరు. దీనిని మన కళ్ళతో చూడలేము అని అంటున్నారు. మరి దీని గూర్చి ఇంకా క్లియర్‌గా చెప్పగలరా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :–** మీరు వేసిన ప్రశ్న సమంజసంగా ఉంది. కొందరికి వారు వేసేది ప్రశ్నో కాదో కూడా తెలియదు. అందుకే ఒక కవి అంటారు. “అహంకారం శిథిలం అవుతూ ఉంటేనే జ్ఞానపు మొలకలు వస్తాయని” డా॥ డిబిర్ గారూ... ఈ విశ్వమంతా వివిధ రకముల అణువుల

సమ్మేళనమే అని మీకు తెలుసు. ఈ విశ్వం అనగా రోదసీతో కూడా కలిపి అని అర్థము చేసుకుంటే... పదార్థానికి (మేటర్) అంటే ద్రవ్యరాశి కల్గిన ప్రతీ వస్తువుకీ పూర్వదశ శక్తి అనీ, శక్తే (పదార్థంగా) ద్రవ్యరాశిగా పరిణిమిస్తున్నదని శాస్త్రవేత్తలందరూ ఒప్పుకున్నారు. ఈ పదార్థము (మేటర్) అనగా ఈ విశ్వమంతా ఉండే మనుష్యులు, జంతువులు, సకల వస్తువులు అన్నమాట. మరి శక్తి అంటే ఏమిటో ఇంతవరకు ఏ శాస్త్రవేత్త నిర్వచించలేదు, నిర్వచించబోరు. మరి ఈ రెండింటి సంకోచ వ్యాకోచాలు వలన ఇదంతా ఉంది అని అంటే, ఇక భయం, ధైర్యం, ప్రేమ, పగ, ప్రతిభ, జ్ఞాపకం మరపులాంటి భావ మిళితాలు... శక్తి నుండి వస్తున్నవా, పదార్థము నుండి వస్తున్నవా? లేక శక్తి నుండి వెలువడిన శక్తి అంశగా మూడవది ఏదైనా ఉందా? ఉంటే అదేమిటి మనుష్యులనే ఉదాహరణగా తీసుకుంటే మన శరీరము కొన్ని కోట్ల కణాలుగా (27,000 లక్షల కోట్ల కణాలు) ఉన్నాయి. మరి ఆ కోట్ల కణాలన్నీ అణువులతో కదా తయారయినాయి. మరి ఆ అణువులు ఎలక్ట్రాన్లు (ఓతము), ప్రోటాన్లు, న్యూట్రాన్లులతోనే కదా తయారు చేయబడ్డాయి. ఎలక్ట్రాన్లు మాత్రము విపరీతమైన వేగంతో తిరుగుచున్నవి కదా! ఎందుకు? కేంద్రక ఆకర్షణ నుండి తప్పించుకునేందుకు అని మన సమాధానము. ఆ ఆకర్షణనుండి తప్పించుకోపోతే ఎలాక్ట్రాన్లు కేంద్రములో పడి అణువు అనేది లేకుండా పోతుంది. మరి ఆ అణువే లేకపోతే నీవులేవు, నేను లేను, ఈ టీవీ ఛానల్ లేదు. మీ, మా మాటలు లేవు దీనిని మీరు అంగీకరిస్తారా?

**డా॥ శ్రీరణధీర్‌గారు :-** తప్పకుండా అంగీకరిస్తాము. మీరే కాదు సైన్స్ ప్రపంచము అంతా చెప్తున్నది ఇదే కదా! ఇందులో కొత్తదనం ఏముంది. మా ప్రశ్నలకు జవాబు ఏముంది?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :-** మా ప్రశ్నలకు జవాబు ఏముంది? అని

అంటున్నారు. నేను అడిగిన ఏ ప్రశ్నకు జవాబు మీరు చెప్పడం లేదు. సైన్స్ కోణం నుండి వచ్చే ఆవిష్కరణలకు నేను వ్యతిరేఖిని కాను. నేను సైన్స్ ఉపాధ్యాయునిగా నాకు వచ్చిన సందేహాలకు జవాబులు వెతుకు తుండగా నాకొకటి స్ఫురించినది అది ఏమంటే "సైన్స్‌లో రహస్యాలను పరిశోధించే దిశలో మధ్య బిందువునుండే పరిశోధనలు ఉంటున్నవి గానీ, మధ్య బిందువుకు ముందు ఆది బిందువు నుండి పరిశోధనా దిశ ఉండటం లేదు" అని నా భావన.

**డా॥ శ్రీ నవనీత్ గారు :–** దీనిని మీరెట్లు నిరూపించగలరు, మేథావులలో కొందరు మేతావులనా మీ ఉద్దేశ్యం.

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :–** సైన్స్ మీద మక్కువ కల్గిన నేను ఎప్పుడూ అట్లా అనను. ఎలక్ట్రాన్లు (సెంట్రిఫ్యుగల్ ఫోర్స్) అపకేంద్ర బలం (శక్తి) కల్గి కేంద్రక శక్తి బలం నుండి తప్పించుకొనుటకు తిరుగుచున్నవి. ఇప్పటికీ ఎలక్ట్రాన్లు తరంగమా? పదార్థమా? రెండూనా? శాస్త్రవేత్తలు ఇంకా తేల్చలేదు. అణువులోకి ఆ రెండు బలాలు (శక్తులు) ఎట్లు వచ్చాయి? అసలు ఎందుకు రావాలి? మీరుగానీ, నేనుగాని చెప్పామా? శక్తి యొక్క బరువు ఎన్ని గ్రాములో చెప్పగలరా? దీనినే నేను ఆదిబిందువు నుండి పరిశోధన అని అంటాను. నూలు పోగంత వరుస తప్పినా మన శరీరములో ఉండే కణాలలో అణువులు లేకుండా పోతే ఉండే పరిస్థితిని వివరించటం దురూహ్యం. ఎందుకంటే దానినే శరీరములో జరిగే ప్రళయం (ప్రలయం) గా భావించవచ్చు. మరి జరుగకుండా ఉన్నదంటే ఎవరి ప్రమేయం లేకుండా, యాదృచ్ఛికంగా తిరుగుచున్నాయా? అయితే శవంలో కూడా యాదృచ్ఛికంగా మరల ఆ శక్తిని మీరు నింపితేనే జరుగును. ఆ శక్తిని కొనుటకు దానిని ఎక్కడా అమ్మరు. ఎందుకంటే దానికి ద్రవ్యరాశి (బరువు) లేదు. అణురహితమైనది. అందుకే రూథర్‌ఫోర్డు మహాశయుడు చిన్న

అణువుయొక్క నిర్మాణాన్ని చూస్తే బ్రహ్మాండమంతా ఎట్లా ఉందో తెలుస్తుందని అని అన్నాడు. గోళాలు, గ్రహాలు, భూమి, సూర్యుడు, చంద్రుడు అన్నీ గుండ్రంగానే ఎందుకు ఉన్నాయి? అలా ఉండకుండా తిరగటమేమిటి? మరి తిరుగుట ఎప్పుడు ఆరంభమయింది? ఇంకెన్నాళ్ళు ఈ తిరుగటం? అసలు తిరగమని చెప్పిందెవరు? తిరగకపోతే వచ్చే నష్టం వివరించగలం గానీ తిరగటం అనే దానికి కారణం మాత్రము మన వద్దలేదు. తిరిగే బొంగరానికి ఆధారము దానికి అమర్చిన మేకులాంటి పరికరం. మరి శూన్యంలో మన భూమి కొన్ని లక్షల కిలోమీటర్లు తిరిగేందుకు ఏది ఆధారము మనము చెప్పగలమా?

**శ్రీ ఆదిత్య గారు :-** మీరంతా మాట్లాడుచుంటే ఒక గొప్ప రచయిత అనిన మాటలు గుర్తుకు వస్తున్నాయి అదేమంటే “వ్రాత పరీక్షకు సిద్ధమయిన పిల్లల్ని ఈత పరీక్షకు పంపినట్లుంది” అని. మా ప్రేక్షకులందరూ బెర్ముడా ట్రయాంగిల్ గురించి ఏమి చెప్తారా అని చూస్తుంటే మీరు అణువుల పొట్టలు చీల్చివేస్తున్నారు. బహుశా ప్రేక్షకులు కూడా ఈ చర్చను ఆస్వాదిస్తున్నారేమో, ముఖ్య విషయంలోకి రమ్మనమని ప్రముఖులను కోరు కుంటున్నాను.

**డా॥ శ్రీరణధీర్ గారు :-** బహుశా ఆయన ప్రశ్నలు వేయుటలో దిట్ట కనుక ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** నా దగ్గర జవాబులు ఉన్నాయి కనుకనే ప్రశ్నిస్తున్నాను. అలాగని మీ దగ్గర జవాబులు లేవని నేను అనను. జవాబులు చెప్పటంకంటే తానే జవాబై యుండటం మంచిది.

**డా॥ శ్రీరణధీర్ గారు :-** మీ ప్రశ్నలకు మీరే జవాబులు చెప్పండి తరువాత అవి జవాబులో కావో మేము చెప్పగలగుతాము.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఉదాహణకు మనము ఒక ఐరన్ (ఇనుము)

అణువును మరియు ఒక బంగారం అణువుని తీసుకుని, అణువులో ఉండే ప్రోటాన్లు, న్యూట్రాన్లను కేంద్రకం నుండి వేరు చేద్దాము. ఐరన్‌లో ఉండే 26 ప్రోటాన్లు 30 న్యూట్రాన్లు వస్తాయి వాటిని ఒక ప్రక్క చేర్చాము అనుకుందాము. అలాగే బంగారము అణువును చీల్చుదాం అందులో 79 ప్రోటాన్లు, 118 న్యూట్రాన్లు ఉంటాయి. వాటిని కూడా ప్రక్కకు పెడదాం ఇప్పుడు ఈ స్థాయిలో మిగిలేవి ఇవే తప్ప ఇనుము లేదు బంగారము అనే లోహం లేదు. వాటితో తయారయిన ప్రోటాన్లు, నూట్రాన్లు అనేవి తప్ప అవి ఎట్లాగూ బంగారం కాదు, ఇనుము కాదు. ప్రోటాన్లు, న్యూట్రాన్లను బంగారంగా అనుకున్నవి, ఐరన్ అనుకున్నవి అన్నింటినీ కలిపితే, ఇప్పుడు ఏక స్థాయిలో ఉన్న ప్రోటాన్లు న్యూట్రాన్లలో ఏది బంగారానివో, ఏవి ఇనుము లోహానివో ఏ శాస్త్రవేత్త పోల్చలేరు. అదియునుగాక వాటిని మరల అలాగే అమర్చి యధావిధిగా లేదా యాదృచ్ఛికంగా వాటిని మరల కలిపి ఇనుము బంగారం అణువులుగా తయారు చేయగలరా? అని ప్రశ్నిస్తున్నాను. మరి మూడు అణువులే అన్నింటికీ కారణమైతే ప్రక్క ప్రక్కనే ఉన్న అవి ప్రోటాన్లు న్యూట్రాన్లు ఎందుకు కలవటం లేదు. అంతకుముందు వాటిని ఏకస్థాయిలో ఉన్నప్పుడు కలిపిందెవరు? జీవం లేని లోహాలు గురించే ఇంత సందిగ్ధత, అసమగ్రత మనకు ఉంటే, జఢమైన అణువులు కలిసి మొదట జీవి ఎట్లు వచ్చిందో చెప్పటం ఇంతవరకూ ఏ సిద్ధాంతం విశధీకరించక పోయింది.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** అంటే మీ ఉద్దేశ్యం ఏమిటి? దేవుడు ఒకడున్నాడు. అతనే ఇదంతా చేస్తున్నాడనా మీ భావన. అటువంటి "లేటుగా అంటించే లేబుల్స్‌లాంటి" మాటలు కట్టిబెట్టండి. విజ్ఞానయుతంగా ఈ సమాజాన్ని ఎదగనివ్వండి. అన్ని పనులు మనమే చేస్తున్నట్లుగా కనిపిస్తుంటే, ఎవరో దీనికంతటికీ కారణమంటే మనిషి ఎప్పుడు మహనీయుడవుతాడు. యాదృచ్ఛికంగా జరిగిన, జరుగుచున్న, జరుగబోయే పనులకు ఇంకొకరు

ఎలా కారణమగును? సెల్‌ఫోన్ నుండి రాకెట్ వరకు, గుండుసూది నుండి అణుబాంబు వరకు అన్నింటినీ మానవుడు కనుగొంటే దాని ప్రతిభను ఇంకొకరికి ఇవ్వటం విజ్ఞానదాయకమవుతుందా? అని నేను ప్రశ్నిస్తున్నాను.

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :-** మీ మాటలు ఎలా ఉన్నాయంటే "మొగుడు కొట్టాడు అని కాదుగానీ, తోడి కోడలు నవ్విందనే నా కోపం" అని అన్నదట వెనుకటికి ఒక ఆమె. అట్లాగే మీ రోషం ఎట్లా ఉందంటే "నేను ప్రశ్నలు వేసినందుకు మీకు కోపం లేదు గాని, ఆ ప్రశ్నలకు మీ వద్ద జవాబులు లేకనే ఈ కోపం" అని నాకు అనిపిస్తున్నది. టీవీ చూస్తున్న ప్రేక్షకులకు సైతం ఆ విషయం అర్థమవుతున్నది.

**డా॥ శ్రీ డిబిరి గారు :-** అంటే విశ్వాన్నంతటినీ నడిపిస్తున్న శక్తియే దేవుడనా మీ ఉద్దేశ్యం.

**డా॥ జ్ఞానప్రదీప్ గారు :-** అది నా ఒక్కరి ఉద్దేశ్యం కాదు. మీరు మీ పరిధిని విడిచిపెట్టి పరిశోధిస్తే దేవున్ని విశ్వసించే వారిలో మీరూ ఉంటారు అని నా భావన.

**డా॥ శ్రీరణధీర్‌గారు :-** విశ్వమునంతటినీ నడిపిస్తున్న శక్తియే దేవుడైతే ఆ శక్తి స్థావరం ఎక్కడో చెప్పండి చూద్దాం. అప్పుడు ఆ శక్తి దేవుడో, ఇంకొకటో ఏదో తరువాత కనుగొందాము.

**డా॥ జ్ఞానప్రదీప్‌గారు :-** లోచనములకు అందనిది, అంతటా ఉన్నా కనుగొనలేనిది దానినే పరమాత్మ, దేవుడు అని అంటారు. అలాగని అవి పేర్లు కావు. విశ్వశక్తికి బిరుదులులాంటివి. **రూప, నామ, క్రియారహితుడు దేవుడు.** మ్యాక్స్‌ప్లాంక్ మహాశయుడు శక్తిని నిర్వచించినది అదే కదా! శక్తిని చూడలేము. ముట్టుకోలేము. ఇదే పేరు అని చెప్పలేము అన్నాడు కదా! మరి ఆ శక్తినే ఆధారంగా చేసుకుని ఈ విశ్వం అంతా నడుస్తున్నదని చెప్పటం విజ్ఞానదాయం కాదు అని మీరంటే నేనేమి చెప్పగలను.

**డా॥ శ్రీ డిబిరిగారు :-** దేశాన్ని పరిపాలించే వ్యవస్థ కేంద్రములో ఉన్నట్లు దానినే కేంద్ర ప్రభుత్వం అన్నట్లుగా ఈ విశ్వశక్తికి కూడా ఎక్కడో ఒక స్థావరం ఉండాలి కదా! మరి వైజ్ఞానికంగా ఆధ్యాత్మికంగా అది ఎక్కడ ఉందో ఆచూకీ తెలియజేయగలరా? అప్పుడు మీ మాటలు విశ్వసించవచ్చు అని నా భావన.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** విశ్వాన్నంతటినీ నడిపిస్తున్నది ప్రకృతి పదార్థము (మేటర్) కాదు. శక్తియే (Energy) కారణం అని మీరు ఒప్పుకున్నట్లే కదా! అంటే శక్తే ముందు పదార్థము తరువాతది అని నవీన శాస్త్రవేత్తలైన నీల్స్‌బోర్ మహాశయుడు, మాక్స్‌ప్లాంక్ మహాశయుడు సరసన మీరు చేరినట్లే. అయితే శక్తిస్థావరం ఒక దగ్గర ఉండి ఈ విశ్వాన్ని నడిపిస్తున్నది అనేమాట వాస్తవమే. అయితే అది ఎక్కడ ఉంది? అనేది చెప్పింది మాత్రము **శాస్త్రవేత్తలకే శాస్త్రవేత్త అయిన ఒక స్వామీజీ** అని మీకు తెలియజేస్తున్నాను. నేను ఆయన వ్రాసిన **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథాన్ని చదివిన తరువాత తప్పకుండా నూటికి నూరు శాతం వాస్తవమే అనిపించింది. ఆయన బెర్ముడా ట్రయాంగిల్ రహస్యాన్ని విడమరచి చెప్పిన తీరు చదివిన ప్రతీవాడు తప్పక నమ్ముతారు, చదివిన తదుపరి విశ్వసింపక తప్పదని సైన్స్ ఆధ్యాపకునిగా చెప్తున్నానంటే మీరు అర్థము చేసుకోవలసినదే.

**డా॥ శ్రీరణధీర్ గారు :-** నాకు ఇటువంటి విషయాల వద్దనే మండేది. విజ్ఞానదాయకంగా ఇంతవరకు మీరు మాట్లాడిన తీరు హర్షణీయం కానీ మీరు అందరిలాగే స్వామీజీ చెప్పాడు, బాబా చెప్పారు అని చెప్పటం మీ వృత్తికే కళంకం తెచ్చుకుంటున్నారు. పైగా శాస్త్రవేత్తలకే శాస్త్రవేత్త అని ఆయననెవరినో పొగడటం విడ్డూరం మరియు శోచనీయం.

**డా॥ శ్రీజ్ఞానప్రదీప్ గారు :-** పొగడ్త అనేది పన్నీరు వంటిది అని ఆ వ్యక్తే

చెప్పారు కనుక పొగడ్తలకు ఆయన దూరం. ఇంతకీ స్వామీజీ అని పిలిచింది మాలాంటివారు తప్ప ఆయన ఏ పేరు పెట్టుకోలేదు. నేనూ ముందు అట్లాగే అనుకున్నాను. **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథము చదివిన తదుపరి చెప్పిన వ్యక్తి మామూలుగా అనుకునే బాబాలు, స్వామీజీల కంటే అతీతుడు అనిపించింది. నాకే కాదు ఆయన రచనలు ఎవరు చదివినా అట్లాగే అనిపిస్తుందని బల్లగ్రుద్ది మరీ చెప్పగలను.

**డా॥ శ్రీరణధీర్ గారు :-** సరే! మీ ఉపోద్ఘాతాన్ని ఆపివేసి, మీరుగా పిల్చుకునే ఆ స్వామీజీ పేరు చిత్తగించండి. ఆ పేరు విని తరిస్తాము. శక్తి స్థావరము మాటకేమిగానీ ఆయన స్థావరము ఎక్కడో చెప్పండి. చివరికి ఈ చర్చ అంతా స్వాములవారి మహత్యాల దగ్గరకు పోతున్నట్లుగా అనిపిస్తున్నది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :- "త్రైతాకార రహస్యము"** అనే గ్రంథాన్ని విజ్ఞాన దాయకంగా వ్రాసి ప్రపంచానికి బెర్ముడా ట్రయాంగిల్ అనేది ఏమిటి? అనే దానిని వివరించిన మొట్టమొదటి విశ్లేషణాత్మక బోధను (జవాబును) అందించినది సంచలనాత్మక రచయితగా పేరుపొందిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు.

**డా॥ శ్రీరణధీర్‌గారు :-** అమ్మో చాలా పెద్ద నామధేయమే, ఆయన ఎక్కడ ఉంటారు?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :-** దయచేసి మీరు గౌరవం ఇచ్చి పుచ్చుకోవలసిందిగా విన్నవిస్తున్నాను. ఇంతవరకు నన్ను మీరు ఏమని వెటకారంగా మాట్లాడినా నేనూ మీరు వాదులాడుకున్నాం సరే, కానీ మీరు శ్రీ స్వామివారు వ్రాసిన ఒక గ్రంథాన్ని కూడా మీరు చదవలేదు. ఆయన మొత్తము 80 గ్రంథములు వ్రాసిన మహావ్యక్తి. ఆ గ్రంథములన్ని చదివిన వ్యక్తిగా ఆయనెవరో నాకు తెలుసు. కనుక మీకు ఆయన ఏమి చెప్పారు అనే దానిని చెప్పే ప్రయత్నం చేస్తాను. విని నమ్మకపోతే ఫరవాలేదు.

ఎవరినీ ఆయన నిర్బంధించటం లేదు. నేనూ నిర్బంధించటం లేదుకానీ ఆయనను మాత్రము దయచేసి విమర్శించి కర్మలో లేని కష్టాలను కోరి తెచ్చుకోవద్దు అని విజ్ఞప్తి. ఆయన పేరులో ప్రతీ పదానికి ఆయన అర్హుడే, సార్థక నామధేయుడు ఆయన అని నా భావన. ఆయన అనంతపురం జిల్లా తాడిపత్రిలో, చిన్నపొడమల గ్రామంలో, శ్రీకృష్ణ మందిరాన్ని ప్రతిష్ఠించి, మతాతీతమైన, వైజ్ఞానికమైన, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని 1978వ సంవత్సరము నుండి ఈ ప్రపంచానికి అందిస్తున్నారు. జ్ఞానమంతా బ్రహ్మవిద్యా శాస్త్రమని చెప్పే భగవద్గీతను ఆధారము చేసుకుని శ్రీకృష్ణుని యదార్థ భావనను తన రచనల ద్వారా పంచిపెడుతున్న మహాశక్తి ఆయన. ఈ విషయాలతో ఆయన గ్రంథములతో మీకు ప్రవేశము లేదు, కనుక నా మాటలు ప్రస్తుతానికి అతిశయోక్తులుగానే ఉండును. సృజన రచనలు మనకు తెలుసు, వైజ్ఞానిక రచనలూ మనకు తెలుసుగానీ ప్రజ్ఞాన రచనలు మనలో చాలామందికి తెలియదు. ప్రజ్ఞాన రచయిత కోవకు ఆయన చెందునని నా అభిప్రాయం.

**డా॥ శ్రీమతి తరంగిణి గారు :-** 1978వ సంవత్సరము నుండి ఆయన జ్ఞాన ప్రచారం చేస్తూ ఉంటే, ఇంతమంది పేర్లు వింటున్నాముగానీ ఆయన పేరు మేము ఎక్కడా వినలేదు. టీవీ ఛానల్స్‌లో కూడా ఆయన ప్రసంగములు రాలేదని అని అనుకుంటున్నాను. దగ్గర దగ్గర 80 గ్రంథములు ఒకే వ్యక్తి వ్రాయటం అరుదు. మరి ఆయనెవరో ప్రపంచమునకు తెలియలేదెందుకు? ఆయన ప్రచారం కాదలచుకోలేదా?

**డా॥ శ్రీ డిబిరిగారు :-** శ్రీ స్వామివారు వ్రాసిన గ్రంథములు చదవాలని మేడమ్‌గారు అభిలషిస్తున్నట్లున్నారు!

**డా॥ శ్రీమతి తరంగణి వారు :-** ఎవరు ఏ గ్రంథము వ్రాసినా విమర్శించకుండా పుస్తకం లేదా గ్రంథము యొక్క అట్ట బాగాలేదనో, రచయిత ముఖం బాగా లేదనో, టైటిల్ నచ్చలేదనో, ఇంకా రచయిత లేదా రచయిత్రి పేరు

బాగా లేదనో చదవటం మానకూడదు అనేది నా ఉద్దేశ్యం. అటువంటివి నా అనుభవపూర్వకంగానే తెలియజేయుచున్నాను.

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్ గారు :-** 1978వ సంవత్సరము నుండి జ్ఞాన ప్రచారాన్ని శ్రీ స్వామివారు ప్రారంభించారు. ఆయన వ్రాసిన **"త్రైత సిద్ధాంత భగవద్గీత"** అనునది విజ్ఞానంతో, ఆధ్యాత్మికతతో శాస్త్రవేత్తలు వెయ్యేండ్లు పరిశోధించినా చెప్పలేని పరిశోధనాంశాలు కరతళామలకంగా విడమర్చి చెప్పి, శ్రీకృష్ణుని యదార్థ భావాన్ని తెలిపారు. ఆ భగవద్గీతను చదివిన పిదప ఎవరైనా, ఆయనను ఎలాగైనా ఒక్కసారి మన కళ్ళతో చూడాలని అనిపించకమానదు. అటువంటి రచనలు వారివి. అయితే ఆయన చేస్తున్న జ్ఞాన ప్రచారము, ఒక ప్రణాళిక ప్రకారం ఆర్భాటాలు లేకుండా, తాను ఒక గురువును అని బయటపడకుండా చేస్తున్నారు. ఎందుకలా చేస్తున్నారు అని తెలియాలంటే ఆయన వ్రాసిన అన్ని రచనలు చదివితే అప్పుడు తెలుస్తుంది. ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలకు జవాబులు ఆ గ్రంథాలు చదివిన నేను మీకు చెప్తే అతిశయోక్తిగా ఉంటుంది కనుక నేను చెప్పను. ఎవరికి వారు తెలుసుకునే అంశము ఇది.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** ఇంతకీ ఆయన బెర్ముడా ట్రయాంగిల్‌లో జరుగు చున్న సంఘటనలకు ఏమి వివరము చెప్పారో అది ముందు చెప్పండి సార్.


**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :-** బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతంలో ఉన్న త్రికోణాకృతిగా ఉన్న ప్రాంతానికి, ఆయన తెలియజేస్తున్న త్రైత సిద్ధాంతానికి అవినాభావ సంబంధమే కాకుండా ప్రత్యక్ష సంబంధము కూడా కలదు. ఆయన చెప్తున్న సిద్ధాంతము ప్రజలకోసము, అంతేగానీ సిద్ధాంతము కొరకు ప్రజలు కారు, కనుక ఆయన చెప్తున్న సిద్ధాంతము ప్రజలకు చేరువవుతున్నది. ఆయన చెప్తున్న త్రైత సిద్ధాంతానికి ఆధారము బ్రహ్మవిద్యాశాస్త్రము లేదా

సూపర్‌సైన్స్‌గా పిలువబడుతున్న భగవద్గీతలో పురుషోత్తమ ప్రాప్తి యోగము అనే అధ్యాయములో 16,17 శ్లోకములు ఆధారము. అయితే శ్లోకాలు అంటున్నానని అదేదో మత విషయం అనుకోకండి. ఆ శ్లోకాలను పరిశోధిస్తే వైద్యశాస్త్రంలో తెలియని అణురహితమైన ఆత్మలు మన శరీరాలలో కలవన్న విషయము విశధమవుతుంది. అవి ఏమనగా జీవాత్మ (Mortal Soul) ఆత్మ (Immortal Soul) పరమాత్మ (Absolute Soul) "జీవాత్మ" అనగా మనమంతా లేదా ఈ విశ్వములో ఉన్న జీవులన్నీ, వీటినే భగవద్గీతలో **'క్షరుడు'** అనగా నాశనమయ్యేవాడు అని అర్థముగా చెప్పారు. అలాగే 'క్షరుడుగా' జన్మించి కర్మ (పాపము, పుణ్యము)ను అనుభవించుటకు 'క్షరుని' యొక్క శరీరానికి శక్తినిచ్చి ఆ పనులు ఆ శరీరము ద్వారా నడిపించి శక్తినిచ్చేది 'ఆత్మ'. దానినే భగవద్గీతలో **'అక్షరుడు'** అనగా నాశనం కానివాడు అని శ్రీకృష్ణుడు చెప్పినాడు. దానిని మనము ఆత్మ చైతన్యం అంటాము. ఈ ఆత్మ యొకటి ఉన్నట్లే ఈ విశ్వానికి తెలియలేదు. ఇంతవరకు ఈ రెండు జీవాత్మ, ఆత్మలకు పరముగా ఉండే విశ్వశక్తి సంపూర్ణంగా ఉన్నది 'పరమాత్మ'. దీనినే భగవద్గీతలో **పురుషోత్తమ**, పరమాత్మ (Absolute Soul) అని అన్నారు. దీనినే మనము దేవుడు అని అన్నాము. దేవుడు అంటే దేవుడలాడబడేవాడు, వెతకబడేవాడు అని అర్థము. మీకు దీని గూర్చి పూర్తి వివరణ కావాలంటే **"త్రైత సిద్ధాంత భగవద్గీత"** ను చదవాల్సిందే అని మనవి.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** బాగానే ఉంది గాని ఆ సిద్ధాంతానికి మన బెర్ముడా ట్రయాంగిల్‌కి సంబంధమేమిటి?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఆ విషయం వద్దకే వస్తున్నాను. డా॥ శ్రీ డిబిర్‌గారు ఒక విషయం గూర్చి అడుగుతూ మన దేశాన్ని పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వంలాగా ఈ విశ్వాన్ని నడిపిస్తున్న శక్తి కూడా సెంటర్ పాయింట్ లేదా స్థావరం ఏదైనా, ఎక్కడైనా ఉందా? అని అడిగాడు. ఇప్పుడు ఆయన

ప్రశ్నకు మీ ప్రశ్నకు ఒకేసారి సమాధానం చెప్తున్నాను. అదేమంటే. ఈ విశ్వాన్ని నడిపిన్న శక్తిస్థావరం ఈ బెర్ముడా ట్రయాంగిల్‌లోనే ఉన్నది. అక్కడనుండి మొత్తము నియంత్రణ జరుగుచున్నది. అక్కడ నుండే భూమిమీద జరుగుచున్న ప్రతీ క్రియకు కావలసిన శక్తి ప్రసారం అగుచున్నది. అక్కడ త్రికోణాకృతిగా ఉన్నది జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మలుగా ఏకంగా ఉన్న ఒక శక్తి ఆకృతియే అని తెలుసుకుని నేను విశ్వసించి మీకు చెప్తున్నాను. దాని ఆకృతి ఎట్లా ఉంది అనేది శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు చెప్పారు అది ఎలా ఉందంటే...




ఈ చిత్రపటములో ఉన్నట్లు నీటిమీద శక్తి మూడు కోణములుగా వ్యాపించి ఉన్నది. చిత్రపటములో 1,2 మూలలను జీవాత్మ, ఆత్మగా గుర్తించాము. 1వ నంబరులో జీవాత్మ కోణమునకు, 2వ నంబరులో నున్న ఆత్మ కోణమునకు కొంత తేడా గలదు. రెండవ కోణము నుండి మూడవ కోణమైన పరమాత్మ గుర్తువైపు వెళ్ళిన రేఖ సమాంతరముగా పోయింది. అట్లే రెండవ కోణమునుండి అనగా ఆత్మవైపునుండి ఒకటవ కోణమువైపు వెళ్ళిన రేఖ 90 డిగ్రీల కోణములో నిటారుగా పైకి పోయింది. ఇక ఒకటవ కొనయైన జీవాత్మ నుండి మూడవ కోణమువైపు వెళ్ళు రేఖ 45 డిగ్రీలు వంగి పోవుట వలన జీవాత్మగా గుర్తించిన ఒకటవ కోణము చిన్నదిగానూ, ఆత్మగా గుర్తించిన కోణం పెద్దదిగాను కనిపిస్తున్నది. ఇక పరమాత్మగా గుర్తించిన మూడవ కోణం మొదట రెండు కోణములకంటే విభిన్నముగా పొడవైన మూలగా కనిపిస్తున్నది. అట్లాంటిక్ సముద్రములో

ముందు చిత్రపటములో ఉన్నట్లే నిషేధ సముద్ర ప్రాంతమున్నది. సముద్రము మీద అది బ్యాన్ చేసిన ఏరియాగా ఉన్నది. ఆ ప్రాంతములోనికి నీటిమీద నౌకలు పోయినా, ఆకాశములో విమానాలు పోయినా అవి అంతుబట్టకుండా ఎక్కడికి పోయినదీ, ఏమైనదీ తెలియకుండా మిస్టరీగా మారిపోవుచున్నది.

**డా॥ శ్రీమతి తరంగణి గారు :-** చాలా ఆసక్తిగా ఉంది, అంటే త్రిభుజా కారంలో ఉన్న ఈ శక్తియే వాటిని కనిపించకుండా చేస్తున్నదా? అయితే ఇంతవరకు కనిపించకుండా పోయిన వేలకొద్దీ మనుష్యులు, వందలకొద్దీ విమానాలు, నౌకలు ఏమయినట్లు? సముద్ర అడుగుభాగానికి ఆ శక్తి చేర్చిందా, అయితే మన పరికరాలతో ఒక శకలాన్ని కూడా తీయలేక పోయాము. అసలు ఎందుకు అట్లు జరగాలి?

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :-** అసలు ఎందుకు జరగాలి అనే ప్రశ్నకు గల జవాబు మీకు తరువాత తెలుస్తుంది. అయితే ఇంతవరకు కనిపించకుండా పోయిన మనుష్యులుగానీ, విమానాలుగానీ, నౌకలుగాని అందరూ అనుకుంటున్నట్లు సముద్ర అడుగుభాగములో లేనేలేవు, కానీ అవన్నీ ఇంకొక సౌరకుటుంబములో ఉన్న గ్రహములోనికి తీసుకువెళ్ళబడ్డాయి. ఈ విషయం అతి రహస్యమైనది. దీనిని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు తెలిపిన వాస్తవ విషయం నమ్మశక్యం కాకపోయినా సరే నూటికి నూరు శాతము వాస్తవం.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** మీరు మా చెవిలో మామూలు పూవులు కాకుండా ఏకంగా క్యాబేజీ పూవులే పెట్టారు. కాకపోతే ఇదేమిటండీ! వేరే గ్రహము లోనికే తీసుకుపోయారు అని అంటే ఎట్లా నమ్మేది. ఆ విధంగా తీసుకు వెళ్ళింది ఎవరు? ఎందుకు? ఎందరో మేధావులు ఈ సమస్య పరిష్కారము ఏమిటా అని ఆలోచించి పరిశోధనలో ఉరకలేస్తున్న తరుణంలో మీరు సముద్ర అడుగు భాగములో లేవని మీరెవరు నిర్ధారించదానికి? ప్రస్తుతం

తెలియకపోయినా మరికొంత పరిశోధించి వాటిని వెతికి తియ్యగలరేమో, ఎందుకు అట్లా అనుకోకూడదు, పరిష్కార దిశలో ఉన్న మేధావులందరూ మీ దృష్ఠిలో వ్యర్థులైపోయినట్లు ఉంది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** మీ మాటలు ఎట్లా ఉన్నాయంటే "ఎలుక చనిపోతే అగర్‌బత్తి వెలిగించినట్లుంది" అసలు ఎలుక ఎక్కడ చనిపోయి ఏ రంధ్రంలో ఇరుక్కుందో తెలుసుకుని దానిని అక్కడనుండి పారవేస్తే కంపు అనే సమస్య తీరుతుందిగానీ, అగర్‌బత్తీలు ఎన్ని వెలిగిస్తే మాత్రము చచ్చిన ఎలుక నుండి కంపును పోగొట్టగలరా? అని నేను ప్రశ్నిస్తున్నాను. నౌకలు గానీ, విమానాలుగానీ, మనుష్యులుగానీ సముద్రము క్రింద లేకనే మీరు ఎన్నాళ్ళు మీ అధునాతన పరికరాలతో జల్లెడ పట్టినా మీకు దొరికేవి గులకరాళ్ళు, ఇసుకయే అని నేను అనుకుంటున్నాను. ఇంతకీ అక్కడకు వెళ్ళి పరిశోధించాలని పోయిన వారు కూడా శాశ్వతంగా పోయారు కదా. అందుకే కదా డబ్బులు దానిపైన ఖర్చు ఎందుకు పెట్టాలని నిషేధ ప్రాంతంగా మేధావులందరూ ఆ ప్రాజెక్ట్‌ను వదిలివేశారు. దానికి మీరు చెప్పండి సమాధానాలు.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** నిషేధ ప్రాంతంగా ప్రకటిస్తూ ప్రభుత్వము నిర్ణయం తీసుకున్నది ప్రజలను రక్షించేందుకే అంతమాత్రన ఓడిపోయినట్లుగాదు. అట్లా ఎందుకు జరుగుతున్నవో ఎన్నో సిద్ధాంతాలు ఇప్పటికే కనిపెట్టారు. ఇంకా కనిపెడుతునే ఉన్నారు. వాటి గురించి మీకు తెలియక ఏ పరిష్కార పరిశోధనలు జరుగలేదంటున్నారు. అసలు ఈ సమస్య ఎప్పుడు మొదలయ్యిందో మీకు తెలుసా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :-** ఈ సమస్య 16వ శతాబ్దానికి ముందు నుండే ఉంది కానీ, దానిని కనుగొన్నది మాత్రము 19వ శతాబ్దంలో అదియును 1947 డిసెంబర్ 5వ తేదీన ఆరు అమెరికా యుద్ధ విమానాలు మాయమైన

విషయం తర్వాత, మీరు తెలివి తెచ్చుకుని ఆ ప్రాంతాన్ని గుర్తించి, తరువాత ఎన్నో సంఘటనలు అనంతరం 1964లో విన్సంట్ గడ్డీస్ గారు **"బెర్ముడా ట్రయాంగిల్"** అని నామధేయమును ఇచ్చారు. ఆ తరువాత 1980లో ఎప్పుడో మేధావులు నిషేధ ప్రాంతంగా ప్రకటించారు.

**డా॥ శ్రీ నవనీత్ గారు :–** నిషేధిత అట్లాంటిక్ సముద్రప్రాంతములో బెర్ముడా ట్రయాంగిల్ విస్తీర్ణములో పెద్ద అయస్కాంత క్షేత్రమున్నదని, దాని వలననే ఈ సంఘటనలు జరిగాయని కొందరు శాస్త్రవేత్తలు కనుగొన్నారు కదా!

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :–** కానీ ఆ అయస్కాంత క్షేత్రమున్నట్లు (Compass Experiments) కంపాస్ ప్రయోగాలలో తేల్చలేకపోయారు కదా! మ్యాగ్నటిక్ ఎనామలీస్ ఆ ప్రాంతంలో ఏమీ లేవని నిర్ధారించారు కదా!

**డా॥ శ్రీ పరమవీర్‌గారు :–** యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ జియలాజికల్ సర్వే (United Stae of Geological Survey) వారు 1996 పరిశోధనాంశములో మీథేన్ హైడ్రేట్లు కారణంగా చెప్పినట్లు ఎక్కడో చదివాను.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :–** మీరు పూర్తిగా ఆ పరిశోధనా అంశాన్ని చదువనట్లున్నారు. ఎందుకంటే వారు చెప్తున్నట్లు వాల్‌కనోస్ ఎరప్షన్ వలననే మీథేన్ హైడ్రేట్స్ సముద్రాలలో విడుదలైతే అవే ఇన్ని నౌకలు, విమానాలను అవే క్రిందకు లాగేస్తున్నాయి అంటే, మీథేన్ హైడ్రేట్స్ విడుదలవటం బ్యాంకింగ్ రిడ్జ్ ప్రాంతము, కోస్ట్ ఆఫ్ సదరన్ ఈస్టర్న్ యునైట్ స్టేట్స్ (Coast of southern eartern united states) ప్రాంతము సముద్రములో ఎక్కువగా మిథేన్ హైడ్రేడ్స్ విడుదల అవుతున్నట్లు ఉందిగానీ వారి పరిశోధనలో గత 15,000 సంవత్సరాలనుండి అటువంటి మీథేన్ హైడ్రేట్స్ విడుదల అయినట్లు బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతంలో దాఖలాలు లేవని తేల్చేశారు కనుక ఆ థియరీ ఓడిపోయింది.

ఆంధ్రజ్యోతి శ్రీకాకుళ

15 మార్చి 2016

# బెర్మ్మడా ట్రయాంగిల్ గుట్టు తెలిసింది!

లండన్, మార్చి 14: అంతుచిక్కని రహస్యంగా కొనసాగుతున్న బెర్మ్ముండా ట్రయాంగిల్ గుట్టు వీడిపోనుందా.. భారీ ఓడల నుంచి విమానాల దాకా క్షణాల్లో అదృశ్యమవడం వెనకున్న రహస్యం బయటపడనుందా.. శాస్త్రవేత్తలు అవుననే అంటున్నారు. బెర్మ్మడా ట్రయాంగిల్‌గా వ్యవహరించే ఈ జలాల్లో భారీ అగ్నిపర్వత బిలాలు ఉన్నాయని తమ పరిశోధనలో వెల్లడైందని చెప్పారు. ఓడలు, విమానాలు మాయమవడం వెనక సముద్ర జలాల్లోని మీథేన్ వాయువు ఉందని తాజా పరిశోధనలో తేలింది. ఈ ప్రాంతంలో జలాంతర్భాగంలో భారీ అగ్ని పర్వత బిలాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. వీటి అడుగు భాగంలోని వాయువులపై ఒత్తిడి కలిగి మీథేన్ వాయువు వెలువడుతుందని, దీంతో అక్కడ ఏర్పడిన శూన్యాన్ని పూరించేందుకు సముద్ర జలాలు వేగంగా అటువైపు ప్రయాణిస్తాయని చెప్పారు. ఈ ప్రక్రియలో భారీ ఓడల నుంచి చిన్న పడవల దాకా సముద్రం లోపలికి లాగినట్టు దూసుకుపోతాయన్నారు. ఫ్లోరిడా తీరం నుంచి నార్త్ అట్లాంటిక్ మహాసముద్రంలో ప్యూర్టొరికో వరకున్న ప్రాంతాన్ని బెర్మ్మడా ట్రయాంగిల్‌గా పిలుస్తున్నారు. విమానాలు మాయమవడానికి కూడా ఇదే కారణమా.. అనే దిశలో పరిశోధన చేస్తున్నట్లు నార్వే యూనివర్సిటీ పరిశోధకులు వివరించారు.

**డా॥ శ్రీ డిబిరి గారు :-** వీటికన్నింటికీ కారణం గ్రహాంతర వాసులేమో అని కొందరి అనుమానం.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఏలియన్స్ లేదా గ్రహాంతర వాసులు ఎట్లా ఉంటారో ఎవరికీ తెలియకనే వారేనని ఎట్లు నిర్ధారిస్తారు? కనుక వారు ఆ పని చేయలేదు అని నా భావన. సముద్ర అడుగు భాగములో నౌకలు, విమానాలు లేవని నిర్ధారించేందుకు ఇది సరిపోతున్నా, ఆ విధముగా జరుగలేదు అనడానికి సాక్ష్యాలు ఇంకోలాగ ఉన్నాయి.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** ఏమిటా సాక్ష్యాలు? మీరేమైనా క్రొత్త సిద్ధాంతము కనిపెట్టారా ఏమిటి? అవునవును మీరు ఇతర గ్రహంపైకి తీసుకు వెళ్ళబడ్డారు అని అన్నారు కదా! సరే దాని గూర్చి చెప్పండి. ఒకవేళ వాస్తవానికి దగ్గరగా ఉంటే ఇంటర్నేషనల్ మ్యాగజైన్‌లో ప్రచురిద్దాము.

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :-** నేను చెప్పబోయే వివరణకు మూలం శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెలియజేసిన త్రైతాకార రహస్యమునకు అందజేసిన జ్ఞానమే తప్ప, నాది కాదు. ఆయన తెలియజేసిన విషయమేమంటే "విశ్వశక్తి స్థావరంగా ఉన్న బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతము నుండి వ్యాప్తి చెందుచున్న విశ్వశక్తి తరంగాల భావాలను అనుసరించి, దాని ఆధీనములో విధులు నిర్వహిస్తున్న అనేక కోట్ల (జీవులలో) భూతము లలో మేఘము అనే భూతము ద్వారా అక్కడకు చేరుచున్న నౌకలను, విమానాలను ఆ ప్రాంతమునుండి కొన్ని లక్షల సంవత్సరాల కాలము వెచ్చించినా చేరుకోలేని సుదూర ప్రాంత గ్రహముపైకి తీసుకు వెళ్ళుచున్నది. ఎందుకు అక్కడకు చేర్చుచున్నది అనే విషయము పూర్తి రహస్యం కాని అట్లా జరుగుచున్నది మాత్రము వాస్తవము.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** భూతము అంటే దెయ్యమా? ఆ దెయ్యం పేరు మేఘమా? లేక మనకు వర్షించే మేఘము గూర్చి చెప్తున్నారా? ఒక మనిషి

పేరు రమేష్ అన్నట్లు ఆ దెయ్యం పేరు మేఘమా? అదేదో ఇప్పుడు కొందరు పెట్టుకున్న "మేఘన" అనే పేరులాంటిదా ఏంటో? మీరు చెప్తున్న విషయాలను జీర్ణించుకోలేకపోతున్నాను?

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్ గారు :-** పంచ మహాభూతాలు అనే పదము మీరు వినే వుంటారు. మరి నీరు, గాలి, నిప్పు, భూమి, ఆకాశము అనేవి దయ్యాలు అనా మీ భాము? కాదు కదా! భూతం అంటే 'భూ' యొక్క ఆధీనములో ఉండేవి అని అర్థము. ఇక్కడ 'భూ' అంటే 'స్వయంభూ' గా అర్థము చేసుకోవాలి. స్వయంగా ఉండేది, స్వయంగా జన్మించేది అని అర్థము. స్వయంగా ఎవరూ కారణం కాకుండా ఉండేది శక్తి (దేవుడు) కనుక ఆ శక్తి (దేవుని) ఆధీనములో ఉండే మనమందరము భూతములమే ఇంకా చెప్పాలంటే ఈ విశ్వంలో ఉన్నవి అన్నీ భూతములే అగును. మీరూ, నేను, అందరము అట్లాగే వర్షించే మేఘము కూడా ఒక భూతమే. కనుక విశ్వశక్తి స్థావరంగా ఉన్న విశ్వశక్తియైన (దేవుని) అనుసరణమేరకు మేఘములే ఇన్ని విమానాలను, ఇన్ని నౌకలను ఇంతమంది మనుష్యులను తీసుకువెళ్ళి ఇంకొక గ్రహంపైన వదిలి వచ్చుచున్నవి. తరువాత చెప్పబోయే విషయం వలన మీలాంటి వారికి జీర్ణముకాకపోవడమే కాకుండా వాంతి అయినా అవవచ్చు. ఎందుకంటే సత్యాన్ని గ్రహించే రిసీవర్స్ (గ్రాహకాలు) మీ తలలో లేవు కనుక. జ్వరం ఉన్న వ్యక్తి అన్నము తింటే వాంతి అయినట్లు కొన్ని అభౌతిక విషయాలు మీ తలకెక్కవు.

**డా॥ శ్రీరణధీర్ గారు :-** మేఘము ఒక భూతమో కాదో తరువాత తెలుసు కుంటాను గానీ, మేఘమే ఆ పని చేసింది అని మీ గురువుగారు చెప్పిన సిద్ధాంతము ఇది వరకు చెప్పిన సిద్ధాంతాలలాగే ఓడిపోవచ్చు కదా! వారు సిద్ధాంతాలను నిర్ధారించలేకపోవటం వలననే కదా! ఎవరూ వాటిని అంగీకరించలేదు. మరి మీరు చెప్తున్న మేఘమే దీనికి కారణం అని ఋజువు చేయగలరా? అని నేను ప్రశ్నిస్తున్నాను.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ముందు మేఘమే తీసుకు వెళ్ళింది అనే విషయానికి సాక్ష్యం వివరిస్తాను. తరువాత అవి ఎందుకు ఇంకొక గ్రహం పైకి తీసుకువెళ్ళాయో తదుపరి వివరించెదను. ఈ నిషేధిత బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతంలో జరిగిన సంఘటనలు అనేకం. కానీ అట్లా ఎందుకు జరుగుచున్నదో అనే విషయానికి ఆచూకీ, మా గురువుగారు చెప్పిన మేఘమే ఈ పని చేయుచున్నదని చెప్పుటకు ఆధారము దొరికింది 1945 వ సంవత్సరము. అమెరికా యుద్ధ విమానాల ప్రయోగంలో పాల్గొన్న కెప్టెన్ ఛార్లస్ టాయిలర్ (Charles Taylor) గారి వలననే ఆధారము దొరికింది. ఆయన అక్టోబర్ 25, 1917 లో జన్మించారు. ఆయన ఒక అనుభవము కలిగిన విమాన పైలట్ డిశంబర్ 5, 1994వ సంవత్సరములో ఫ్లైట్–19 అనే ట్రయినింగ్ విమానంలో చార్లస్ టాయిలర్ గారు, వారి వెనుక మిగతా 5 విమానాలకు (TBM Avenger Torpedo Bombers) ప్రాతినిధ్యం వహిస్తూ, (Laduerdale) లాడర్‌డేల్ నుండి అట్లాంటిక్ సముద్రంలో తూర్పునకు 141 మైళ్ళు నుండి ఉత్తరం దిక్కుకు 73 మైళ్ళ దూరము వెళ్ళి మరల వెనక్కి రావాలి అది వారి ప్రణాళిక. అయితే ఫ్లైట్ – 19లో ముందుగా చార్లస్ టాయిలర్ (Charles Taylor) గారు ముందు ప్రయాణిస్తూ ఫ్లోరిడా ప్రాంతమునుండి తిరగగానే బెర్ముడా ప్రాంతంలోకి రావటం జరిగింది. (అప్పటికి ఆ ప్రాంతం నిషేధిత ప్రాంతంగా గుర్తింపుకు రాలేదు.) ఆ విధంగా వస్తున్న తరుణంలో వెంటనే ఒక మెస్సేజ్ Charles Taylor గారు రేడియోకాల్ చేశారు. దాని సారాంశము ఏమంటే "మేము ఒక మేఘముతో కప్పబడిపోతున్నాము. మేము తెల్లటి నీటిలోనికి ప్రవేశిస్తున్నాము, మేము ఇప్పుడు ఎక్కడ ఉన్నామో అర్థము కావటం లేదు, ఇక్కడ నీరంతా చాలా ఆకుపచ్చగా ఉంది. ఏదీ సరిగ్గా ఉన్నట్లు మాకు అనిపించటం లేదు" అని అంటుండగానే సిగ్నల్ కట్ అయిపోయింది. తక్షణం ఆరు యుద్ధ విమానాలు

మరియు అందులో ఉన్న మనుష్యులుతో సహా కనిపించకుండా పోయారు. ఆయన (Charles Taylor) చార్లస్ టాయిలర్ గారు రేడియో కాల్ ఇచ్చిన మెస్సేజ్ నెట్‌లో (అంతర్జాలంలో) ఇంకా వివరంగా ఉంది. పాఠకులు ఆసక్తి ఉంటే చూడవచ్చు, ఆయన చెప్పిన మాటల రికార్డింగ్ కూడా ఉన్నట్లు విన్నాను. ఆయన చెప్పిన మాటలు యథాతథంగా ఇంగ్లీష్‌లో చెప్పిన మాటలు పైన చెప్పిన తెలుగుకు ఈ ఇంగ్లీష్ మాటలే అనువదించితిని. ఆ మాటలు వింటే ఇలా ఉన్నాయి.

"We are entering into a white cloud, nothing seems right, we don't know where we are, the water is green no white"

పై మాటలను అనుసరించి మనకేమి అర్థమవుతున్నదనగా మేఘములచే ఆవరించిబడినాము, నీరు పచ్చగా (ఆకు) ఉన్నదనే మాటలు వింటే అది మేఘముల పని అని ఆ మేఘము ఇంకొక గ్రహం పైన ఉన్న సముద్రము వద్దకు వెళ్తున్నట్లుగా ఉంది. మేఘములే ఆ పని చేశాయి అనేందుకు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు చెప్పిన మాటలకు ప్రపంచ ఆధారము దొరికినట్లే కదా! దీనికి మీరేమంటారు.

**డా॥ శ్రీపరమవీర్ :-** నిజంగా చార్లస్ టేలర్ గారు ఆ మాట అన్నారా? ఎక్కడుంది ఆ మాట అని నా సందేహం.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** మీరు నెట్‌లో గూగుల్ సెర్చ్‌లో (Charles Taylor Flight-19 Last Message) అని టైప్ చేసి సెర్చ్ చేస్తే ఇంకా వివరము గలదు.

**డా॥ శ్రీ నవనీత్ గారు :-** అయితే ఏ నౌకలు, విమానాలు ఆ నిషేధిత ప్రాంతలో, అట్లాంటిక్ సముద్రములో, అడుగుభాగాన లేవంటారా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అదేంటి సార్! మీరు మరల మొదటికే


Charles Taylor was the flight leader of Flight 19

వచ్చారు. లేవనే కదా! నేను చెప్తున్నది. ఉంటే ఎన్నో నౌకలు, ఎన్నో విమానాలు మునిగాయి అనుకుంటే ఈ పాటికి ఒక్క శకలమైనా దొరకాలి కదా! Wreck Charing Message Board వారు ఎవ్వరూ ఏ శకలాన్ని కనుగొన లేదు. ఒక్క ఇంధనపు చుక్కైనా మచ్చుకు దొరకలేదు, ఏమీ లేదు. ఒక వ్యక్తి నీటిలో పడి చనిపోతే శవము ఒడ్డుకు వచ్చేసిందే, మరి అందరు మనుషులు చనిపోతే ఒక్క శవమైనా పోనీ ఆ శవముకున్న వారి గుడ్డలైన (బట్టలైనా) దొరికాయా! అని ప్రశ్నిస్తున్నాను. ఏమీ లేదు మొన్నటకు మొన్న అమెరికాలో సముద్రంలో ఆయిల్‌ట్యాంకర్ లీకైతే, ఒబామాగారి ప్రభుత్వము అంతా కదిలింది. ఆ విషయము ప్రపంచమంతా తెలిసిపోయింది. ఆ ఇంధనము లీక్‌ను ఎట్లాగో బాగు చేశారు. అట్లాంటిది ఊరంత పెద్దగా ఉండే నౌకలు, ఆ నౌకలలో నిల్వ ఉంచిన ఇంధనం ఒక చుక్కైనా తెలియలేదంటే ఆశ్చర్యం కాదా! చిన్న పడవలాంటిది సముద్రములో ఉంటేనే ఒడ్డుకు చేరిపోతుంటాయి. చనిపోయిన తిమింగళాలు సైతము ఒడ్డుకు కొట్టుకొస్తుంటే, ఇందరు చనిపోతే ఒక్క శవమైనా మీరు కనుగొన లేకపోవటం శోచనీయము. ఒకవేళ నౌకలు, విమానాలు, మనుషులు అక్కడ ఉంటే మీ రాడార్, సోనార్ పరికరాలకు అడ్డు తగిలి ఎంత లోతులో అవి ఉన్నాయా తెలిసి పోవాలి కదా! మరి ఆ ప్రాంతము ఎంత లోతుందో (Fathoms) ఫాతమ్స్‌లో లెక్క తెలుస్తున్నది గానీ అక్కడ ఏమీ లేవని మాత్రమే సమాధానము ఆ పరికరాలు చెప్తున్నవి. దానికి మీ సమాధానము ఏమిటి? వీటిని పరిశీలిస్తే మనకు అర్థమయ్యేది ఏమంటే నిషేధిత అట్లాంటిక్ సముద్ర ప్రాంతంలో కనిపించకుండా పోయిన నౌకలు, విమానాలు సముద్ర అడుగు

భాగములో లేవు అనే విషయము నిర్ధారణ అగుచున్నది. ఇప్పుడు ఆ విశ్వశక్తి స్థావరమైన త్రిభుజాకారమే, మేఘములను ఆదేశించి ఆ పనిని చేసినట్లు ఆధారము చార్లస్ టాయిలర్ గారు అతని చివరి సందేశంలో అందినట్లుగా ఉన్నది కదా! దానికి మీరేమంటారు?

**డా॥ శ్రీరణధీర్ గారు :-** మీరు చెప్పినట్లు మేఘములే భావములు వ్యక్తం చేసే భూతములైతే, మేమే ఈ పనిని చేస్తున్నాము అని చెప్పేటట్లు ఏదైనా సంఘటనను సృష్ఠించి చూపించవచ్చు కదా! అప్పుడు సత్య ప్రకటన చేస్తున్న మీవంటి వారికి బలం చేకూరును కదా! అప్పుడు మీరు చెప్పే మాటలు మాలాంటివారు కూడా విశ్వసిస్తారు కదా! మరి అటువంటి పనులేవీ మేఘములుగానీ, మీరు అంటున్న విశ్వశక్తి స్థావరంగానీ ఎందుకు చేయటం లేదో చిత్తగించగలరా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :-** 'ఉత్సాహం కూడా ఒక అంటువ్యాధిలాంటిదే" అని ఒక మహానుభావుడు అన్నారు. మీకు అటువంటి ఉత్సాహం వచ్చినందుకు నాకు ఆనందంగా ఉంది. మీవంటివారు ప్రశ్నిస్తారనే, మీ ప్రశ్నలకంటే ముందే జవాబు ఒక సంఘటన ద్వారా ఆ విశ్వశక్తి అనుసరణ మేఘములు అందించాయి. దానిని మీకు వివరించెదను దానిని మీరు విని చిత్తగించండి.

**శ్రీ ఆదిత్య గారు :-** జ్ఞానప్రదీప్‌గారు చాలా ఆధారాలతో వచ్చినట్లున్నారు. ఏంటి ఫోటోస్ కూడా సేకరించారా! వాటిని ప్రేక్షకులకు చూపిస్తారా ఎందుకంటే 'చెప్పేమాటకంటే చూపే దృశ్యానికే బలం ఎక్కువ" కనుక.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఆధారాలు ముందే ఉన్నాయి కనుకనే వాటిని సేకరించుటకు నాకు అవకాశము కలిగింది. వీటికి సంబంధించిన ఫోటోస్‌ను కార్యక్రమములో చివరిలో మీకు చూపిస్తాను. ఇప్పుడు నేను చెప్పబోయే సంఘటన 1970 డిసెంబర్ 4వ తేదీన అట్లాంటిక్ సముద్రంలో

బెర్ముడా ప్రాంతములో జరిగింది. ఇప్పుడు నేను ఆ సంఘటనకు కారకుడైన ఫ్లోరిడా (అమెరికా) ప్రాంతానికి చెందిన పైలట్ (Bruce Grenon) బ్రూస్ గ్రెనాన్ గారి స్వీయ అనుభవము ఆ సంఘటనల పరంపర ఆయన మాటల్లోనే విందాము.

"నేను అనగా (Bruce Grenon) బ్రూస్ గ్రెనాన్ అనుభవశాలినైన విమాన పైలట్‌ను నేను డిసెంబర్ 4వ తేది 1970వ సంవత్సరంలో మా నాన్నగారు, మరియు నా స్నేహితుడు (Chuck Lafeyette) మా ఫ్లైట్‌లో మియామీ దీవులవైపు ప్రయాణిస్తున్నాము. ఇంతలో మేము చాలా భయంకరమైన, పెద్దదైన ఒక మేఘము దీర్ఘవృత్తాకార ఆకారంలో హఠాత్తుగా కనిపించింది. ఆ మేఘము సముద్రమునకు 500 అడుగులు ఎత్తులో ఉన్నట్లుగా నా అంచనా. చూస్తుండగానే మేము లాగబడినట్లు ఆ మేఘము లోకి ప్రవేశించాము. చూస్తుండగానే ఆ మేఘము దట్టముగా నల్లని రంగులోకి మారిపోయింది. అది నీరు గల్గిన మేఘమే అయినప్పటికీ వర్షం మాత్రము పడటం లేదు. మా నుండి 4 లేదా 5 మైళ్ళ దూరములో ఎక్కడా మెరుపులుగానీ ఉరుములుగానీ కానరావడం లేదు. అయితే అసాధారణమైన ఒక మెరుపు లాంటి కాంతి మాత్రము మేమున్న ప్రాంతమంతా ఆవహించి ఉన్నది. ఆ కాంతిలోకి మేము చొచ్చుకు పోతుంటే ఆ కాంతి తీవ్రత పెరిగిపోతున్నది. అందువలన మేము 135 డిగ్రీల కోణంలో ఎడమవైపు తిరిగాము. అది మేము దక్షిణ దిశగా వచ్చామన్న మాట. మేము అప్పటికే 90 మైళ్ళు మియామి ప్రాంత వెలుపలకు వచ్చేశాము. కేవలము అంతదూరాన్ని 3 నిమిషములలో ఆ దూరమును ఎట్లు ప్రయాణించామో తెలియడం లేదు. మునుపే మియామి ఫ్లయిట్ సర్వీస్ వారు (Vhf) రేడియో సిగ్నల్స్ ద్వారా వాతావరణం అంతా బాగానే ఉందని సమాచారము అందించారు. మేము ఆ సమయంలో ఆ మేఘము

నుండి బయట పడేందుకు మా విమానాన్ని 1000 Feet/Minute మీదకు తీసుకు వెళ్తుంటే అంతే వేగంతో ఆ మేఘము మమ్మల్ని వెంబడించింది. మేము దీనిని చూస్తుంటే చాలా భయము వేసింది. చివరిగా 11,500 అడుగుల ఎత్తు చేరుకున్నాము. అప్పుడు హఠాత్తుగా మేఘము మమ్మల్ని వదిలిందో, మేమే ఆ మేఘము నుండి బయటడ్డామోగానీ హఠాత్తుగా ప్రశాంతమైన ఆకాశం దర్శనమిచ్చింది. తరువాత పైన చెప్పినట్లుగా 135 డిగ్రీల కోణంలో ఎడమవైపు తిరిగినప్పుడు 'యు' ఆకారంలో నుండి మేము బయటపడ్డాము. అప్పటికి 230 miles/hour Speed గా మా విమానం ప్రయాణించినట్లు నా అంచనా. ఇదోదీ నాకర్థము కాలేదు. అక్కడ మియామి వాతావరణ కేంద్రమునకు సమాచారము అడిగి, ఇట్లా జరిగింది అని చెప్పి, మీ రాడార్ సుమారు 11,500 అడుగుల ఎత్తులో ఏ విమానం ఉన్నట్లు కనుగొనలేదా? అని వాకబు చేస్తే అటువంటి సమాచారము ఏదీ వారి రాడార్స్ ఇవ్వలేదని వారు సమాధానము ఇచ్చారు. ఇప్పటికీ దాని యదార్థత నాకు అర్థము కాలేదు.

ఇదండీ Bruce Gernon గారి స్వయం అనుభవము. ఇప్పుడు చెప్పండి మేఘములు ఏదో సమాచారము అందించుటకు చేసిన ప్రయత్నంలా లేదా అని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను. అది జరిగిన కొన్నాళ్ళకు శ్రీ Bruce Gernon (బ్రూస్ గెర్‌నాన్‌గారు) అతనికున్న జ్ఞానపరిధిలో (The Fog) (ది ఫాగ్) అని పేరు పెట్టి ఒక పుస్తకాన్ని వ్రాశారు. ఆ పుస్తకములో ఆయన అనుభవాన్ని వివరించినా, మేఘములు ఎందుకు అట్లా ప్రవర్తించాయి అనేది ఆయనకీ తెలియదు. కనుక తెలిసిన మేరకు కొంత కారణాలు వివరించినా, ఆ భయం మాత్రము ఆయనకు ఎప్పుడూ వెంటాడుతునే ఉంది. నేనిప్పుడు సేకరించిన సమాచారం ఆ గ్రంథములోనిదే The Fog అనే గ్రంథము 66 పేజీల గల ఒక పుస్తకం. అందులో ఉన్న ఆంగ్ల సమాచారానికి నా తెలుగు అనువాదం "ఆంగ్ల సమాచారాన్ని ఆ గ్రంథములో ఉన్న సమాచారాన్ని

ప్రేక్షకులకు సౌలభ్యం కొరకు పై సమాచారాన్ని Bruce Gernon చెప్పిన మాటలు యధాతథంగా చదువుచున్నాను వినండి.

I Bruce Gernon and my Dad had been flying our own plane in Bahamas since 1967 and had made atleast a dozen flights to and fro from Andros island. Every thing seemed to be Normal on that fateful day December4, 1970. Just after 3 pm when my Dad and I and Chucklafeyette (My friend) lifted off the runway at Andros town airport in a brand new beech craft Bonanza A36.

I was shortly after take off, when I noticed an elliptical cloud directly infornt of us about a mile away, hovering only about 500 feet above the ocean. It was a typical lenticular cloud. But I had never seen one that low. How the lenticular cloud appeared from Gernons vintage point. Miami flight service reported over the VHF radio that the weather was good. so we continued, But the lenticular cloud changed into a huge cumulus cloud. We were climbing at 1000 feet/minute and the cloud seemed to be building up at the same rate.

Unexpectedly, it caught up and engulfed the Bonanza, upon entering the cloud, we witnessed an uncanny spectacle, it became dark and black with out rain and visibility was about 4 or 5 miles. There were no lightening bolts. So we made at 135 degree turn to left. There was an extraordinary bright flashes that would illuminate the entire surrounding area. After over left turn headed due south out of the cloud 13 miles later, I noticed a large U shaped Opening on western side of cloud with 230 miles / hour.

I contacted Miami and they told that their RADAR controller unabel to identify us anywhere in that area.

ఇప్పుడు చెప్పండి యదార్థ సంఘటనను కాదనలగమా? శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు తెలియజేసిన సమాచారానికి ఇది రెండవ ఆధారము కాదంటారా? బహుశా Bruce Gernon గార్కి మేఘము ఒక భూతమై ఇదంతా విశ్వశక్తి స్థావరమైన శక్తినుండి అందిన

సంకేతాల ద్వారా జరిగినవని ఆయనకు తెలియకపోవచ్చు కానీ మేఘములు తనని వెంబడించిన తీరు ఆయనకు అర్థము కాకపోయినా, మేఘములు భూతములు ఆ విషయము ఇప్పుడు మనకు తెలిసిన తరువాత ఎందుకు వెంబడించాయో మనకి తెలిసిపోయింది కదా! ఇప్పుడు అర్థమయిందా మనకు తెలియని విషయాలు ఎన్ని ఉన్నాయో అందుకే ఒక మహా నటుడు ఒక చలన చిత్రములో చెప్పాడు “మనకి తెలిసినది గోరంత తెలియనిది కొండంత” అని.

**డా॥ శ్రీ డిబిరి గారు :-** పైలట్ బ్రూస్ గెర్నాన్ గారిని మేఘములు వేరే గ్రహమునకు ఎందుకు తీసుకువెళ్ళలేదు? ఇంతకమునుపు ఎందరో కనిపించ లేదు ఎందుకంటే, వారిని మేఘములే తీసుకువెళ్ళాయి అనుటలో ఈ సంఘటన వలన సందిగ్ధత వస్తున్నది. దీనికి మీరేమంటారు?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :-** మేఘములు మనలాగే భూతములని శ్రీ స్వామివారు చెప్పినట్లు మనము అంగీకరించి, అర్థము చేసుకున్నట్లయితే మేఘములే ఈ పనిని చేస్తాయి అని చెప్పే శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారి రచనలు వాస్తవమే అగును అని భవిషత్తు గూర్చి తెలిసిన మేఘము తన పని ఇట్లా ఉంటుంది అని తెలియాలంటే ఆ సంఘటనలో ఇరుక్కుని వేరే గ్రహము పైకి చేరకుండా ఉండటం వలనే కదా! మేఘముల పనితీరు తెలుస్తుంది అనే ఉద్దేశ్యముతో బ్రూస్ గెర్నాన్ అనే పైలట్‌ను తిరిగి భూమిపై అసాధారణ పరిస్థితిలో విడిచిపెట్టాయి. తద్వారా శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన **“మేఘము ఒక భూతము”** అనేది సమాజానికి అర్థమవుతుంది కదా! ఇప్పుడు చెప్పినదంతా వాస్తవమేనా అంటే ఇంటర్ నెట్‌లో కూడా The Fog by Bruce Gernon పుస్తకాన్ని తెప్పించుకుని చదవండి. దాని వెల 180 రూపాయలు మాత్రమే.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** బెర్ముడా ట్రయాంగిల్ వద్ద కనిపించకుండా

పోయిన నౌకలు, విమానాలు వేరే గ్రహము పైకి మేఘములు తీసుకు వెళ్ళాయి అంటున్నారు. మరి అన్ని వేలమంది మనుష్యులు బ్రతికి ఉన్నట్లేనా లేదా? అసలు మేఘములు వారిని తీసుకువెళ్ళిన తదుపరి ఏమి జరిగిందో మీ గురువులు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఏమైనా వివరించారా!

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌ గారు :-** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చాలా కొరుకుడు పడని ప్రశ్నలకు జవాబులు ఆయన రచనల ద్వారా అందించారు. అదేమిటి ఒక స్వామీజీ అయి ఉండి సైన్స్‌ కోణాన్ని ఎలా విశధీకరించగలరని అని అనుకోవటం చాలా పొరపాటు. చెప్పేవారు ఎవరైతేనేమి సత్యము తెలుస్తున్నదా లేదా అనేదే విజ్ఞులు చూడాలి తప్ప, సైన్స్‌ కోణంలో జరిగే పరిశోధనలు టక్‌ టై, సూట్‌ వేసుకున్న వారే కనిపెట్టాలి, వారే చెప్పాలి అంటే అటువంటివారే చెప్పాలని కాంట్రాక్ట్‌ కుదుర్చినట్లుగా ఉంటుంది. వారే కనిపెట్టాలని వారిని అందరము లీజుకు తీసుకున్నామా? స్వామీజీ అంటే కాషాయ గుడ్డలు కట్టుకుని తిరిగే వారిగా భావించడం అలవాటు అయిన మనకు అటువంటి వారు చేప్తే హేళనగా ఉంటుంది కొందరికి, “సన్యాసం అనేది పుచ్చుకుంటే వచ్చేది కాదు, మనసు విచ్చుకుంటే వచ్చేది” అని ఒక రచయిత అన్నాడు. కనుక కాషాయం కట్టుకున్నవారే సన్యాసి కాడు. అహం లేకుండా పని చేసేవాడు ప్రతీవాడూ సన్యాసే అదే విషయాన్ని భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పాడు.

**డా॥ శ్రీ రణధీర్‌ గారు :-** మీరు అసలు విషయం చెప్పకుండా మమ్మల్ని సందిగ్ధంలో పెడుచున్నారు. ఇంతకీ నౌకలు, విమానాలు, మనుష్యులు ఏమయ్యారో తొందరగా చెప్పండి.

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :-** తప్పకుండా చెప్పగలను. శ్రీ స్వామివారు రచించిన **“త్రైతాకార రహస్యము”** అనే గ్రంథములో ఏమి చెప్పారో దానినే

ఆయన మాటలనే చెప్తున్నాను వినండి. అయితే కొంత సంక్షిప్తంగా ఆయన మాటలను వ్రాస్తున్నాను. వివరము కొరకు శ్రీ స్వామివారు రచించిన **"త్రైతాకార రహస్యము"** గ్రంథము చదవలసిందే. "అమెరికాకు ప్రక్కకున్న అట్లాంటిక్ సముద్రములో గల బెర్ముడా ట్రయాంగిల్‌లో గడిచిపోయిన రెండు మూడు వందల సంవత్సరములనుండి అప్పుడొకటి అప్పుడొకటి లెక్కలేనన్ని నౌకలు, విమానములు కనిపించకుండా పోయాయి. అక్కడికి పోయినవి తిరిగి రాలేదని కొందరికి తెలుసు, కానీ అవి ఏమయిపోయాయని మాత్రము ఎవరికీ తెలియదు. అవి సముద్రములో మునిగిపోయాయా? పేలి పోయాయా? అను ప్రశ్నలకు ఏ జవాబునూ ఎవరూ చెప్పలేరు. జవాబు చెప్పుటకు ఏ ఆధారము లేదు. అయితే అక్కడ ఏమి జరిగిందని నన్ను ప్రశ్నిస్తే, పెద్ద చదువులు చదివిన మేధావులకు, సైన్స్‌ను క్షుణ్ణముగా పరిశీలించిన శాస్త్రవేత్తలకు తెలియని విషయము నేనెలా చెప్పగలను? అని సులభముగా తప్పించుకోవచ్చును. అయితే నేనలా తప్పుకోను. ఇప్పుడు ఒక సంఘటనను తీసుకుని వివరించెదను. 1938వ సంవత్సరము, మార్చి నెలలో 426 అడుగుల పొడవున్న భారీ నౌక 39 మంది సిబ్బందితో 5500 టన్నుల బరువుగల సరుకుతో బ్రిటన్ నుండి అమెరికాకు వస్తూ, కేవలము రెండు నిమిషములలో తెలియకుండా పోయింది. ఈ భారీ నౌక వాస్తవముగా బెర్ముడా ట్రయాంగిల్ వద్దనే పోయింది. 1980 నుండి ఆ ప్రాంతములో పోతున్నట్లు నిర్ధారించినా, 1938లో పోయిన బ్రిటన్ నౌక కూడా అక్కడే పోయిందని చెప్పుచున్నాము. అక్కడ నౌకలు, విమానాలు ఎలా పోవుచున్నావో అర్థమగుటకు 5500 టన్నుల సరుకుతో పోవు 1938 వ సంవత్సరములో జరిగిన సంఘటన తీసుకుని చూస్తాము. ఆ నౌక విషయము తెలిస్తే మిగతా వాటి విషయమును కూడా అర్థము చేసుకోవచ్చును.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** అంటే బ్రిటన్ నౌక ఏమయిందో చెప్తారన్నమాట సరే! తొందరగా చెప్పండి.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :- (యోగీశ్వరులు చెప్పినది)** "బ్రిటన్ నుండి అమెరికాలోని ఫ్లోరిడాకు బయలు దేరిన భారీ నౌక బెర్ముడా ట్రయాంగిల్‌లోకి పొరపాటుగా రావటం జరిగింది. అక్కడ ప్రమాదముంటుందని వారికి ఏమాత్రము తెలియదు. ఆ దినము సముద్రంమీద ఆ నౌకకు ఒక మేఘము అడ్డము వచ్చింది. ఆ నౌక మేఘము లోనికి దూరి వస్తున్నది. నౌకలోని సిబ్బందికిగానీ, నౌకకుగానీ ఏమీ జరుగలేదు కానీ ఆ నౌక కనిపించకుండా పోయింది. ఏ రాడార్‌కు తెలియకుండా పోయింది అందరికీ తెలియని ఆ మేఘపు క్రియ మీకెలా తెలిసింది? మీరు మతి ఉండే మాట్లాడుచున్నారా? అనే ప్రశ్న రాగలదు. అందరూ ఇక్కడ సందిగ్ధములో పడతారని నాకు తెలుసు. అయినా జరిగిన విషయము నాకు బాగా తెలిసి చెప్పుచున్నాను. జరిగిన విషయము మీకు తెలియదు, కావున మీరలా అనుకొనుచున్నారు. అక్కడ ఏమి జరిగిందో క్షణక్షణము గమనిస్తే ఈ విధముగా ఉన్నది. ఆ భారీ నౌకను నడుపుచున్న కెప్టెన్ పార్‌స్లో మరియు అతని సహాయకులు పొగమంచువలెనున్న మేఘము లోనికి నౌకను యథాతథముగా నడిపారు. మేఘములోనికి దూరిన నౌక కొద్దిసేపటికే అనగా దాదాపు 10-15 నిమిషములకు బయటకు వచ్చింది. బయటకు వచ్చిన నౌకలోని కెప్టెన్ పారిస్లో నౌకను సాధారణముగా నడుపుచూ దిక్సూచివైపు చూచాడు. అప్పుడు దిక్సూచి తాము ప్రయాణిస్తున్నది ఫలానా దిక్కని చూపకుండా ఇష్టమొచ్చినట్లు అన్ని దిక్కులను చూపడం మొదలు పెట్టింది. అది పనిచేయటం లేదని ఇంకొక దానిని చూచాడు అది కూడా పనిచేయడం లేదని తెలిసిపోయింది. వేగమును తెల్పు మీటరు కూడా పనిచేయటం మానేసింది. అప్పుడు తాము ప్రయాణిస్తున్నది అట్లాంటిక్ సముద్రమేనా

అని అనుమానము వచ్చింది. అప్పటి కమ్యూనికేషన్ అయిన టెలిగ్రాఫ్ ద్వారా మెసేజ్ భూమిమీదనున్న పోర్టుకు పంపగా, ఆ మెసేజ్‌కు ఎవరూ స్పందించలేదు. అప్పుడు వారంతా కొంత అయోమయ స్థితికి చేరుకున్నా, నౌక ప్రయాణము సాగుచున్నది కదా! అని ధైర్యముగా ఉన్నారు. వారికి సూర్యరశ్మి లేకుండా ఆకాశము తుఫాన్ సమయములో ఉన్నట్లు మేఘములుండెను. అప్పటికే భూమిమీద రాడార్‌కు తమ నౌక తెలియకుండా పోయిందని నౌకలోని వారికి తెలియదు. అలా వారు ప్రణిస్తున్న కొన్ని గంటలకే సముద్ర తీరం కనిపించింది. కెప్టెన్ పార్‌స్లోకు అది ఏ ప్రాంతమో, ఏ తీరమో అర్థము కాలేదు. ఆ తీరములో షిప్‌పోర్టు కూడా లేదని తెలిసింది. తీరమునకు అరకిలోమీటరు దూరంలోనే నౌకను ఆపిన కెప్టెన్, తమవద్ద ఉన్న చిన్న బోట్లను సముద్రములోనికి దింపి ఒడ్డుకు అందరూ చేరుకున్నారు. ఒడ్డుకు చేరుకున్న తరువాత అది అమెరికా భూభాగమే కాదని అర్థము చేసుకోగలిగారు. అక్కడ కనుచూపు మేరలో ఎవరూ కనిపించలేదు. అంతేకాక ఆ ప్రాంతములో ఎక్కడా చిన్న చెట్టు కూడా కనిపించలేదు. వారున్న ప్రాంతమంతా ఒక రకమైన రాత్రి ప్రాంతముగా కనిపించింది. అంతలో ఆ వాతావరణము వారికి సరిపోనట్లు తోచింది. అక్కడ దిగిన పది, పదిహేను నిమిషములలోపు వారికి నిద్రమత్తు రావడం వలన, ఆహారము తిన్నట్లుండడము, ఒక్కసారి ఒక్కొక్కరు తాము కూర్చున్న చోటనే నిద్రలోనికి పోవటం జరిగింది. అక్కడ వారు విషయము వారి మనస్సు పని చేసినంతవరకు మాకు తెలిసింది. వారి మనస్సు నిద్రలోనికి పోయిన వెంటనే అక్కడ విషయము మాకు తెలియకుండా పోయినది. వారు మెలకువగా ఉన్నంతసేపు, వారి మనస్సు ఎరుకగా ఉన్నంతసేపు వారి మనసు ఒక అద్దములో చూచినట్లు తెలిసింది. తర్వాత ఏమి జరిగిందో ఊహతో చెప్పవలసిందేగానీ, ప్రత్యక్షముగా తెలిసి చెప్పుటకు వీలులేదు. తర్వాత నిద్రనుండి వారి మనస్సు, జ్ఞాపకము (మెలకువ) లోనికి రాలేదు."

**డా॥ శ్రీమతి తరంగణీ గారు :–** ఈ విషయం వాస్తవము కాదు అనుటకు ఎవరికీ అవకాశము లేదు. ఎందుకనగా! ఆధునికంగా కనుగొనబడిన, పరిశోధనలో భాగంగా టెలిపతి, (దూరశ్రవణం, దూరదృష్ఠి) క్లయర్ వాయిన్స్ దూరంగా ఉన్నవాటిని యథాతథంగా చెప్పటం (అనగా దివ్యదృష్ఠి), ప్రీ కాగ్నిషన్ (ముందు జరుగబోయే విషయాలను విశదీకరించగలగడం), టెలీపోర్టేషన్ (Teleportation) ఒక వస్తువును ఎవరికీ తెలియకుండా తన మనః సంకేతాల ద్వారా మార్చివేయటం, Auto writing తనకు తెలియకుండానే ఎవరో ఆహహించి వారిచే వ్రాయించటంలాంటి విద్యలన్నీ ఎందరో పరీక్షలు చేసి వాస్తవమే అని ఎందరో శాస్త్రవేత్తలు అంగీకరించారు. వీటన్నింటి మీద నాకు పెద్ద నమ్మకము ఉండేది కాదుగానీ పెద్ద డాక్టర్ మరియు సైక్రియాట్రిస్ట్ అయిన డా॥బి.వి పట్టాభిరామ్ గారు రచించిన "అద్భుత ప్రపంచం అతీంద్రియ శక్తులు" అనే పుస్తకము చదివాను కనుక పై విషయం నేను నమ్ముచున్నాను.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :–** మీరు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన విషయాల్ని అంగీకరించేందుకు మీరు చదివిన గ్రంథము ఆధారము అయినందుకు అభినందనీయము. మీరు శ్రీ స్వామివారు వ్రాసిన 80 గ్రంథములు చదివినచో పైన చెప్పిన విద్యలకంటే పెద్ద విద్య అయిన బ్రహ్మ విద్యా శాస్త్రమంటే కూడా తెలియును. తద్వారా ఆయనెవరో మీకు తెలుస్తుంది. తప్పక మీకు ఆ శ్రద్ధ కలగాలని ఆశిస్తున్నాను. నేను కూడా బి.వి పట్టాభిరామ్ గారు వ్రాసిన ఆ పుస్తకాన్ని చదివి చాలా సంతోషించాను, సైన్స్‌లో మరో కోణాన్ని ఆయన పరిశోధించి చూపినందుకు తప్పకుండా అందరూ చదవాల్సిన పుస్తకమే అది.

**శ్రీ ఆదిత్యగారు :–** మంచి ఇంట్రస్ట్‌గా ఉన్న అంశాన్ని సరిగ్గా ఆపేశారు. ఇంతకీ 39 సిబ్బంది, నౌకలో ఉన్నవారు ఏమయ్యారు? తరువాత మన

చార్లస్‌టేలర్ గారు ఏమయ్యారు? అసలు ఈ వాస్తవాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని అనిపిస్తున్నది సరే చెప్పండి. జ్ఞానప్రదీప్‌గారు, తరువాత ఏమి జరిగినట్లు శ్రీ స్వామివారు ఏమి చెప్పారో చదవండి.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :–** తప్పకుండా ప్రస్తుత విషయములోకి వచ్చేస్తాను. 1938 తర్వాత 1947 డిసెంబర్ 5వ తేదీన ఆరు అమెరికా యుద్ధ విమానాలు మాయమైన విషయమును తీసుకుని శ్రీ స్వామివారు ఏమి చెప్పారో తెలుసుకుందాము.

"అమెరికాలో మిలటరీలోని ఒక భాగమైన ఎయిర్‌ఫోర్స్ (వాయు సేన)నకు సంబంధించిన ట్రైనింగ్, ఐదు విమానాలకు ట్రైనింగ్‌లో భాగముగా ఒక టార్గేట్ పెట్టి, దాని మీద బాంబులు కురిపించి రావటం అనేది వారి ప్రణాళిక అమెరికా యుద్ధ విమానాలు ఆ ట్రయాంగిల్ మీదకు పోవటం జరిగింది. మొదట పోయిన పైలట్ చార్లస్ టేలర్ Charles Taylor గారు విమానము ద్వారా ట్రయాంగిల్ ఆకారమున్న సముద్రము మీదకు పోయినప్పుడు తాను ఎంత స్పీడుగా పోతున్నాననిగానీ, భూమికి ఎంత దూరంలో ఉన్నాననిగానీ, ఏ దిశలో పోతున్నానని గానీ తెలియకుండా పోయింది. ఏ పరికరాలు పని చేయటంలేదు, లైట్లు వాటింతటవే వెలిగాయి. ఆ సమయములో ఆయన రేడియో మెసేజ్ పంపినట్లుగా అంతర్జాలంలో ఉన్న సమాచారము ప్రకారము చార్లస్ టేలర్ మాటలు ముందే మనము చర్చించుకున్నాము. మేఘములోనికి పోయిన విమానం మరల బయటకు రావటం వరకూ పైలట్ చార్లస్ టేలర్ గారు పూర్తి ఎరుకలోనే ఉన్నారు. అయితే తన విమానము అప్పటికే భూ భాగము మీద ల్యాండ్ అయివున్నట్లు పైలట్ చార్లస్ టేలర్‌కు తెలిసింది. ఇదంతా ఎట్లు జరిగిందో ఆయనకు ఏమీ అర్థము కాలేదు. తన వెనుక బయలు దేరవలసిన విమానములు ఐదు కూడా తనకు కొంత దూరములో నిలబడి ఉన్నాయి. అంతలోనే

తాను ఏమీ ఆలోచించే పరిస్థితిలో లేకుండా నిద్రలోనికి పోయాడు. ఇదంతా ఎవరూ నమ్మలేని కథలాగా ఉంది. అంతేగాక దీనినంతటినీ కల్పిత కథ అనే అవకాశము కూడా ఉన్నది. పరిశోధనా బుద్ధితో చూస్తే కొంతకు కొంత అర్థము కాగలదు. అలా ఎప్పుడో జరిగిపోయిన విషయమును ఆ కాలములో వారి మనస్సులో ఉన్న దానిని, మా మనస్సు ద్వారా తెలుసుకోవటం చాలా కష్టం. ఒక మనిషి తన మనస్సును ఏకాగ్రత పరిచి, మనస్సులో ఏమీ లేకుండా లేకుండా ఖాళీగా ఉన్నప్పుడు, ముందు జరిగిపోయిన విషయమును వారి మనస్సులో ఉన్న రికార్డు ద్వారా గ్రహించవచ్చును. దానికి ధృఢ సంకల్పం కావాలి. ఈ విషయం బ్రహ్మయోగము సాధించిన వారు మాత్రమే దృఢమైన సంకల్ప బలంతో వెనుకటి విషయములను తెలియవచ్చును."

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** పైన చెప్పిన మాటలన్నీ శ్రీ స్వామివారు చెప్పిన యదార్థ వచనాలు. సరే బాగుంది కాని తరువాత ఏమయిందో, అసలు ఎందుకు ఇట్లా మేఘములు చేస్తున్నాయో ఆయన వివరించారా?

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** అవును వివరించారు. కానీ ఇక చెప్పబోయే విషయాలను ఆయన ఊహించి చెప్తున్నవి. ఎందుకనగా! నౌకనుండి పోయిన కెప్టెన్ పార్‌స్లో అతని అనుచరులుగానీ, ఇక్కడ చార్లస్ టేలర్ ఆయన అనుచరులుగానీ క్రొత్త ప్రాంతమునకు చేరుకున్న పిదప వారు నిద్రలోకి జారుకున్నారు. కనుక ఇక్కడ స్వామివారు ఏమి చెప్తున్నారంటే, ఆయన ఇప్పుడు చెప్పబోయే విషయాలు కొన్ని సత్యము కావచ్చును, కొన్ని అసత్యములు కావచ్చును అని చెప్తూ ఈ క్రింది విషయములను ఆయన మాటల్లోనే...

"బెర్ముడా ట్రయాంగిల్ ప్రాంతములోనికి పోవాలంటే దైవజ్ఞానము అవసరము. ఆ నౌకలో ఉన్న కెప్టెన్ పార్‌స్లో గానీ, మిగతా సిబ్బందికి గానీ

ఏమాత్రము దైవజ్ఞానము లేదు. ఆ ప్రాంతములోనికి పోయిన వారు దేవుని మీద విశ్వాసము లేని అజ్ఞానులు శక్తిగల ఆ ప్రాంతములోని ప్రవేశిస్తే ఆ శక్తి ఆగ్రహమునకు గురికాక తప్పదు. ఆ విధముగా ఆ రోజు ఆ నౌక ఎన్నో కోట్ల మైళ్ళ దూరములోనున్న ఒక గ్రహము మీదకు తీసుకుపోయింది. ఆ గ్రహము ఈ సూర్య కుటుంబములోనిదే కాదు. ఆ గ్రహము మీద కూడా సముద్రమున్నది. అందువలన ఆ మేఘము ఆ నౌకను ఆ గ్రహము యొక్క సముద్రము మీద వదిలింది. తరువాత నిద్రమత్తు ఆ మేఘమే కల్గించి, నిద్రపోవునట్లు చేసినది. వారు ఒక గంటసేపు నిద్రపోయారు. ఆ గంట నిద్రకాలములో వారి మనస్సుకున్న జ్ఞాపకములన్నీ డిలీట్ అయిపోయినట్లు తొలగిపోయాయి. వారు భూలోక వాసులైన విషయము కూడా తెలియదు. ఆ గ్రహము మీద భూమిమీద ఉన్నట్లే మనుషులే ఉన్నారు. ఆ మనుషులందరూ మంచి దైవజ్ఞానము కలవారు. అటువంటి జ్ఞానులలో భూగోళమునుండి పోయిన వారు కలిసిపోయారు. తదుపరి వారు జ్ఞానులుగా మారిపోయారు. భూగోళమునుండి తప్పిపోవడము నౌకలోని వారందరికీ ఒక విధముగా శిక్షయే అయినా, చివరకు వారు జ్ఞానులుగా మారిపోవటం మంచిదే కదా! ఈ విధముగా ఒక నౌక వెనుక కథ ఇంత ఉంది. ఇంత జరుగుటకు కారణము అట్లాంటిక్ సముద్రములో త్రైతాకార ప్రాంతమేనని చెప్పవచ్చును.

**డా॥ శ్రీ డిబిరిగారు :-** మరి మన విమానపు పైలట్ Flight-19 కెప్టెన్ Charles Taylor వారి అనుచరుల పరిస్థితి ఏమిటి? వారూ బహుశా ఆ గ్రహంపైనే ఉన్నారా ఏమిటి?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** సరిగ్గా ఊహించారు. బ్రిటిష్‌నౌకవారు, అమెరికా విమానము వారు ఒకే గ్రహము మీద దింపబడినారని భూమండల ములో అమెరికా వారికి గానీ, బ్రిటిష్ వారికిగానీ తెలియదు.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** తెలిస్తే మరి ఇంకేం కొంపలు మునిగి పోవూ! మరి మీరు ఈ విషయం వారికి చెప్పేస్తే నమ్ముతారంటారా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :-** నమ్మడం, నమ్మకపోవటం వారివారి బుద్ధిని అనుసరించి ఉంటుంది. చురుకుగా ఉన్న బుద్ధిగలవారు, విమర్శించక, నిజమా, కాదా అని తర్కముగా ఆలోచిస్తే పై విషయములన్ని వాస్తవమే అని తేలును. అయినా ఆ విషయములు ప్రపంచానికి తెలియడం పూర్తి జరిగే సమయం ఆసన్నమవుతుందేమో వేచి చూద్దాము. ఎందుకంటే కాలమే అన్నింటికీ సమాధానము చెప్తుంది.

**డా॥ శ్రీ నవనీత్ గారు :-** ఈ విధముగా చేయటం వలన ఏమిటి ప్రయోజనము వివరించగలరా?

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్‌గారు :-** ఆ గ్రహముపైన మనుష్యులు భూమండలము నుండి వచ్చిన వారిని గురించి పెద్దగా పట్టించుకోలేదు. వారికి ముందే ఇటువంటి మనుషులుగానీ, జంతువులు అప్పుడప్పుడు అక్కడకు వచ్చుచుండునని తెలియును. క్రొత్తగా వచ్చిన వారు ఎవరైనా పాపమునకు శిక్ష నిమిత్తము వారి స్థానములనుండి, వారి బంధువులనుండి కనిపించని శక్తి విడదీసి ఇక్కడకు తెస్తున్నదని, తమలో తెలియని వారికి చెప్పెడివారు. మేఘము బెర్ముడా ట్రయాంగిల్ నుండి తీసుకుపోవడములో రెండు రకముల ఉద్దేశ్యములు గలవు. ఒకటి మానవుడు శిక్షను అనుభవించాలి, రెండు జ్ఞానము తెలుసుకోవాలి. శిక్ష వారి కర్మానుసారమే గానీ జ్ఞానము మాత్రము వారి శ్రద్ధానుసారము వచ్చునది. కొన్ని కర్మలకు శిక్షలు వారి స్వప్నావస్థలో జరుగును. జ్ఞానము మీద శ్రద్ధలేని వానికి దైవశక్తే మొదట కొద్ది జ్ఞానమును అందించి తర్వాత పూర్తిగా జ్ఞానము మీద శ్రద్ధ కలుగునట్లు చేయుచున్నది.

భూమిమీద అజ్ఞాన సాంద్రత పెరిగి పోకుండా దైవశక్తి అటుల చేయుచున్నది. ఒకమారు దైవమే శ్రద్ధను కలిగించగా, తర్వాత తనకున్న

శ్రద్ధ చేత మనిషి జ్ఞానము తెలుసుకోవలసి ఉన్నది. 1938 మరియు 1947వ సంవత్సరములో భూమినుండి తీసుకుపోబడిన వ్యక్తులు ఒక విధముగా వారికి కల్గించిన శ్రద్ధవలన జ్ఞానము తెలుసుకోగలిగారు. అట్లే వారికి కల్గిన స్వప్నములలో పాపకర్మనూ అనుభవించారు. ఈ పనే కాకుండా మేఘములు జీవరాశులను కూడా భూమీదనే ఒక చోట అదృశ్యము చేసి మరొకచోట కనిపించునట్లు చేయుచున్నవి. ఈ పని భూమిమీద జరుగు చున్నప్పటికీ, మనుషుల బుర్రలకు తొందరగా అర్థము అవటం లేదు అని శ్రీ స్వామివారు ఆ **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథములో వివరించారు. పూర్తి వివరణ కొరకు తప్పక మీరు ఆ గ్రంథాన్ని చదువవలసిందే.

**డా॥ శ్రీ రణధీర్‌గారు :-** అయితే ఈ మధ్య అనగా మార్చి 8, 2014 సంవత్సరములో ఎం.ఎచ్ 370 అనే ఫ్లైట్ కౌలాలంపూర్ నుండి బీజింగ్‌కు బయలుదేరుతూ మిస్ అయింది. అందులో ఉన్న 239 మంది కనిపించ కుండా పోయారు. మరి దానిని 2 సంవత్సరాలు పూర్తి అయినా విమాన జాడలేదు, 239 మనుషుల జాడలేదు. మరి ఈ పని కూడా విశ్వశక్తి స్థావరమైన బెర్ముడా ట్రయాంగిల్ పనియేనా? లేక ఇంకేమయినా మీరు చెప్పగలరా?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఏమి జరిగింది అని చెప్పుటకు నేనూ మీ లాంటి వాడినే. అయితే ముందు ఒక క్లూ మాత్రము దొరికినట్లయింది. 19వ శతాబ్దములో జరిగిన సంఘటనలో జరిగిన కాలములో టెక్నాలజీ ఇప్పటికీ ఇంకా అభివృద్ధి చెంది ఉన్నది. కనుక 2014 మార్చి 8న ఎమ్.హెచ్ 370 విమానము కౌలాలంపూర్ (మలేషియా) నుండి బీజింగ్ బయలుదేరిన కొన్ని నిమిషములలోనే కనిపించకుండా పోయింది. తదుపరి మాయం అయిపోయిన విమానము అందులో 239 మంది కనిపించకుండా పోయారు. మొత్తము వందల కొలది పరికరాలతో ఎన్నో దేశాలు సముద్రాన్ని

జల్లడపట్టాయి కానీ ఒక్క శవము గానీ, విమాన శకలాలుగానీ దొరకలేదు. ఇప్పుడు ఇంత అధునాతన పరికరాలు ఉన్నా ఎందరో మేథావులను సైతము ఈ ప్రమాదం తికమక పెడుతున్నదంటే మనకు తెలియని విషయాలు చాలా ఉన్నట్లే కదా! ఈ పనిని బెర్ముడా ట్రయాంగిల్ పనేనా అంటే, అది నార్త్ అమెరికాలో ఉంది, ఈ ప్రమాదం జరిగింది పూర్తిగా దానికి చాలాదూరములో మలేషియా వద్ద కనుక ఈ పనిని అదే చేసింది అనుటకు ఆధారాలు మనవద్దలేవు కానీ విశ్వశక్తి స్థావరముగా (కేంద్రప్రభుత్వములాగా) బెర్ముడా వద్దనున్న ఆ శక్తి స్థావరము ఎన్నో క్రియలు చేయుచున్నదని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పారు. కనుక అది తలుచుకుంటే అక్కడే ఉండి మేథావులని అహం పెంచుకున్న వారికి సవాల్‌గా ఏ పని అయినా చేయగలదని నా భావన. మామూలుగా విమాన ప్రమాదాలు జరగటం, వాటి శకలాలు బయటపడటం, శవాలు దొరకటం అనేది చాలా జరిగాయి కదా! వాటిలాగే ఇవి ఎందుకు దొరకటం లేదని మేథావులు ప్రశ్నించుకోవటం లేదు. ఈ సంఘటన వార్తను మీరు చూడండి.

అయితే ఈ ప్రమాదం వెనుక బెర్ముడా ట్రయాంగిల్ శక్తి ప్రసారం ఉంది అనేది నా అభిప్రాయము మాత్రమే. అది నిజమా, కాదా! చెప్పుటకు నేను అర్హుడను కాను. ఈ విషయము పైన శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులే ఏదైనా చెప్పగలరని నా విశ్వాసము. సత్యప్రకటనకు సమయం పడుతుంది అన్నది నా అభిప్రాయము.

**డా॥ శ్రీ రణధీర్ గారు :-** విశ్వశక్తి స్థావరమైన బెర్ముడా ప్రాంతము నుండి ఎన్నో పనులు జరుగుచున్నవి అంటున్నారు. అందులో కూడా ఏవో రహస్యాల పుట్ట ఉన్నట్లు మీ మాటలలో లోతును నేను కనిపెట్టాను. అవి ఏమిటో కూడా చెప్పేయండి?

**డా॥ శ్రీ జ్ఞాన ప్రదీప్ గారు :-** ఈ ప్రపంచములో విశ్వశక్తి స్థావరము

సాక్షి / జాతీయం / అంతర్జాతీయం

## సముద్రంలో కూలిన విమానం!

9/3/14

MH 370

# 239 మంది మృతి

### ప్రయాణికుల్లో ఐదుగురు భారతీయులు కూడా • కౌలాలంపూర్ నుంచి బీజింగ్ వెళుతున్న విమానం అదృశ్య

బీజింగ్/కౌలాలంపూర్: మరో ఘోర విమాన ప్రమాదం... 239 మంది ప్రాణాలు సముద్రగర్భంలో కలసిపోయాయి. మలేసియా రాజధాని కౌలాలంపూర్ నుంచి చైనా రాజధాని బీజింగ్ వెళుతున్న బోయింగ్

- వియత్నాం వద్ద సముద్రంలో కూలిపోయి ఉంటుందని అంచనా
- ప్రయాణికులందరూ మరణించి ఉంటారని ఆందోళన
- ప్రయాణికుల్లో అత్యధికంగా 154 మంది చైనీయులు, 38 మంది మలేసియా వాసులు

విమానం మార్గమధ్యంలో అదృశ్యమైంది. ఇందులో ఐదుగురు భారతీయులు, ఇద్దరు శిశువులు సహా 227 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. ఇది సముద్రంలో కూలి ఉంటుందని, 239 మందీ మరణించి ఉంటారని భావిస్తున్నారు. వియత్నాం తీర ప్రాంతంలోని సముద్రంలో భారీస్థాయిలో చమురు తెట్టు తేలుతూ కనిపించడాన్ని బట్టి అక్కడే విమానం కూలిపోయి ఉంటుందని అనుమానిస్తున్నారు.

➤ విమానం శుక్రవారం కౌలాలంపూర్ నుంచి బయల్దేరిన తర్వాత రాత్రి 11:10 గంటల సమయంలో రాడార్ నుంచి అదృశ్యమైంది. అది ఉదయం 6.30 గంటలకు బీజింగ్ చేరాల్సి ఉంది.



శనివారం విమాన ప్రమాదంలో గల్లంతైన తమవారి వివరాలు తెలియక బీజింగ్ విమానాశ్రయంలో కన్నీరు పెడుతున్న యువతి

➤ మలేసియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ బోయింగ్ ఎంహెచ్370 విమానంలో 14 దేశాలకు చెందినవారున్నారు. వీరిలో అత్యధికంగా 154 మంది చైనా దేశీయులు కాగా 38 మంది మలేసియా వాసులు, ఏడుగురు ఇండోనేసియా వారు, ఆరుగురు ఆస్ట్రేలియన్లు, నలుగురు అమెరికన్లు, ఇద్దరు ఫ్రాన్స్ దేశస్థులు, ఇద్దరు న్యూజిలాండ్ వాసులు, ఇద్దరు ఉక్రేనియన్లు, ఇద్దరు కెనడా వాసులు, రష్యా, డచ్, ఆస్ట్రియాన్‌ల నుంచి ఒక్కొక్కరు ఉన్నారు.

➤ దక్షిణ చైనా సముద్రంలోని కోటా
ప్రాంతానికి 120 నాటికల్ మైళ్ల దూరం
ప్పుడు చివరి సారిగా ఆ విమానం
నియంత్రణ కేంద్రానికి సిగ్నళ్లు అందా

➤ వియత్నాం దక్షిణ తీర ప్రాంతం
సముద్రంలో రెండు చోట్ల భారీ
చమురు తెట్టు కనిపించినట్లు వియ
త్నాం ఒక ప్రకటనలో తెలిపింది. రెం
ట్లోని చమురు తెట్లలో ఒకటి 10
మేర, మరొకటి 15 కిలోమీటర్ల మే
ఉన్నాయని వెల్లడించింది. ఇవి
విమానానికి సంబంధించినవిగా
యని, అయితే విమాన శకలాలే
దని తెలిపింది.

➤ చివరిసారి విమానం సి
ప్రాంతం నుంచి చుట్టుపక్కల
ల్సిందిగా ఆదేశించినట్లు మలే
నజీబ్ రజాక్ చెప్పారు. 15 సాయుధ ద
నౌకా దళాలతోపాటు మలేసియా తీర
నౌకలు తీవ్రంగా గాలిస్తున్నాయని
త్నాం, చైనా, సింగపూర్, అమెరిక
గాలింపులో సహకరిస్తున్నాయన్నారు.

➤ విమానం గాలింపు కోసం సీ130 విమ
ర్లను పంపినట్లు మలేసియా తాత్కా
హిషాముద్దీన్ హుస్సేన్ తెలిపారు.

నుండి జరుగుచున్న పనులను వివరించుటకు గురువే తగును. గురువుగా ఏతెంచిన శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు చెప్పిన విషయంలో కొన్నింటిని మీ ముందు చెప్పగలను. అవేమంటే, విశ్వశక్తి స్థావరమునుండి శక్తిని పొందిన మేఘముల పనులను కొన్నింటిని వివరింతును. మేఘములు దేవుని ఆధీనములో ఉండి మేఘములు వర్షములను ఎక్కడెక్కడ ఎంత కురిపించాలి, ఎక్కడ పంట సస్యశ్యామలంగా ఉంచాలి, ఎక్కడ వర్షపు చుక్కలు లేకుండా ఉంచాలి అనే నిర్ణయము తీసుకోగలవు. పైగా బెర్ముడా వద్ద ప్రాంతములో ఉన్న నీటిని జలస్తంభమువలె మారి నీటిని వాటిలోకి వరదలు వచ్చేంత నింపుకుని ఎక్కడ వర్షింప చేయాలో అక్కడ వర్షింప జేయును. ఈ విధముగా జలస్తంభములు Water spouts ఏర్పడి కొన్ని గ్యాలన్ల నీటిని తీసుకున్నట్లు ప్రొఫెసర్ Earnest Ageee from Purdue University గారి పరిశోధనలో తేలింది. అటువంటి సంఘటనలను క్రోఢీకరించితే మనకు తెలియునది ఏమనగా! ఎక్కువగా ఈ జల స్తంభాల ఏర్పాటు బెర్ముడా, ఫ్లోరిడా ప్రాంతంలోనే రోజూ జరుగుచున్నట్లు పరిశోధనలు, పై మాటలకు ఆధారముగా ఉన్నాయి. ఈ విధముగా అతివృష్ఠినిగానీ, అనావృష్ఠినిగానీ, సుభిక్షంగా గానీ ఆ ప్రాంతాన్ని ఉంచటం దేవుని ఆధీనములో మేఘములకే గలదు. ఆ మేఘములు మనము సంపాదించుకున్న కర్మననుసరించి ప్రవర్తించును అనేమాట అతిశయోక్తిగా ఉన్ననూ వాస్తవము. జల స్థంభముల Water spouts ద్వారా నీరు వెళ్ళదు అనుటకు ఆధారాలు లేవుగానీ, Water Spouts ద్వారా నీరు పైకి పోవు సంఘటనలు అనేకం క్రోఢీకరించి **"త్రైత సిద్ధాంత పరిశీలన"** అనే గ్రంథములో కలవు చదువగలరు. నీటిని తీసుకుపోవు చిత్రములను మీరు తరువాత పేజీలలో చూడగలరు.

**డా॥ డిబిరి గారు :-** వాస్తవమే ఎందుకనగా! వరదలు వచ్చేటంత నీరు, ఈ విధముగా వర్షించడం, నీటిని సముద్రాల నుండి అంతగా తీసుకువెళ్ళకపోతే

సాధ్యమయ్యే పనికాదు. అందుకే ఆ సమయములో ఆ ప్రాంతములో ఉన్న జలచరాలు, జంతువులను ఇంకొక ప్రాంతములలో వర్షించటం జరుగుచున్నవి. ఈ విధముగా వచ్చినవే చేపల వర్షములని ఇప్పుడు అర్థమగుచున్నది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అంతేకాదండీ! మొన్న మొన్న వచ్చిన హూదూద్ తుఫాన్‌గానీ, అప్పుడు వచ్చిన వర్షంగానీ మొన్నకు మొన్న తమిళనాడులో వచ్చిన వరదలుగానీ, అంతకుముందు కేదార్‌నాద్ వరదలుగాని, పైనుండి వర్షముల ద్వారా మేఘముల నుండి వచ్చినవే కదా! మరి అంత నీరు అక్కడకు ఎట్లా చేరిందో, ఏదో కారణము చెప్పి, అసమగ్రత చాటి చెప్పకూడదు. చేపల వర్షములకు కారణము అనేకంగా చెప్తున్న మేథావులు అసలైన కారణము మాత్రము తెలుసుకోలేక పోవుచున్నారు. బ్రతికున్న చేపలు ఒకే రకమైనవి ఎట్లా వర్షింపచేస్తున్నాయి. ఆ ప్రాంతములోనే లేని చేపలు ఎట్లు వస్తున్నవి? బ్రతికియున్నవే ఎందుకు పడుతున్నాయి? అవి ఎప్పుడు వెళ్ళాయి? ఎక్కడనుండి వెళ్ళాయి? ఎట్లా వెళ్ళాయి? అవి అక్కడి నుండి వర్షరూపములో పడకముందు ఎన్ని రోజులు మేఘములలో గలవు? అంతటి వాతావరణములో ఎట్లు బ్రతికాయి? అనే ప్రశ్నలకు సమాధానము ఉన్నా, అవి అసమగ్రమైనవి, అసంపూర్ణమైనవి అని ఏదో విషయము చెప్పే వారికి కూడా తెలుసు. కానీ అహం చంపుకోలేక, పరిశోధించక ఇలా చెప్తున్న మావంటి వారిపై ఆక్రోశం ప్రదర్శిస్తారు గానీ వాస్తవమా కాదా అని వారి బుర్రలకు పని చెప్పే ప్రయత్నము చేయరు.

ఇంకా మేఘములు జనుల పాపకర్మలను అనుభవింపజేయుటకు రకరకములైన వ్యాధికారక క్రిములను, క్రిందికి వదలి పెట్టుచున్నవి. అటువంటి వాటిలో ఈ మధ్య వచ్చిన ఎబోలా వైరస్, యార్స్‌వైరస్, ఎప్పటినుండో వచ్చిన ఎయిడ్స్ క్రిమి, ఇట్లా చెప్పుకుంటే ఎన్నో వ్యాధులకు


కారణం మేఘములే అంటే ఆశ్చర్యం కల్గినా ఇది వాస్తవము. ఈ మధ్య పరిశోధనలో ఈ క్రొత్త బాక్టీరియాలు, వైరస్‌లాంటివి ఎక్కడనుండి వస్తున్నవో అని పరిశోధించిన వారికి మన వాతావరణ కేంద్రము స్ట్రాటోస్ఫియర్ దాటిపోయిన తరువాత వారు పంపించిన బెలూన్స్‌కు ఈ భూమిమీదే లేని బ్యాక్టీరియాలు అంటుకున్నాయి. వారు వాటిని పరిశోధించి ఇవి వేరే గ్రహములనుండి వచ్చినవని ఊహించారు. మరి ఇప్పుడు సరిపోయిందా! మేము చెప్పిన మాటలు **"మేఘము ఒక భూతం"** అని శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పారు అని. మేఘముల పనితీరు, వాటి వివరణకై శ్రీ స్వామివారు రచించిన **"హేతువాదము-ప్రతివాదము"** మరియు **"దయ్యాల- భూతాల యదార్థ సంఘటనలు"** అనే గ్రంథములను చదవండి...


**డా॥ శ్రీమతి తరంగణి గారు :-** ఈ మధ్య పేపర్‌లో క్రొత్త వింత జీవులు భూమిపైపడినట్లు ప్రచురించారు. అవి ఈ మేఘములపనే అయి ఉంటుంది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** అవునండీ! నేను కూడా చూశాను. మేఘములు మన మనుషులకు సవాల్ విసురుతూ, ఎన్నో విస్మయం గొలిపే సంఘటనలు చేస్తున్ననూ, ఎలాగో జరిగిందిలే అనో, అదంతా ఎందుకులే అనో వదిలి వేస్తున్నారు. ఇది విజ్ఞానమవుతుందా? వింత జీవులను, అవి ఎక్కడో ఉన్న వాటిని తెచ్చి వేస్తున్న సంఘటనలు ప్రపంచములో ఎన్నో జరిగాయి. వాటిలో వార్తాపత్రికలో వచ్చిన కొన్ని సంఘటనల చిత్రములు చూసి చెప్పండి. ఒక అడవిలో లేని జంతువులను తెచ్చి మేఘములే ఆ అడవిలో వదలుచున్నవి.

పైన చూపినవి ఉదాహరణలు మాత్రమేకాక ఎక్కడో ఉండాల్సిన నక్షత్ర తాబేళ్ళను ఈ మధ్య కర్నూల్‌లో కనిపించినట్లు వార్తలు వచ్చాయి. ఇది ఎట్లు సాధ్యమగును.

**డా॥ శ్రీ నవనీత్‌గారు :-** మీరన్నట్లు చాలా వింతగొలిపే సంఘటనలు





జర్రి ఆకారంలో ఉన్న వింత ప్రాణి

## వింత ప్రాణి..!

స్థానిక విద్యుత్‌నగర్‌లో జర్రి, సాలీడుల ఆకారంతో పోలిన పురుగు గురువారం దర్శనమిచ్చింది. దీనిని చూసిన వారు విషకీటకంగా పేర్కొన్నారు. కరిస్తే ప్రమాదమని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పురుగును ఎప్పుడూ చూడలేదని, వాతావరణం వేడెక్కడంతో భూమిలో నివసించే వింత జంతువులన్నీ బయటకు వస్తున్నాయన్నారు. వింతగా కనిపించిన పురుగును ఆసక్తిగా తిలకించారు.


-కోటబొమ్మాళి

సమాధానలు లేని వింతలు చోటు చేసుకుంటున్నాయి. వాటికి తల తోక లేని సమాధానాలు చెప్పుకోడానికి కూడా అవకాశము లేకుండా జరుగుచున్నవి. వీటన్నంటికీ తెలియని విధానము ఏదో ఉందని ఆలోచించాల్సిన సమయం ఆసన్నమవుతున్నదేమో!

# ఆకాశంలో అద్భుతం..

(05. 06. 2015)

## సాయం సంధ్యలో సూర్యోదయం!




సాక్షి, విశాఖపట్నం: సాయంత్రం 6.48 నిమిషాల సమయం. ఆ సమయంలో నింగినిండా మబ్బులు కమ్ముకున్నాయి. అప్పుడప్పుడూ మెరుపులూ మెరుస్తున్నాయి. అప్పటికే భానుడు పడమట కొండల్లో అస్తమించి అరగంటవుతోంది. ఇంతలో తూర్పున ఆకాశంలో అద్భుతం. మార్తాండుడు మళ్లీ ఉదయిస్తున్న సన్నివేశం. తిమిర సంహారం జరుగుతోందా అన్నట్లు ఆకాశంలో ఒక్కసారిగా వెలుతురొచ్చింది. దాదాపు నిమిషం పాటు ఉంది. మళ్లీ చీకటి అలముకుంది. మరికాసేపటికే మళ్లీ ఇదే దృశ్యమే ఆవిష్కృతమైంది. మళ్లీ మాయమైంది. దీనిపై వాతావరణ నిపుణులు స్పందిస్తూ.. వాస్తవానికి ఉత్తర, దక్షిణ ధృవాల ప్రాంతాల్లో ఇలాంటి కాంతిని వెదజల్లే దృశ్యాలు (అరోరా బొరియాల్సిస్) సంభవిస్తాయని చెప్పారు.

3/6/15

## యూఎఫ్‌వోనా? సూర్యుడి ఎఫెక్టా!?

గ్రహాంతరవాసుల వ్యోమనౌక నేలకు దిగుతున్నట్లున్న ఈ దృశ్యం హాలెండ్‌లోని గ్రోనింజెన్‌లో కనిపించింది. హ్యారీ పెర్టన్ అనే బ్లాగర్ తన ఇంటి నుంచి ఇటీవల తుపాను వాతావరణాన్ని ఫొటోలు తీస్తుండగా ఆకాశంలో మెరుపు మెరిసింది. ఫొటోలు వచ్చాక చూస్తే ఇలా.. ఓ యూఎఫ్‌వో(గుర్తు తెలియని ఎగిరే వాహనం) నేలకు దిగుతున్నట్లుగా కనిపించింది. ఇది యూఎఫ్‌వోనే కావొచ్చని కొందరు.. వాతావరణం మారిపోవడంతో ఇలా కనిపించి ఉంటుందని మరికొందరు అంటున్నారు. తుపాను మేఘాల్లోకి సూర్యకిరణాలు చొచ్చుకొచ్చి ఇలా రంగుల కాంతి విరజిమ్మి ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



## ఆకాశంలో వింత పక్షి?




ఆదివారం రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ పట్టణంలో ఆకాశంలో కనిపించిన వింత ఆకారమిది! రాత్రి 8 గంటల సమయంలో కర్నూలు వైపు నుంచి ఎగురుతూ మనిషిలా ఉన్న ఇలాంటి 8 ఆకారాలు అలంపూర్ వైపు వచ్చాయి. కాంతిని వెదజల్లుతూ తిరిగిన వీటిని పట్టణవాసులు అర్ధరాత్రి దాకా నిద్ర మాని మరీ ఆసక్తిగా చూస్తుండిపోయారు. ఇవి పక్షులని, గ్రహాంతరవాసులని, దేవదూతలని రకరకాలుగా చెప్పకున్నారు. పోలీసులు సైతం ఆసక్తిగా వీక్షించారు. (27.07.2015)

- అలంపూర్ రూరల్

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఈ రోజులో మేఘముల గూర్చి చాలా విషయాలు తెలియాల్సి ఉంది. మేఘము ఒక భూతము అనడానికి ఆధారము మేఘ మథనం అనే ప్రక్రియ నిరుపయోగమవటమే అని ఎందుకు అనుకోకూడదు. మేఘముల గూర్చి ఏడు ప్రశ్నలకు జవాబులు లేవని శాస్త్రవేత్తలే అంగీకరించారు. అంటే వారి పరిశోధన అసమగ్రముగా ఉన్నదంటే మేము చెప్పిన విషయములను పరిశోధనాంశములుగా తీసుకుని ఎందుకు ముందుకు వెళ్ళకూడదు? ప్రపంచములో ఎన్నో వింతలు జరుగుచుంటే వాటికి సమాధానము చెప్పాల్సిన బాధ్యత మేధావులుగా మనకి లేదా? కొన్ని సంఘటనలు ఈ మధ్య వార్తాపత్రికల్లో వచ్చినవి. వాటి చిత్రాలను చూడండి, ఆలోచించండి.

**శ్రీ పరమవీర్ గారు :-** ఈ మధ్య నల్లగొండ జిల్లాలో అరుదైన చేప దొరికింది. దానికి శాస్త్రవేత్తలు వారికి తెలిసిన జవాబు వారు చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా సముద్రములో ఇటువంటి చేపలుంటే ఇప్పటికే ప్రపంచానికి తెలియాలి కదా! అవి ఎక్కువ మొత్తములో కనిపించాలి కదా! కానీ ఒక చేప కనిపించింది సరే! వారు చెప్పిందే కారణమైన, మేఘముల యొక్క



## ఆలగడపలో అరుదైన చేప!

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడప శివారులోని మూసీవాగులో శుక్రవారం మత్స్యకారులకు ఓ అరుదైన సముద్రపు చేప లభించింది. వారు ఈ విషయాన్ని కంపసాగర్ మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ కె. వీరాంజనేయులు, కేవీకే శాస్త్రవేత్త లవకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ చేప కేవలం సముద్రంలోనే సంచరిస్తుందని, దీనిని 'సక్కర్ చేప' అంటారని శాస్త్రవేత్తలు అన్నారు. దీని మూతి దగ్గర అతుక్కునే స్వభావం ఉంటుందని, భారీ వరదలు వచ్చినప్పుడు ఇది నదుల్లోకి ఎగబాకి ఉండొచ్చని చెప్పారు. ఈ చేప సుమారు 400 గ్రాములు ఉన్నదని, మూడు కేజీల వరకు పెరుగుతుందని వారన్నారు. (22.03.2014)



2/6/13 సాక్షి

## వేతనదారుకు జాక్‌పాట్

వీరఘట్టం మండలం నడుకూరు పంచాయతీ పరిధి కంబరవలస గ్రామానికి చెందిన ఉపాధిహామీ వేతనదారు పాలక నారాయణమ్మకు శనివారం అదృష్టం కలిసొచ్చింది. గ్రామ సమీపంలోని విశాగ్రామి చెరువులో ఉపాధిహామీ పనులు చేస్తుండగా అక్కడున్న కొద్దిపాటి నీటిలో భారీ చేప చిక్కింది. సుమారు పదికిలోల బరువున్న ఈ చేపను ఆమె, గ్రామానికి వచ్చిన పోలీసులకు 300 రూపాయలకు విక్రయించింది. కొద్దిపాటి నీటిలో ఇంత పెద్ద చేప దొరకడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది.

- న్యూస్‌లైన్, వీరఘట్టం


ప్రమేయం లేకుండా జరుగదు అని మీతో ఏకీభవిస్తున్నాను. ఆ ఫోటోను మీరు చూడండి. మరో సమాచారాన్ని కూడా చూడవచ్చు.

**డా॥ శ్రీ నవనీత్ గారు :–** మీరు ఇంతకుముందు చూపిన ఫోటో లాంటిదే, అదే ఒక్కసారి రాత్రి వెలుతురు వచ్చే సంఘటన రష్యాలో జరిగింది.

21/11/14

# ఈ వెలుగేంటి చెప్మా...!?

అది రష్యాలోని యాకతెరిన్‌బర్గ్ నగరం సమీపంలోని ఓ ప్రదేశం. సూర్యాస్తమయం తర్వాత కాసేపటికి అంతా చిమ్మ చీకటి. ఇంతలోనే అకస్మాత్తుగా భారీ వెలుగు. మిరుమిట్లు గొలిపే పసుపుపచ్చటి వెలుగులతో ఆకాశం నిండిపోయింది. పడీచప్పుడు లేకుండా ప్రత్యక్షమైన వెలుగులతో సుమారు 11 సెకన్ల పాటు పట్టపగలును తలపించింది. గత శుక్రవారం రాత్రి ఆరున్నరకు జరిగిన ఈ సంఘటన పలు వాహనాలకు అమర్చిన వీడియో కెమెరాల్లో రికార్డు అయింది. కొంత మంది మొబైల్‌తో వీడియోలు, ఫొటోలూ తీశారు. అయితే ఇదేమిటన్నది మాత్రం ఎవరికీ అంతుపట్టలేదు. మీడియాలో గగ్గోలు రేగింది. చర్చలూ, వాదోపవాదాలూ జరిగాయి. క్షిపణి పేలిందా? గ్రహశకలం రాలిందా? ఏలియన్స్‌కు చెందిన యూఎఫ్‌వో వచ్చి పోయిందా? ఎవరికి తోచినట్లు వారు వాగేసుకున్నారు. కానీ ఏమీ తేలలేదు. కొసమెరుపేంటంటే.. ఇంత గగ్గోలు రేగినా.. రష్యా ప్రభుత్వం మాత్రం కిమ్మనకుండా





ఉండిపోయింది. ప్రభుత్వాధికారులూ 'నో కామెంట్' అంటూ మీడియా గొట్టాలను పక్కకు నెట్టేశారు. ఈ వెలుగును చూసినవారు మాత్రం బుర్ర గోక్కుంటూ 'ఈ వెలుగేంటి చెప్మా?' అంటూ కనిపించినవారందరినీ అడుగుతున్నారు.

# అంతరిక్షంలో మరో భూమి!

వాషింగ్టన్: అంతరిక్షంలో దాదాపు భూమిని పోలిన పరిస్థితులుండే అవకాశమున్న మరో గ్రహాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. భూమికి దాదాపు మూడు వేల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఈ గ్రహానికి 'ఓజీఎల్ ఈ–2013బీఎల్‌జీ–0341ఎల్‌బీబీ' అని నామకరణం చేశారు. రెండు నక్షత్రాలతో కూడిన వ్యవస్థలో పరిభ్రమిస్తోంది. ఈ గ్రహం కూడా దాదాపు సూర్యుడికి, భూమికి మధ్య ఉన్న దూరానికి సమానంగా.. తన నక్షత్రం చుట్టూ తిరుగుతోంది. అత్యంత చల్లగా ఉన్న ఈ గ్రహం భూమికి దాదాపు రెండింతలు ఉంది. ఓహియో యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆండ్రూ గూల్డ్ నేతృత్వంలోని నాలుగు అంతర్జాతీయ బృందాలకు చెందిన శాస్త్రవేత్తలు.. అంతరిక్షంలో గ్రహాలపై చేస్తున్న పరిశోధనలో భాగంగా ఈ గ్రహాన్ని గుర్తించారు.

# భూమి లోపలా మహా.. సముద్రం!

టొరాంటో: భూ అంతర్భాగంలో 410 కి.మీ.–660 కి.మీ. లోతులో లోయర్ మాంటిల్, అప్పర్ మాంటిల్ పొరల మధ్య భారీ సముద్రాలు ఉన్నాయట. ఆ సముద్రాల్లోని నీరంతా కలిపితే భూమిపై మహా సముద్రాల్లోని నీరంత ఉంటుందట. భూమి మాంటిల్ పొర నుంచి లావాతోపాటు పైకి వచ్చిన 'రింగ్‌వూడైట్' ఖనిజంపై పరిశోధనలో ఇది తేలిందని యూనివర్సిటీ ఆఫ్ ఆల్బెర్టా శాస్త్రవేత్త గ్రాహమ్ పియర్‌సన్ అంటున్నారు. తమకు లభించిన రింగ్‌వూడైట్ ఖనిజంలో 1.5 శాతం బరువు నీరే (హైడ్రోజన్, ఆక్సిజన్ అణువులు కలిసి ఏర్పడిన హైడ్రాక్సైడ్ అయాన్లు) ఉందని, దీనిని బట్టి చూస్తే ఆ ఖనిజం ఉత్పత్తి అయిన ప్రాంతంలో నీరు సమృద్ధిగా ఉండవచ్చన్నారు. అంతర్భాగంలో ఉండే ట్రాన్సిషన్ జోన్లలో భారీ ఎత్తున నీరు ఉండొచ్చన్న సిద్ధాంతాలకు ఈ ఖనిజం బలం చేకూర్చింది.



**డా॥ జ్ఞానప్రదీప్ గారు :-** అవును మీరు చెప్పింది నిజమే, ఆ పేపర్ కట్టింగ్ నావద్ద ఉంది. ఇటువంటి మేథావులందరికీ సవాల్ విసిరే విశ్వశక్తి సంఘటనల పరంపర నావద్ద చాలా కలవు. మీరు చెప్పిన ఆ సంఘనలు సమాచారము ఇదిగో.


**డా॥ శ్రీమతి తరంగణి గారు :-** ఈ మేఘములు నౌకలను, విమానాలను వేరే గ్రహంపైకి మనుష్యులతో సహా తీసుకువెళ్ళాయి అన్నారు. అంటే మనుష్యులు జీవించేందుకు అవకాశము ఉండే వాతావరణం కల్గిన గ్రహాలు అంతరిక్షలో ఉన్నాయన్నమాట.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** మీ ప్రశ్నకు సమాధానముగా మన సౌరకుటుంబములో భూమిని పోలిన అటువంటి గ్రహము ఉన్నట్లు వాషింగ్టన్ శాస్త్రవేత్తలు గుర్తించారు. దానికి సంబంధించిన పేపరు సమాచారాన్ని చూసి, ఆలోచించండి. ఇటువంటి గ్రహాలు ఎందుకు ఉండకూడదో, అదే కాకుండా పైన సముద్రాలు ఉన్నట్లే, భూమి శూన్యంలో తిరుగుతుంటే ఆ భూమి గ్రహము అడుగు భాగములో సముద్రాలు ఉన్నట్లు సమాచారము కూడా వార్తాపత్రికలో వచ్చింది చూడండి.

**డా॥ శ్రీ డిబిరి గారు :-** బహుశా 2014వ సంవత్సరములో రష్యాలో హెలిక్యాప్టర్ పట్టేంత బిలం ఒక్కసారిగా ఏర్పడింది. దీని గురించి భూమి లోపల ఒత్తిడి వలన అనే సమాధానము కానీ ప్రయోగపూర్వకంగా చెప్పలేదు అది ఎవరి పని అయి ఉంటుంది.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** మీరు ఎవరి పని అని అడిగితే నేనెట్లు చెప్పగలను. మన మానవ మేథస్సుకు అందని విషయాలు ఈ విశ్వములో ఎన్నో జరుగుచున్నాయి. వాటికి ఆధ్యాత్మిక కోణాన్ని జోడించక, హేతువాదం అనే పేరుతో ప్రతి దానిని ఖండించడం, లేకపోతే మౌనం వహించటం

## హెలికాప్టర్ పట్టేంత మహా బిలం



మాస్కో: ఇటీవలే వెలుగులోకి వచ్చిన ఓ భారీ బిలం రష్యాలో భయాందోళనకు కారణమవుతోంది. ఈ బిలం ఎంత పెద్దదంటే ఇందులోకి ఓ హెలికాప్టర్ తేలిగ్గా వెళ్లవచ్చుట. భూమిలో నుంచి సహజవాయువులను వెలికితీసే ప్రాంతం యమాలో నెనెట్స్కికి ఈ బిలం సమీపంలో ఉండడంతో భారీ వినాశనం తప్పదేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీంతో విచారణ నిమిత్తం శాస్త్రవేత్తలను పంపిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. భూమి లోపలి పొరల్లో ఒత్తిడి వల్లే ఈ బిలం ఏర్పడి ఉండవచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. (27.07.2014)


విజ్ఞత అనిపించుకోదు. ఆ సమాచారమునకు సంబంధించిన వార్తాపత్రిక సమాచారము ఇదిగో చూడండి.

**డా॥శ్రీ జ్ఞాన ప్రదీప్ గారు :–** కాలిఫోర్నియాలో శాన్‌జువాన్ హిల్స్‌లో ఒక చిరుతలాంటి షార్క్ చేప ఆకాశమునుండి పడింది. గద్దవంటి పక్షి ముక్కున కరుచుకుని వెళ్తుంటే జారిపడింది అని కొందరన్నారు. గద్ద చేపను అంతదూరం అది పట్టుకెళ్ళగలదా! అని నాకు తెలుస్తున్నది. ఈ సంఘటన 2012లో జరిగింది. ఆ సమాచారాన్ని మీరు చూడండి.

**శ్రీ ఆదిత్యగారు :–** జ్ఞానప్రదీప్ గారు మంచి ఆధారాలతో వచ్చారు. మా ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారనుకుంటాను. ఇంకా ఏమైనా వార్తాపత్రికల సమాచారము ఉందా! అంటే ముఖ్యంగా వింతగొలిపే ఇలాంటి సమాచారాలు ఇంకా వున్నాయా సార్!

క్విక్ బైట్స్..! (మేఘం - భూతల (సాక్ష్యం)

## ఆకాశం నుంచి తిరిగి సముద్రంలోకి!




(11.11.2012)

అది కాలిఫోర్నియాలోని శాన్‌జువాన్ హిల్స్ గోల్ఫ్ క్లబ్. ఆట మంచి రసపట్టులో ఉంది. ఉన్నట్టుండి ఆకాశంలోంచి పెద్ద చిరుతలాంటి షార్క్ ఒకటి ఆటగాళ్ల ముందు దబ్బున పడింది. అందరూ బిత్తరపోయారు. దగ్గరకెళ్లి చూస్తే దాని ఒంటినిండా గాయాలున్నాయి. అదృష్టవశాత్తూ అది బతికే ఉంది. అక్కడికి ఐదారు మైళ్ల దూరంలోని పసిఫిక్ మహాసముద్రం నుంచి గద్ద వంటి పెద్దపక్షి ఏదో ముక్కున కరుచుకుని వెళ్తుంటే జారి కిందపడి ఉంటుందని ఊహించారు. ఆట ఆపేసి తమకు చేతనైన మేరకు దానికి ప్రథమ చికిత్స చేశారు. వారిలో ఒకరు గోల్ఫ్‌బ్యాగ్ నిండా మంచినీరు పోసి దానిని అందులో వేశారు. మరొకరు అది సముద్ర జీవి కాబట్టి ఓ రెండుగుప్పిళ్ల ఉప్పును ఆ నీటిలో కలిపారు. అందరూ కలిసి దాన్ని భద్రంగా తీసుకు వెళ్లి సముద్రంలో వదిలేసి, గుండెలనిండా గాలి పీల్చుకుని వచ్చి మళ్లీ ఆటలో పడ్డారు.

## ● ఎగిరే పళ్లెమా? నిజమా?

2012



ఎగిరే పళ్లెం(యూఎఫ్‌వో-అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్) మళ్లీ కనిపించింది! ఈ నెల 7న దక్షిణా కొరియాలోని సియోల్ గగనతలంపై హల్‌చల్ చేసింది. ఇది ఓ విమానాన్ని కూడా కొంతదూరం అనుసరించిందట!! దీన్ని చూసిన విమానంలోని ప్రయాణికులు కొందరు వీడియో తీసి.. యూట్యూబ్‌లో పెట్టారు.

**డా॥ జ్ఞాన ప్రదీప్ గారు :–** చాలా ఉన్నాయి సార్! 2012 లో ఫ్లయింగ్ సాసర్స్ (ఎగిరే పళ్ళాలు) గూర్చి, అవి అసలు ఏమిటో ఇంతవరకు ఈ ప్రపంచానికి తెలియలేదు. ఇంకా తెలుసుకుంటాము అని శాస్త్రవేత్తలు అంటున్నారు. తప్పక తెలుసుకోవాలనే ఆశిస్తాను. అటువంటి సమాచారము చూడండి బహుశా ఇది సాక్షి పేపర్‌లో 2012లో వచ్చింది. తేదీ దొరకలేదు.

**డా॥ శ్రీ డిబిరి గారు :–** మేఘములు వర్షరూపములో క్రొత్త జీవులు, మరియు వ్యాధికారక క్రిములను పై నుండి తీసుకుని వస్తున్నవి అనే దానికి ఆధారము 2001లో ఒక ప్రయోగము చేశారు. ఆ ప్రయోగములో కొంత సమాచారము శాస్త్రవేత్తలు సాధించారు. ఇప్పుడు మేఘములే ఆ పనిని చేస్తున్నవి అనేందుకు ఆధారము ఉన్నట్లే. ఆ సమాచారాన్ని చదవండి.

**డా॥ శ్రీ పరమవీర్ గారు :–** ఈ మధ్య ఎక్కడైనా చేపల వర్షములు పడ్డాయా జ్ఞాన ప్రదీప్‌గారు?

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్‌గారు :–** చేపల వర్షములు ఈ మధ్య విరివిగానే పడుచున్నాయి. 13.06.2015, అలస్కాలో ఫెయిర్ బ్యాంక్సీలో అడుగు పొడవున్న ఆర్కిటిక్ లాంపెరీ చేపలుపడ్డాయి. అలాగే 23.07.2013 సాక్షి న్యూస్ పేపర్‌లో విజయవాడ రామవరప్పాడులో చేపల వర్షం కురిసింది. అలాగే సాక్షి పేపర్‌లో వచ్చిన వార్తప్రకారము 19.08.2015 గుంటూరు జిల్లా నరసరావు పేటలో చేపల వర్షం కురిసింది. అలాగే 21.06.2015 ఆదివారము కృష్ణాజిల్లా నందిగామ, ఏటిపట్టం గ్రామములో చేపల వర్షం పడింది, అలాగే 17.08.2015 గుంటూరు జిల్లా నగరం, మండలం కారంకి వారి పాలెంలో చేపల వర్షం పడినట్లు సాక్షి పేపర్‌లో వచ్చింది అట్లాగే 21.08.2015 నల్గొండ జిల్లా వీరభద్రపురంలో కూడా చేపల వర్షం కురిసింది. ఈ సమాచారము కొరకు మీరు వార్తాపత్రికలు చూడవచ్చు.

సాక్షి 28/2/14 సుకన్య


# అవిశ్రాంత గ్రహాంతర జీవాన్వేషి

**గ్రహాంతరాల్లో జీవం ఉన్నదని నార్లికర్ చేసిన పలు పరిశోధనలు సాధికారికంగా నిరూపించాయి. 2001లో ఆయన నేతృత్వంలో ఇస్రో హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక ప్రయోగంలో నేలకు 41 మీటర్ల ఎత్తులోని వాతావరణంలో సూక్ష్మజీవుల ఉనికిని గుర్తించారు.**

అంతరిక్షంలో జీవరాశి ఉనికిని కనుగొని, గ్రహాంతర పరిశోధనలో నవ శకానికి నాంది పలికిన శాస్త్రవేత్త జయంత్ విష్ణు నార్లికర్. పుణెలోని ప్రొఫెసర్ నార్లికర్ మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో 1938 జులై 19న జన్మించారు. తండ్రి వాసుదేవ నార్లికర్ బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో గణితశాస్త్ర అధ్యాపకులు. తల్లి సంస్కృత పండితురాలు. తండ్రి ప్రభావంతో ఆయన ఖగోళ, గణిత, భౌతిక శాస్త్రాలపై మక్కువ పెంచుకున్నారు. ఖగోళ శాస్త్రవేత్త కావాలని కలలుగన్నారు. ఆ కలలను సాకారం చేసుకోడానికి తొలి మెట్టుగా జయంత్ పాఠశాల, కళాశాల విద్యలో అద్భుత ప్రతిభను కనబరిచారు. 1957లో బీఎస్సీ పూర్తి చేసి, 19 ఏళ్ల నవ యువకునిగా ఇంగ్లండ్‌లో తండ్రి చదివిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోనే గణిత శాస్త్రంలో ఎంఏ చేశారు. ప్రఖ్యాత ఖగోళ శాస్త్రవేత్త ఫ్రెడ్ హోయల్ పర్యవేక్షణలో పీహెచ్‌డీ (1963) చేశారు. కేంబ్రిడ్జిలోని కింగ్స్ కాలేజీ ఫెలోగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ థియరిటికల్ ఆస్ట్రానమీ వ్యవస్థాపకునిగా, అధ్యాపకునిగా భౌతిక, విశ్వసృష్టి శాస్త్ర పరిశోధనలకు పునాదిని పటిష్టం చేసుకున్నారు. హోయల్‌తో కలిసి అంతరిక్ష పరిశోధనలో ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతానికీ, మాక్ సిద్ధాంతానికి మధ్య సమన్వయాన్ని సాధించే ప్రయత్నం చేశారు. వారి ప్రతిపాదన 'హోయల్-నార్లికర్ సిద్ధాంతం'గా సుప్రసిద్ధమైంది. ఈ కీర్తి ప్రతిష్టలతో సంతృప్తి చెందక ఆయన అంతరిక్ష రహస్య ఛేదన దిశగా నిర్విరామ పరిశోధన సాగించారు. మాతృదేశాభిమానంతో స్వదేశానికి తిరిగి వచ్చి 'టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్'లో ప్రొఫెసర్‌గా (1972-89) పనిచేశారు. ఆయన నేతృత్వంలోని 'థియరిటికల్ ఆస్ట్రోఫిజిక్స్' విభాగం అంతర్జాతీయ గుర్తింపును సాధించింది. ఆ ప్రేరణతోనే యూజీసీ పుణెలో 'ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ, ఆస్ట్రో



డా॥ యలవర్తి నాయుడమ్మ



ప్రొ॥జయంత్ విష్ణు నార్లికర్

ఫిజిక్స్' విభాగాన్ని ఏర్పాటు చేసి సారథ్య బాధ్యతలను నార్లికర్‌కు అప్పగించింది. వారి నేతృత్వంలో ఆ సంస్థ ప్రపంచవ్యాప్తమైన గుర్తింపును పొందింది. 2003లో పదవీ విరమణ చేసినా ఎమిరిటస్ ప్రొఫెసర్‌గా ఆయన అక్కడే పనిచేస్తున్నారు.

గ్రహాంతరాల్లో జీవం ఉందన్న జయంత్ నమ్మకాన్ని ఆయన చేసిన పలు పరిశోధనలు సాధికారికంగా నిరూపించాయి. 2001 జనవరిలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నార్లికర్ నేతృత్వంలో హైదరాబాద్‌లో ఒక ప్రయోగం నిర్వహించింది. ఒక భారీ బెలూన్‌కు పేలోడ్‌ను అనుసంధానించి భూమి ఉపరితలం నుంచి 41 మీటర్ల ఎత్తులోని వాతావరణంలోకి పంపి, అక్కడ సూక్ష్మజీవుల ఉనికిని గుర్తించారు. భూమి పై నుంచి సూక్ష్మజీవులు అంత ఎత్తుకు వెళ్లలేవు. కాబట్టి అవి ఇతర గ్రహాలకు చెందినవేననే అభిప్రాయానికి వచ్చారు. ఈ ప్రయోగం అనంత విశ్వం నుంచి జీవ కణాలు భూమిపైకి దూసుకొస్తున్నాయనీ, ఆ కణాలే భూమిపై జీవరాశికి విత్తనాలని చెప్పే సిద్ధాంతానికి దారి తీసింది. తద్వారా అది అంగారకుడిపై ప్రయోగాలకు నాంది పలికింది. మరో ప్రయోగంలో నార్లికర్ తాను కనుగొన్న సూక్ష్మజీవుల్లో ఒక జాతికి తన గురువు పేరిట 'జనీబేక్టర్ హోయలీ' అని నామకరణం చేశారు. మరో జాతికి ఇస్రో పేరిట 'బేసిల్లెస్ ఇస్రోనెన్‌సిస్' అని, మూడో జాతికి 'బేసిల్లెస్ ఆర్యభట్ట' అని పేర్లు పెట్టారు. ఈ పరిశోధనలకు ముందు జయంత్ 'బిగ్ బ్యాంగ్' సిద్ధాంతానికి ప్రత్యామ్నాయ నమూనాలను ప్రతిపాదించారు.

అపార మేధోనిధి నార్లికర్ 26 ఏళ్లకే 'పద్మభూషణ్' (1965) పురస్కారాన్ని అందుకున్నారు. 2004లో పద్మవిభూషణ్ సత్కారం పొందారు. ప్రతిష్ఠాత్మక భట్నాగర్ అవార్డు, నేషనల్ సైన్స్ అకాడమి వారి ఇందిరాగాంధీ అవార్డును పొందారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు 'మహారాష్ట్ర భూషణ్' బిరుదు నిచ్చి ఘనంగా సత్కరించింది. మరెన్నో జాతీయ, అంతర్జాతీయ బహుమతులు, పురస్కారాలు అందుకున్నారు. పుస్తకాలు, వ్యాసాల ప్రచురణతో, రేడియో, టీవీ ప్రసంగాలతో శాస్త్ర విజ్ఞాన ప్రచారం సాగిస్తున్నారు. శాస్త్ర విజ్ఞానాన్ని సామాన్య ప్రజలతో పంచుకోవటానికి ఆయన శాస్త్రీయ కాల్పనిక రచనా మార్గాన్ని ఎంచుకోవటం మరో విశేషం. అశాస్త్రీయమైన జ్యోతిష్యం, అద్భుత ప్రదర్శనలకు వ్యతిరేకంగా, మహిళల పట్ల వివక్షను ఎండగడుతూ రచనలు చేస్తున్నారు. నార్లికర్ భార్య మంగళ రాజవాడే, ముగ్గురు కుమార్తెలు పీహెచ్‌డీలు చేసి, శాస్త్ర విజ్ఞాన పరిశోధనా రంగంలోనే ఉండటం విశేషం. •

***విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డును మార్చి 1వ తేదీన ఆయన స్వస్థలమైన తెనాలిలో ప్రముఖ అంతరిక్ష పరిశోధకుడు జయంత్ విష్ణు నార్లికర్‌కు బహూకరిస్తున్న సందర్భంగా...***

**పి.విష్ణుమూర్తి**

వ్యవస్థాపకులు, డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్మారక ట్రస్ట్

ఈ మధ్య 21.05.2016 (శనివారము) పేపర్‌లో వచ్చిన వార్తను క్రింద చూడండి.

ఈ చేపల వర్షములకు water spouts ఏర్పడడమే కారణం అని తెలియాలన్నా, ఇంకా వివరము కావాలంటే శ్రీ స్వామివారు వ్రాసిన **'హేతువాదము-ప్రతివాదము'** గ్రంథము చదవాల్సిందే.




శుక్రవారం శ్రీకాకుళం జిల్లా తిడ్డిమి గ్రామంలో వర్షంతోపాటు పడిన చేపలను ఏరుకుంటున్న ఓ మహిళ

21/5/2016 (శనివారం)

రాష్ట్రీయం సాక్షి

# శ్రీకాకుళం జిల్లాలో మత్స్య వర్షం

## చేపలను పట్టుకోవడానికి పోటీపడిన తిడ్డిమి గ్రామస్తులు



పంటపొలాల్లో దొరికిన చేపలు

పాతపట్నం: శ్రీకాకుళం జిల్లా తిడ్డిమి గ్రామంలోని పంటపొలాల్లో శుక్రవారం ఉదయం మత్స్య వర్షం కురిసింది. ఏనుగులతల సాంబయ్య అనే రైతు పొలంలో చేపలు కనిపించడంతో గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. చేపలు పట్టుకునేందుకు వారు పోటీపడ్డారు. ఈ చేపలను గొరసలంటారని, ఒక్కో దాని బరువు 120 గ్రాములు ఉందని వారు తెలిపారు. ఇప్పటివరకు ఇలాంటి వర్షం పడలేదని స్థానికులు చెప్పారు. సుడిగాలులు, అల్పపీడనాలు, గాలివానల కారణంగా చెరువుల్లో ఉన్న చేపలు, నీరు గాలికి పైకి లేచి ఏదో ప్రాంతంలో పడుతుంటాయని జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ ప్రొఫెసర్ రోణంకి రామచంద్రరావు 'సాక్షి'కి తెలిపారు.

**డా॥ శ్రీరణధీర్ గారు :–** (Flight-19) కెప్టెన్ చార్లస్ టేలర్ (Charles Taylor) గారు విమానము మరియు అతని అనుచరులు కనిపించకుండా మాయమై పోయిన సమాచారము ఏమైనా సేకరించారా ఉంటే వాటిని వీక్షిద్దాము.

**డా॥ శ్రీ జ్ఞానప్రదీప్ :–** తప్పకుండా ముందుగా 1945వ సంవత్సరములో ఫ్లైట్ 19 విమానంతో కెప్టెన్ చార్లస్ టేలర్ గారు బయలుదేరినప్పటి చిత్రాన్ని మీరు చూడండి. అతనే కాకుండా ఆయన అనుచరులు కూడా బెర్ముడా ట్రయాంగిల్‌లో చేరిన కొద్దిక్షణాల్లో కనిపించకుండా పోయిన వార్తను కూడా ఆ రోజు అమెరికాలో వచ్చిన వార్తాపత్రిక సమాచారాన్ని కూడా చూడండి. అప్పటికి బెర్ముడా ట్రయాంగిల్ నిషేధ ప్రాంతముగా గుర్తింపబడక పోవటం వలన వారిని వెతకడానికి వెళ్ళిన వారు కూడా కనిపించలేదు. ఒక పెద్ద ట్యాంకర్‌తో పాటు వెళ్ళిన 43 మంది ఆ ప్రాంతములోనే కనిపించకుండా పోయిన వార్తను మరునాడు వచ్చిన వార్తాపత్రిక సమాచారాన్ని కూడా చూడండి. అంతేకాకుండా 1970లో బ్రూస్ గిర్‌నాన్ (Bruce Gernon) గారు బీయామీ దీవుల వైపు వారి నాన్నగారు మరియు స్నేహితునితో వెళ్ళి మేఘములలో చిక్కుకున్న తన అనుభవాలన్నిటినీ వివరణ ముందు చర్చలో మీకు తెలియజేశాను. అది జరిగిన కొన్నేళ్ళ వరకు ఆయనను ఆ మేఘాలు వెంబడిస్తూ ఉన్నట్లే ఉందని అది ఎట్లు జరిగిందో, ఎందుకు జరిగిందో అని తెలియజేస్తున్న వార్తా సమాచారము ఆంగ్లములో కలదు. బ్రూస్‌గెర్‌నాన్ గారి ఫోటో ఈ చిత్రములో చూడండి. తరువాత ఆయన అనుభవాలన్నీ క్రోడీకరిస్తూ ఒక పుస్తకాన్ని వ్రాసి ఆ మేఘాలను తనను ఎట్లు వెంబడించాయి? అనే దానిని తన పుస్తకం (The Fog) లో వివరించారు. దానిలో ఉన్న ఫోటోస్ ఇవి. ఈ విధముగా చూపినట్లుగా తన విమానం మేఘములలో చిక్కుకుని సమాజానికి తన పని ఏమిటో కొద్దిగా తెలపాలని మేఘములు ఆయనను విడిచి పెట్టాయి



# Coast Guard Hunting Tanker With 43 Men

NEW YORK (AP)—The Coast Guard sent planes out today to search for a tanker carrying 43 men which has not been heard from since she left Beaumont, Texas, last Saturday at 8 p.m. bound for Norfolk, Va.

The tanker, the Marine Sulphur Queen, loaded with molten sulphur, was due at Norfolk yesterday noon.


The Coast Guard Eastern Area Command here had no conjecture on why the operator's agent at Norfolk never received any of the messages the ship was to have sent to notify the agent of her expected arrival time at Norfolk.


The Coast Guard said the Norfolk agent for the Marine Transport Co., 11 Broadway, Manhattan, reported last night that the tanker had not been heard from.

The Coast Guard said planes were sent up at 8 a.m. today—one from Norfolk, one from Miami, Fla., and one from New Orleans—to search the Gulf of Mexico and Atlantic route plotted for the tanker.


Ships in the areas were alerted to watch for the 524-foot ship.





అని ముందే మనము తెలుసుకున్నాము. శ్రద్ధవున్నవారు (The Fog) పుస్తకాన్ని చదవవచ్చును.

**శ్రీ ఆదిత్య గారు :-** చివరిగా చెప్పండి. జ్ఞానప్రదీప్‌గారు ఈ విశ్వమంతా తెలియని వింత సంఘటనలతో నిండి ఉన్నది. కనుక మనము వాటిని ఆధ్యాత్మిక కోణంతో కూడా పరిశోధించాల్సిందే అని అంటారు. అంతేనా.

**డా౹౹ శ్రీ జ్ఞానప్రదీప్ గారు :-** ఈ సువిశాల విశ్వములో మనము, మన ఇంద్రియాలు గుర్తించలేని వ్యవస్థ ఎంతో ఉంది. ఇప్పుడు మనము చర్చించింది రూపాయిలో ఐదు పైసలవంతు మాత్రమే. ఎన్నో ఆవిష్కరణలు గాలిస్తూ, సుఖవంతమైన, మేథావంతమైన జీవన సౌకర్యాలతో శాస్త్రవేత్తలు ముందుకు వెళ్తున్నారు. వారిని ఎప్పుడూ అభినందిద్దాం. అయితే హేతువాదం అనే పేరుతో ఎవరైనా ఏదైనా వారికి తెలిసిన సమాచారము చెప్తే అది కాదు మేము ఖండిస్తున్నాము, కోసేస్తున్నాము అనే మాటలను కొద్దిగా ప్రక్కకు పెట్టి, విని దానిని పరిశోధించి వాస్తవాన్ని గ్రహించాలని, నేను కోరుకుంటున్నాను. దేవుడు అనే విశ్వశక్తి లేకుండా, ఆయన అనుచరులైన భూతములు, మహాభూతములు, ఉపభూతములు, గ్రహములు ఇంకా మనకు తెలియనివి ఎన్నో మనలను వీక్షిస్తూనే ఉన్నట్లు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల గ్రంథములు చదివిన నాకు తెలిసింది. ఆ గ్రంథాలలో ఒక స్వామీజీ మేఘములు గూర్చి చెప్పడమేమిటి? గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు అని చెప్పడమేమిటి? వర్షములు మేఘముల ద్వారా నీటిని సముద్రమునుండి సేకరించి కురిపించును అని ఆయనెవరు చెప్పడానికి? అని నేను విమర్శించలేదు. వాటిని ఆద్యంతం ముందు చదివాను కనుక ముందు ముందు ఏ రహస్యాలు ఆయన బయటపెడతారో తెలియదు. ఇంకా ఈ బెర్ముడా ట్రయాంగిల్‌లో ఉన్న శక్తి, రావణబ్రహ్మలో ఉండేది అని శ్రీ స్వామివారు తెలియజేశారు. రావణబ్రహ్మ గొప్ప జ్ఞాని అందుకే గొప్ప అనే పేరు వచ్చునట్లు బ్రహ్మ అనే పదం పేరులో చేర్చి రావణబ్రహ్మ అని అన్నారు. అసలు తమిళనాడులో

కొన్ని ప్రాంతములలో రావణబ్రహ్మలో ఉన్న జ్ఞానాన్ని పరిగణలోకి తీసుకుని పూజించే వారున్నారు. ఆ వార్తను మీరు చూడండి. దీనికై పూర్తి సమాచారాన్ని **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథాన్ని చదవగలరు.

**శ్రీ ఆదిత్య గారు :-** ఈ రోజు సత్యదర్శనం 963 వ ఎపిసోడ్‌లో "బెర్ముడా ట్రయాంగిల్" పైన సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మరల వచ్చే నెల మరో సంచలనాత్మక విషయంతో మీ ముందు ఉంటాము. నమస్కారము...

# చివరి మాట

జ్ఞానులారా! మీరు ఈ గ్రంథాన్ని చదివి ఉంటారు. ఇందులో ఉన్న సమాచారానికి ఆధారము శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు వ్రాసిన **"త్రైతాకార రహస్యము"** అనే గ్రంథము అని మీకు ముందే తెలియజేశాను. శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారు వ్రాసిన రచనలకు ప్రపంచపర ఆధారాలు మాత్రమే ఈ గ్రంథము. ఇందులో పాత్రల ద్వారా ఎవరినీ కించపరచాలని ఉద్దేశ్యం నాకు లేదు. నేను తెలుసుకున్న జ్ఞానాన్ని పాఠకులకు తెలియజేయాలని తద్వారా దేవుని సేవ అగును కదా! అని నా ఈ ప్రయత్నం. నేను వ్రాసిన ఈ సమాచారములో తప్పులేమైనా ఉంటే తెలిపినచో మలిముద్రణలో సవరించుకోగలను. ఈ గ్రంథమును చదివిన తదుపరి త్రైత సిద్ధాంత గ్రంథములు చదివే శ్రద్ధ మీకు కలగాలని, మనమందరము విశ్వశక్తి అయిన దేవున్ని తెలుసుకోవాలని ఆశిస్తూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులకు నమస్కరిస్తూ ముగిస్తున్నాము.

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ఆరవెల్లి ధన్వంత్రి ఆచార్యులు**

# భిన్నత్వం జాతీయ జీవనాడి


మల్లెపల్లి లక్ష్మయ్య

మనం గతంలోని మంచిని స్వీకరించాలి. కానీ ద్వేషాన్ని మాత్రమే తవ్వితీసే ధోరణి పెరుగుతోంది. దేశంలో చాలా మందికి రాముడు, కృష్ణుడు అంటే భక్తి. అయితే అది ఇతరులపై ద్వేషానికి కారణంగా మారడానికి వీల్లేదు. మన పొరుగు దేశమైన శ్రీలంకలో రావణుడు సింహళీయుల ఆరాధ్యదైవం. మన దేశంలోనూ పలుచోట్ల రావణుని గుళ్లున్నాయి, ఆరాధకులున్నారు. రాముని దహనం ఇతరుల మనోభావాలను గాయపరిస్తే, రావణుని దహనం రావణ ఆరాధకుల మనోభావాలను గాయపరిచినట్టు కాదా?




దేశవ్యాప్తంగా దసరా సంబరాలు సాగుతున్న సందర్భం. ఘనంగా రావణ దహనాన్ని జరుపుకుంటున్న వేళ. మహారాష్ట్ర, గడ్చిరోలి జిల్లాలోని మారుమూల గోండు జాతి ప్రజలు మనమంతా రాక్షసుడిగా భావించే రావణుడికి పూజలు చేసి, దండాలుపెట్టి ఊరేగించారు. తాము హిందువులమే కాదని, రావణ వంశీయులమని పరాస్వాడ గూడెం ప్రజలు చాటారు. ఇది భారతీయ సంస్కృతిలోని అసలు సిసలైన వైవిధ్యానికి అద్దం పడుతోంది. పండుగ ఒక్కటే అయినా దేశంలోని భిన్న జాతీయులు, విభిన్న ప్రాంతీయులు పూర్తి విరుద్ధంగా దాన్ని జరుపుకోవడం మరే దేశంలోనూ కనిపించదేమో. చాలా మందికి రాక్షసుడిగా ఉన్న పురాణ పురుషుడు మరికొందరికి ఆరాధ్య దైవం కావడమే మన ప్రత్యేకత. యుద్ధానికి నాందిగా చెప్పే దసరా పండుగను కొందరు శాంతికి పునాదిగా భావించడమే విశేషం. భారతీయతలోని భిన్నత్వానికి ప్రతీక దసరా పండుగే.

''మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడు బౌద్ధం స్వీకరించిన రోజే విజయదశమి. కళింగ యుద్ధానంతరం తన జీవితాన్ని, పాలనను సరైన మార్గంలో నడిపించడమే లక్ష్యంగా అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించాడు. అందుకే నేను కూడా బౌద్ధ స్వీకారానికి విజయదశమినే ఎంచుకున్నాను. అశోకుడు బౌద్ధం స్వీకరించిన తర్వాత ప్రపంచమే మారిపోయింది. అది నాకు స్ఫూర్తిదాయకం'' అన్నారు అంబేడ్కర్. 1956, అక్టోబర్, 14 విజయదశమి రోజున నాగపూర్‌లో ఆయనతో పాటూ అయిదు లక్షల మందికి పైగా బౌద్ధాన్ని స్వీకరించడం దేశ చరిత్రలోనే ఒక అపురూప ఘట్టం.

**యుద్ధ నాదం-శాంతి సందేశం!**

''ఈ దీక్షా ఉత్సవం కోసం నాగపూర్‌నే ఎందుకు ఎంచుకున్నారని చాలా మంది నన్ను అడుగుతున్నారు. ఆర్ఎస్ఎస్‌కి నాగపూర్ కేంద్రస్థానం కనుకనే.. బౌద్ధ ధమ్మ దీక్షను ఇక్కడ నిర్వహించాలని తలపెట్టినట్టు కొందరు అపోహపడుతున్నారు. నాకు అలాంటి ఉద్దేశ్యమే లేదు... ఆర్యులకు, ఆర్యేతరులకు మధ్య ఎన్నో యుద్ధాలు జరిగాయి... ఆర్యులు, నాగాలను తగులబెట్టి చంపారు. తీవ్ర అణచివేతకు గురైన నాగాలకు బుద్ధుడు అండదండగా నిలిచాడు. నాగాలే మొదట బౌద్ధాన్ని సొంతం చేసుకొని, ప్రపంచానికంతటికి విస్తరింపజేశారు. నాగాలు నివసించిన నేల కాబట్టే దీనికి నాగాపూర్ అనే పేరు వచ్చింది. అందుకే ఈ గొప్ప సందర్భానికి ఈ ప్రాంతాన్నే ఎంపిక చేసుకున్నాం'' అంటూ అంబేడ్కర్ నాగపూర్ వేదిక నేపథ్యాన్ని వివరించారు. దేశంలోని బౌద్ధులు విజయదశమిని అశోక విజయదశమిగా,' ధమ్మ చక్ర పరివర్తన దివస్‌గా పిలుచుకుంటారు.

హిందువుల దృష్టిలో దసరా పండుగ అమ్మవారి నవరాత్రుల సందర్భం. రావణ వధ, శ్రీరామ విజయాలతో ముడిపడినది. దసరా అనగానే దశకంఠుని పది తలలను నరికిన కథను చెబుతారు. కొందరు తాత్వికంగా పది రకాల చెడులపై మంచి సాధించిన విజయమే విజయదశమి అంటారు. ఆ పది చెడులేమిటి? వాటికి బౌద్ధంతో ఉన్న సంబంధమేమిటో తెలుసుకునే ప్రయత్నం చేస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. చరిత్ర నుంచి చెబుతున్న ఈ విషయాలు కఠినంగా, చేదుగా ఉంటే ఉండొచ్చు. అలా అని వాటిని విస్మరించడం చారిత్రక తప్పిదమే అవుతుంది. చరిత్రను తిరగదోడి, నిజానిజాలను తరచి చూసుకోవాల్సిన బాధ్యత వర్తమాన సమాజంపై ఉంటుంది.

## కొత్త కోణం

**అందులోనే బుద్ధుని అష్టాంగ మార్గం**

కామం, క్రోధం, మోహం, లోభం, మదం, మాత్సర్యం, స్వార్థం, అన్యాయం, అమానవీయం, అహంకారం అనే పది చెడులు రావణుడిలో మూర్తీభవించాయని, అతడి సంహారంతో అవి నశించాయని, అందువల్లన్నే దీన్ని దసరా అంటారని హిందూ గ్రంథాలు చెబుతాయి. మరోవైపున బౌద్ధం ప్రతిపాదించిన అష్టాంగ మార్గానికి ఇవి ఒక రకం నకలుగా కనిపిస్తాయి. మంచి దృష్టి, మంచి సంకల్పం, మంచి మాటలు, మంచి పనులు, మంచి జీవితం, మంచి ప్రయత్నం, మంచి మనసు, మంచి దీక్ష అనేవే అష్టాంగ మార్గం. సమాజ ప్రగతిని కోరుకునే వారికి అది దిక్సూచి. హిందూ మతంలో కొంత మార్పు తీసుకురావడానికి అష్టాంగమార్గాన్ని కొంత సవరించి, అశోక విజయదశమి సందర్భంగా దసరాను తెరమీదకు తీసుకొచ్చినట్టు కనిపిస్తున్నది. చరిత్ర నుంచి అశోకుని పేరును నామరూపాల్లేకుండా చేసే ప్రయత్నంలో భాగంగా కూడా ఇది జరిగి ఉండవచ్చని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. రోమిలా థాపర్ ఈ విషయంలో విశేష పరిశోధన చేశారు. వైదిక మతానికి ప్రత్యామ్నాయంగా బౌద్ధాన్ని ఖండాంతరాల్లో ప్రచారం చేసినందువల్లే అశోకుని ప్రస్తావన పురాణాల్లో, హిందూ చరిత్రలో కనిపించదని ఆమె అభిప్రాయం. అశోకుడు బౌద్ధం స్వీకరించిన విజయదశమినే ఆయుధ పూజా సందర్భం చేయడాన్ని కూడా ఇందులో భాగంగానే చూడాలి.

**'అశోక విజయదశమి'**

అశోకుడి పాలనకు సంబంధించిన విషయాలు పాళీగ్రంథాల్లో బయటపడ్డాయి. 'మహావంశ', 'దీపవంశ' లాంటి శ్రీలంక గ్రంథాలు క్రీ.శ.5వ శతాబ్ది మొదట్లో బయటపెట్టాయి. భారతదేశంలో మాత్రం వాటికి ఎటువంటి ప్రాచుర్యం లభించలేదు. 1915లో మాస్కి శాసనం ద్వారా అశోకుడి వివరాలు కొన్ని బయటపడ్డాయి. అశోకుని శిలాశాసనాల ద్వారా ఆయన పాలన వెలుగులోకి వచ్చింది. విన్సెంట్ స్మిత్, రాయ్ చౌదరి, భండార్కర్, బీఎం. బారువా, నీలకంఠ శాస్త్రి లాంటి వాళ్ళు విస్తృత పరిశోధనలతో అశోకుని పాలన గురించిన సత్యాలను బయటపెట్టారు. అయినా నేటికీ అశోకుడి పాలనను, ఆయన అనుసరించిన ధమ్మ మార్గాన్ని మరుగున పడేయడానికి, అవి ప్రజల్లోకి రాకుండా అణచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల కొందరు చరిత్రకారులమని చెప్పుకుంటూ, అశోకుడి పాలనా కాలం, ప్రాంతం విషయంలో గందరగోళం సృష్టిస్తున్నారు.

అశోకుడి పాలనను ఆదర్శంగా తీసుకోవాలనుకోవడం వల్లనే మన జాతీయ పతాకంలోకి అశోకుడి పాలనా చిహ్నమైన ధర్మచక్రాన్ని, రాజముద్రగా అశోకుడి సింహాలను ఎంచుకున్నారు. ''అశోకుడి పాలన భారతదేశ చరిత్రకే కాదు ప్రపంచ చరిత్రకే తలమానికంగా నిలిచింది... 'ఈ జెండాతో, ఈ రాజముద్రతో ఇతర దేశాలకు రాయబారులుగా వెళ్ళే వారు దురాక్రమణ స్వభావాన్ని, పెత్తనం చేసే తత్వాన్ని గాక శాంతి, స్నేహాలతో కూడిన ఒక మంచి సంస్కృతిని మోసుకెళతారు'' అంటూ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ వాటి ప్రాముఖ్యాన్ని చాటారు. అందుకే అశోకుడు నేటికీ విశ్వ శాంతి



**మధ్యప్రదేశ్‌లోని మందసోరి గ్రామంలోని రావణుని గుడి. దసరా రోజున అక్కడి గ్రామాల్లో 'రావణ బాబా' పేరు మారుమోగుతుంది.**

కాముకుడిగా, ప్రజాప్రేమికుడిగా నిలిచిపోయాడు. అందువల్ల కూడా విజయదశమి అశోక విజయదశమిగానే మనందరికీ ఒక కొత్త మార్గాన్ని ప్రబోధిస్తుంది.


**రావణ ఆరాధన నేరమా?**

మనం మన గత చరిత్రలోని మంచిని ఆదర్శంగా తీసుకోవాలి. అందుకు బదులుగా ద్వేషం, శతృత్వం, అసహనం, అహంకారాలను మాత్రమే ఎక్కువగా తవ్వితీసే ధోరణి ఎక్కువవుతోంది. దసరా సందర్భంగా మనం పునరాలోచించుకోవాల్సిన అంశాల్లో ప్రధానమైనది దేశ వ్యాప్తంగా జరిగే రావణ దహనం. దేశంలో చాలా మందికి శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, పాండవుల మీద భక్తి ఉన్నది. అది తప్పేమీ కాదు. అయితే అది ఇతరుల మీద ద్వేషానికి కారణంగా మారడానికి వీల్లేదు. రావణుడు చెడుకు ప్రతీకని దేశంలో చాలా చోట్ల మనం రావణ దహనం చేస్తున్నాం. కానీ మన పొరుగు దేశమైన శ్రీలంకలో రావణుడు ఆరాధ్య దైవం. ఆయనకు గుళ్లు కట్టి భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. మన దేశంలోనూ పలు చోట్ల రావణుని గుళ్లున్నాయి. ఇటీవల మనదేశంలో రాముడు రాజకీయ చిహ్నంగా మారినట్టే, శ్రీలంకలో సింహళీయులు రావణున్ని కూడా విస్తృతంగా రాజకీయం చేస్తున్నారు. ఇలా దేవుళ్లను రాజకీయం చేయడం భవిష్యత్తులో రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీయవచ్చు. తెలంగాణలోని మెదక్ జిల్లా మిర్‌దొడ్డి మండలం, లింగుపల్లి గ్రామంలో రావణుడికి బదులు రాముడి బొమ్మను దహనం చేసినందువల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని, అశాంతి ప్రబలుతుందని కేసులు పెట్టారు. ముందే పేర్కొన్న పరాస్‌వాడ గోండు ప్రజలు కూడా అలాగే రావణ దహనం వల్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయని వాదిస్తే? దేశంలో రావణ దహనం చేసిన వారందరిపైన ఎందుకు కేసులు పెట్టకూడదో సమాధానం చెప్పాల్సిన అవసరం ఏర్పడుతుంది. రాముడు, కృష్ణుడు తదితర దేవతలను ఇతర దేశాల్లో కించపరిచినా మనం తీవ్రంగా స్పందిస్తుంటాం. ఇటీవల బెంగళూరులో ఒక ఆస్ట్రేలియా యువకుడు తన కాలిపై రేణుకా ఎల్లమ్మ బొమ్మను టాటూగా వేసుకున్నందుకు పోలీస్ స్టేషన్‌కు లాక్కెళ్ళి వేధించారు. మా మతాన్ని అవమానిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పద్ధతిలో రావణ దహనం ఘటనను ఎందుకు చూడకూడదు? అని మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి. అంతేకాదు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ప్రభుత్వాధినేతల సమక్షంలో రావణ దహనం జరపడం ఎంతమాత్రం సరియైన చర్య కాదు. మనకు నచ్చని వారి చరిత్రలను మరుగుపర్చడం, లేదంటే ధ్వంసం చేయడం లౌకిక, ప్రజాస్వామ్య స్వభావానికి విరుద్ధమైనది. మనం వేనోళ్ళ కొనియాడే భారతీయతలోని భిన్నత్వానికి పూర్తిగా వ్యతిరేకమైనది.

*(వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు) మొబైల్: 97055 66213*

# బెర్ముడా ట్రయాంగిల్

# సైంటిస్ట్‌లకు సవాల్




ప్రచురించిన వారు

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No. 309/2015)